నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com



హైదరాబాద్ | గురువారం 11-2-2021 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-2020 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :27 | సంచిక: 164 | పేజీలు: 8 | వెల: రూ.1/-

నల్లగొండ జిల్లాకు సిఎం వరాల జల్లు

ప్రతీ గ్రామ పంచాయతీకి 20 లక్షలు ఇస్తామని ప్రకటన
ఒక్కో మున్సిపాలిటీకి కోటి నజరానా
నల్గొండ మున్సిపాలిటీకి రూ.10కోట్లు విడుదలకు హామీ
చేసిన అభివీద్ధిని చూసి సాగర్‌లో గెలిపించాలి
హాలియా సభలో సిఎం కెసిఆర్

నల్లగొండ,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): నల్గొండ జిల్లాలో పంచాయితీలకు సిఎం కెసిఆర్ ఆర్థిక అండ ప్రకటించారు. జిల్లాలోని 844 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, జిల్లాలోని ప్రతీ గ్రామ పంచాయతీకి 20 లక్షలు ఇస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించారు.

జిల్లాలోని ప్రతి మండల కేంద్రానికి రూ.30లక్షలు మంజూరు చేస్తామని చెప్పారు. అలాగే మిర్యాలగూడ మున్సిపాలిటీకి రూ.5కోట్లు విడుదల చేస్తామన్నారు. హాలియా బహిరంగసభలో సీఎం కేసీఆర్ మాట్లాడారు. 'నల్గొండ మున్సిపాలిటీకి రూ.10కోట్లు విడుదల చేస్తున్నామన్నారు. హాలియాలో జరిగిన సభలో ఆయనీ ప్రకటన చేశారు. అన్ని జిల్లాలకు నిధులు ప్రకటించినా నల్లగొండ జిల్లాకు ప్రకటించలేదన్నారు. మిగిలిన మున్సిపాలిటికి రూ.కోటి చొప్పున మంజూరు చేస్తామన్నారు. జిల్లా అభివృద్ధికి చేసిన పనులను వివరిస్తూ ..వాటిని పూర్తి చేయలదనుకుంటే నాగార్జున సాగర్ ఉప ఎన్నికలో ఓడించండని అన్నారు. అయితే ఇంటిక పోయి ఆలోచన చేయాలని..జిల్లాలో ఏ మేరకు అభివృద్ధి పనులు చేశామో చర్చ చేయాలన్నారు. ఇకపోతే నెల్లికల్లు చుట్టుపక్కల గ్రామాల్లో భూవివాదాలు వెంటనే పరిష్కరిస్తాం. ఇందులో నెల్లికల్ లిఫ్టు ఇరిగేషన్ వరకు పంప్ హౌజ్ నుంచి 8,9 డిస్టిబ్యూటరీ ద్వారా నీటి సరఫరాకు మరమ్మత్తుల పనులు ప్రారంభించారు. దేవరకొండ నియోజకవర్గ పరిధిలో.పొగిల్ల ఎత్తిపోతల, కంబాల పల్లి ఎత్తిపోతల, నంబాపురం పెద్దగట్టు ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేశారు. పెద్దమునగాల ఎత్తిపోతల, ఎకెబిఆర్ ఎత్తిపోతల పథకం, మిర్యాల గూడ నియోజక వర్గ పరిధిలోని.. దున్నపోతుల గండి, బాల్లేపల్లి చాప్లాతాండా ఎత్తిపోతల పథకానికి శంకు స్థాపన చేశారు. వీటితో పాటు కేశవాపురం కొండ్రాపోల్ , బొత్తల పాలెం వాడపల్లి. నాగార్జున సాగర్ మిర్యాలగూడ నియోజకవర్గాల పరిధిలోని ఎస్ఎల్ బీసీ కాల్వ 1.8 కిమీ నుంచి 70.52 కిమీ వరకు సిసీ లైనింగ్ కోసం..హుజూర్ నగర్ కోదాడ నియోజక వర్గాల పరిధిలో ముక్త్యాల బ్యాంచ్ కు ఎత్తిపోతల. జాన్ పహాడ్ బ్రాంచ్ కు ఎత్తిపోతల, జాన్ పహాడ్ బ్రాంచ్ డిస్టిబ్యూటరీ సీసీ లైనింగ్, ముక్త్యాల బ్రాంచ్ కెనాల్, ఇతర ట్యాంకులుకు సిసీ లైనింగ్, అధునీకరణ. సూర్యాపేట హుజూర్ నగర్ కోదాడ పరిధిలోని సాగర్ ఎడమ కాల్వ 70.52 కిమీనుంచి 115.4 కిమీ వరకు సీసీ లైనింగ్ అభివృద్ధి పనులకు సంభదించిన శంకు స్థాపనలు చేశారు. నెల్లికల్ లో ఒకే చోట చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పనుల వివరాల మ్యాప్‌లను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఎత్తిపోతల పథకాలతో హుజూర్‌నగర్, సాగర్, దేవరకొండ నియోజకవర్గాల పరిధిలోని చివరి భూములకు కృష్ణా జలాలు అందుబాటులోకి రానున్నాయి. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్వర్ రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, నేతి విద్యాసాగర్ రావు తదితరులు, అధికారులు పాల్గొన్నారు.

ప్రతిపక్ష కాంగ్రెస్, బిజెపిలపై సిఎం కెసిఆర్ ఫైర్

అతిగా మాట్లాడితే తొక్కి పడేస్తానని హెచ్చరిక
అవకాకులు చవాకులు పేలితే ఊరుకునేది లేదు
కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అన్నట్లుగా బిజెపి వ్యవహారం
మేము తలచుకుంటే మీరు దుమ్ముదుమ్ము కాక తప్పదు
తెలంగాణను ముంచిందే కాంగ్రెస్ పార్టీ అని కెసిఆర్ విమర్శలు

నల్లగొండ,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ప్రతిపక్షాల విమర్శలపై సీఎం కేసీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. అవాకులు చవాకులు పేలితే తొక్కి పడేస్తామని అన్నారు. మా ముందు మీరెంత అంటూ హుంకరించారు. బుధవారం నాటి హాలియా బహిరంగ సభలో కేసీఆర్ మాట్లాడుతూ.. కొందరు కాంగ్రెస్ నేతలు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బీజేపీ నేతలు కొత్త బిచ్చగాడు పొద్దెరగడు అన్నట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. వాళ్లలా మాట్లాడాలంటే తమకు చేతకాక కాదని, తాము తలుచుకుంటే కాంగ్రెస్ మిగలదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఒళ్లు దగ్గరపెట్టుకోవాలని సూచించారు. హద్దు మీరినప్పుడు ఏం చేయాలో తమకు తెలుసన్నారు. తొక్కిపడేస్తాం జాగ్రత్త అని హెచ్చరించారు. తమకు ప్రజలు తీర్పు ఇచ్చారని.. ఢిల్లీ వాళ్లు చెబితే రాలేదన్నారు. కాంగ్రెస్‌కు తెలంగాణ పేరు పలికే అర్హత లేదన్నారు.

తెలంగాణలో రైతుల ఆత్మహత్యలకు కారణం ఎవరన్నారు. తెలంగాణలో ఈ దుస్థితికి కారణం కాంగ్రెస్ కాదా అని ప్రశ్నించారు. రాష్ట్రాన్ని 3 ముక్కలు చేసిన పాపాత్ములు కాంగ్రెస్ నేతలు కాదా అన్నారు.

తెలంగాణకు ఒక్క రూపాయి ఇవ్వనని కిరణ్‌కుమార్ అన్నాడు.. ఆనాడు ఒక్క కాంగ్రెస్ నేత అయినా మాట్లాడారా? రాజీనామా చేశారా? కమీషన్ల కోసమే ప్రాజెక్ట్‌లు కట్టామని మాట్లాడుతున్నారు.. మీరు నాగార్జునసాగర్ కమీషన్ల కోసమే కట్టారా? నల్గొండ ఫ్లోరైడ్ సమస్య గురించి ఒక్కరైనా మాట్లాడారా? రైతుబంధు, రైతుబీమా వస్తుందన్నందుకు పోరుబాట చేస్తారా? కాంగ్రెస్ హయాంలో కనీసం ఎరువులు, విత్తనాలు ఇవ్వలేదు. విజయడెయిరీ మూసివేస్తే కాంగ్రెస్ నేతలు నోరు తెరవలేదు. దేశంలోనే అత్యధిక వడ్లు ఎఫ్ సీఐకి ఇస్తున్న రాష్ట్రం మనది. కల్యాణలక్ష్మి ఏ రాష్ట్రంలోనైనా ఇస్తున్నారా? అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూనే.. వాటిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలకు సిఎం కెసిఆర్ గట్టి వార్నింగ్ ఇచ్చారు.

తాను చెప్పే వాటిలో ఏ ఒక్క అబద్ధం ఉన్నా.. నాగార్జున సాగర్‌లో టీఆర్ఎస్‌ను ఓడించాలని ప్రజలనుద్దేశించి కేసీఆర్ అన్నారు.

నల్లగొండ జిల్లాలో ఫ్లోరైడ్ భూతాన్ని వంద శాతం తరిమేశామని ఈ సందర్భంగా కేసీఆర్ చెప్పారు. కలలో కూడా ఎప్పుడూ రైతుబంధు ఆలోచన చేయని కాంగ్రెస్ నేతలు.. ఇప్పుడదే రైతుబంధు తీసుకుంటూ కూడా విమర్శలు చేస్తున్నారని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో గత దుస్థితికి ఎవరు కారణం? గతంలో రైతుల ఆత్మహత్యలకు కారకులు ఎవరు? అని సీఎం కేసీఆర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ పేరు ఉచ్చరించే అర్హత కూడా లేదని మండిపడ్డారు. పదవుల కోసం తెలంగాణ ప్రయోజనాలు తాకట్టుపెట్టారని, ఇప్పుడు పొలంబాట, పోరు బాట అని కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని విమర్శిం చారు. కాంగ్రెస్, బీజేపీ నేతలు ఇష్టారీతిన మాట్లాడుతున్నారు. ఇతర సభల వద్ద వీరంగం సృష్టించడం మంచిదికాదు. కొత్త బిక్షగాడు పొద్దు ఎరగడు అన్నట్లు బీజేపీ నేతలు మాట్లాడుతున్నారు. ఎవరో నామినేట్ చేస్తే వచ్చిన ప్రభుత్వం కాదు మాది. రాబోయే రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెబుతారు. మేం తలుచుకుంటే మీరు దుమ్ముదుమ్ము అయిపోతారు. ఇక్కడ ఎవరూ చేతులు ముడుచుకుని కూర్చో లేదు. బీజేపీ నాయకత్వం ఒళ్లు దగ్గర పెట్టుకోవాలని సీఎం హెచ్చరించారు. ఇకపోతే కృష్ణా గోదావరి అనుసంధానం చేసి నల్లగొండ జిల్లా ప్రజలు కాళ్లు కడుగుతామని ఆయన స్పష్టం చేశారు. నెల్లికల్లు చుట్టుపక్కల గ్రామాల్లో భూవివాదాలు వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. భూవివాదాలను పరిష్కరించి త్వరలో పట్టాలు ఇస్తాం. కరోనా కారణంగా చాలా పనులు పెండింగ్‌లో ఉన్నాయి. త్వరలో అర్హులందరికీ కొత్తగా పెన్షన్లు, రేషన్‌కార్డులు ఇస్తామని అన్నారు. గతంలో తనతో కలిసి ఎన్నో పోరాటాలు, ఉద్యమాలు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే నోముల నర్సింహయ్య నా పక్కన లేకపోవడం బాధాకరం అని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. నల్లగొండ జిల్లా చాలా నష్టపోయిన జిల్లా. నష్టాలకు కష్టాలకు గురైన జిల్లా.

ఎన్నడూ ఏ నాయకుడు.. ఏ ముఖ్యమంత్రి పట్టించుకోలేదు. ఏడాదిన్నరలో లిఫ్ట్ఇరిగేషన్ పనులన్నీ పూర్తి చేస్తాం. లేదంటే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగమని అన్నారు. పోడు భూముల సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం. కృష్ణానదిలో నీటి నిల్వ తక్కువ. కృష్ణాలో నీరు రానప్పుడు గోదావరి నీటిని సీతారామ ప్రాజెక్టు ద్వారా పెద్దదేవులపల్లి రిజర్వాయర్‌ను నింపితే నల్లగొండ జిల్లా సాగునీటి కష్టాలు తీరుతాయి. అవసరమైన సందర్భంలో నీటిని అన్ని లిఫ్టులకు తరలిస్తాం. పోడు భూముల సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు.

కాంగ్రెస్ పార్టీది దోపిడీ రాజ్యం.. దొంగల రాజ్యం. హైదరాబాద్ రాష్ట్రాన్ని మూడు ముక్కలు చేసింది ఎవరు? గులాబీ జెండా ఎందుకు పుట్టాల్సి వచ్చింది? ప్రాజెక్టులన్నీ ఆంధ్రాకు అనుకూలంగా కడుతుంటే నోరు మూసుకొని కూర్చున్న దెవరు? అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించారు. సాగర్ ఎక్కడ కట్టారో తెలుసన్నారు. రాష్ట్రంలో అవినీతిరహిత పాలన కావాలని ప్రజలు కోరుకుంటున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. ధరణితో భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ మారబోతోంది.

కాంగ్రెస్ నేతలు రైతు బంధులు కాదు.. రాబంధులు. రాక్షసుల తోనే కొట్లాడాం..మీరో లెక్కా. గతంలో అన్యాయాన్ని ప్రశ్నించని వాళ్లు ఇప్పుడు పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారని సీఎం పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో పోలాలను ఎండబెట్టినా ఎవరూ మాట్లడలేదు. నాడు కరెంట్ లేదు, ఎరువుల్లేవు, రైతులు ఆత్మహత్య చేసుకుంటే అడిగే దిక్కులేదు. కాంగ్రెస్ నేతలకు ఇవ్వడం చాతకాలేదు. మేం ఇస్తుంటే విమర్శలు చేస్తున్నారు. ఇప్పుడు ధరణిని తీసుకొచ్చి అవినీతిని అరికట్టామని సీఎం వివరించారు.

చరిత్రలో నేటినిజం

బ్యాంకుల విలీనం.. ప్రైవేటీకరణలపై ఆందోళన

మార్చిలో రెండు రోజులు బ్యాంకర్ల సమ్మె
కేంద్ర విధానాలపై మండిపడుతున్న ఉద్యోగ సంఘాలు

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): మరోమారు బ్యాంకు ఉద్యోగులుసమ్మెకు పూనుకుంటున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకలను ప్రయివేటీకరించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని బ్యాంకింగ్ సంఘాలు ఆందోళనకు సిద్ధం అయ్యాయి. పిఎస్‌బిల విక్రయ చర్యలను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ మార్చి 15, 16వ తేదిల్లో బ్యాంకల సమ్మె చేపట్టనున్నట్లు తొమ్మిది బ్యాంక్ ఉద్యోగ సంఘాల సంయుక్త కమిటీ ది యునైటెడ్ ఫోరమ్ ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ నిర్ణయించాయి. రెండు రోజుల ఆందోళనకు పిలుపునిచ్చాయి. సమ్మెలో భాగంగా రాష్ట్ర రాజధానులు, ఇతర కేంద్రాల్లో ధర్నాలు, నల్లబ్యాడ్జీలను ధరించడం, పోస్టర్లను విడుదల చేయడం తదితర నిరసన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు యుఎఫ్‌బియు నేతలు వెల్లడించారు. ఈ సమ్మెలో ఇతర ప్రభుత్వ రంగ విత్త సంస్థల ఉద్యోగులు కూడా భాగస్వాములు కావాలని కోరారు. బీమా, గ్రామీణ బ్యాంకల్‌లు కూడా ప్రమాదంలో ఉన్నాయని.. ఆ సంస్థల ఉద్యోగులు కూడా ఉద్యమంలో కలిసి రావాలని కోరుతున్నామన్నారు.

గత వారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రెండు ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు, ఒక సాధారణ బీమా కంపెనీని ప్రయివేటుపరం చేయనున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. అదే విధంగా ఎయిరిండియా, బిపిసిఎల్, షిప్పింగ్ కార్పొరేషన్, కంటెయినర్ కార్పొరేషన్, ఐడిబిఐ బ్యాంక్, బిఇఎంఎల్ తదితర వాటిని విక్రయానికి పెడుతున్నట్లు మంత్రి విస్పష్టంగా పేర్కొన్నారు. గడిచిన నాలుగేళ్లలో మోడీ సర్కార్ 14 పిఎస్‌బిలను విలీనం చేసింది. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసిలో డిజిన్వెస్ట్‌మెంట్, మరో బీమా కంపెనీని అమ్మకానికి పెట్టింది. ఈ చర్యల పట్ల యుఎఫ్‌బియు సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాంక్‌ల ప్రయివేటీకరణ ప్రతిపాదనను యుఎఫ్‌బియు సమావేశంలో తీవ్రంగా వ్యతిరేకిస్తూ తీర్మానం చేశామని తెలిపారు. ఈ భేటీలో ఐడిబిఐ బ్యాంక్, పిఎస్‌బిల ప్రయివేటీకరణ, బ్యాడ్ బ్యాంక్ ఏర్పాటు, ఎల్ఐసిలో డిజిన్వెస్ట్‌మెంట్, ఒక సాధారణ బీమా కంపెనీ ప్రయివేటీకరణ, బీమా రంగంలో 74 శాతం ఎఫ్‌డిఐల అనుమతి తదితర సంస్కరణలపై చర్చించామన్నారు. ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ ఇచ్చిన సమ్మె పిలుపును విజయవంతం చేయాలని కోరారు.

జనాల్లో కరోనా వ్యాక్సిన్ భయం

వ్యాక్సిన్ వేయించుకున్న అంగన్‌వాడీ టీచర్ మృతి
వ్యాక్సిన్ వేసుకున్నాక కూడా కొందరికి పాజిటివ్

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): కరోనా వ్యాక్సిన్ వేసుకోవాలంటేనే జనం భయపడుతున్నారు. కరోనా టీకా వేయించుకున్న అంగన్‌వాడీ కార్యకర్త మృతి చెందడం కలకలం రేపుతోంది. కరోనా వ్యాక్సిన్ వేయించుకున్న కొందరు వైరస్ బారిన పడిన ఘటన మంచిర్యాల జిల్లాలో చోటు చేసుకుంది.

భద్రాద్రి జిల్లా అశ్వారావుపేట మండలం నందిపాడు గ్రామానికి చెందిన పద్దం చిన్ని(27) స్థానిక అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తగా పనిచేస్తుంది. గడిచిన పది రోజుల క్రితం గుమ్మడవల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కరోనా టీకాలు వేశారు.

నాలుగు రోజుల క్రితం అంగన్‌వాడీ టీచర్ చిన్ని కరోనా టీకా వేయించుకున్నారు. అప్పటి నుంచి జ్వరం, వాంతులు విరోచనాలతో అస్వస్థతకు గురైంది. కుటుంబ సభ్యులు స్థానికంగా వైద్యం చేసి పరిస్థితి విషమించడంతో ఖమ్మం తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారు జామున ఆమె మృతి చెందింది. టీకా వికటించడం వల్లే చిన్ని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.

న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే దీనిపై వైద్యులు విచారణ చేస్తున్నారు. మరోవైపు

కరోనా వ్యాక్సిన్ వేయించుకున్న కొందరు వైరస్ బారిన పడిన ఘటన మంచిర్యాల జిల్లాలో చోటు చేసుకుంది. ఇటీవల ఫస్ట్ డోస్ వ్యాక్సిన్ వేసుకున్న రామకృష్ణాపూర్ ఏరియా ఆస్పత్రి సిబ్బందిలో ఎనిమిది మందికి కరోనా వైరస్ సోకింది. వారిలో ఇద్దరు డాక్టర్లు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ప్రస్తుతం ఆరుగురు కోవిడ్ వార్డులో చికిత్స పొందుతుండగా.. మరో ఇద్దరు హోంఐసోలేషన్‌లో ఉన్నారు.

మహిళా మేయర్ ఎవరో తేలేది నేడే

కార్పోరేటర్ల ప్రమాణానికి ఏర్పాట్లు పూర్తి
మేయర్,డిప్యూటి మేయర్ పదవికి ఎన్నిక
ఏర్పాట్లు పూర్తి చేసిన అధికార యంత్రాంగం
సీల్డ్ కవర్‌లో పేర్లు ప్రకటించనున్న సిఎం కెసిఆర్

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ)హైదరాబాద్ మేయర్, డిప్యూటి మేయర్ ఎంపికకకు రంగం సిద్ధం అయ్యింది. తాజా మేయర్ ఎవరన్నది గురువారం తేలనుంది. ఈ మేరకు ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో నియమితులైన ప్రత్యేకాధికారి సందీప్ కుమార్ సుల్తానియా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇకపోతే ముందుగా కార్పొరేటర్ల ప్రమాణ స్వీకారానికి జీహెచ్ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లను చేశారు. తరవాత మేయర్ డిప్యూటీ మేయర్ ఎన్నిక జరగనుంది. ఇప్పటికే జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్ అఖిలపక్ష సమావేశంలో స్పష్టత ఇచ్చారు. మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికకు ప్రిసైడింగ్ ఆఫీసర్‌గా హైదరాబాద్ కలెక్టర్ శ్వేతా మహంతి ఉండనున్నారు. కొత్తగా గెలిచిన కార్పొరేటర్లకు,ఎక్స్ అఫిషియో మెంబర్స్‌కు ఇప్పటికే ఎన్నికల నిర్వహణ అధికారి నుంచి ఆహ్వానం అందింది. మేయర్ పీఠం జనరల్ మహిళకు రిజర్వ్ చేశారు. దీంతో మేయర్ కానున్న మొదటి మహిళ ఎవరన్న ఉత్కంఠత నెలకొంది. ఆశావహుల్లో ఎవరికి వారు తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పార్టీ సీనియర్ నేతలు కొందరు తమ వారసులకు మేయర్ చాన్స్ ఇవ్వాలని ఒత్తిడి తెస్తున్నారు. ఉద్యమ సమయం నుంచీ వెంట ఉన్న తమకు అవకాశం ఇవ్వాలంటూ మరికొందరు విజ్ఞప్తులు చేస్తున్నారు. అయితే ఎన్నిక జరిగే రోజునే మేయర్, డిప్యూటీ మేయర్ పేర్లను సీల్డ్ కవర్ లో తెలంగాణ భవన్ కు పంపుతామని సీఎం కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు. ఆ రోజు ఉదయం 9 గంటలకల్లా టీఆర్ఎస్ కార్పొరేటర్లు, ఎక్స్ అఫీషియో ఓటర్లుగా ఉన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలంతా తెలంగాణ భవన్ కు రావాలని ఆదేశించారు. అక్కడే పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ పంపించిన సీల్డ్ కవర్‌ను ఓపెన్ చేసి మేయర్, డిప్యూటీ మేయర్ క్యాండిడేట్ల పేర్లను ప్రకటించనున్నారు. పదవి కోసం ఓనీలతోపాటు బీసీ మహిళా లీడర్లు కూడా తీవ్రంగా పోటీ పడ్తున్నారు. టీఆర్ఎస్ బలం.. 56 కార్పొరేటర్లు కాగా 32 ఎక్స్ ఆఫీషియో మెంబెర్స్ కూడా ఉన్నారు. . బీజేపీ బలం 47 కార్పొరేటర్లకు తోడు ఇద్దరు ఎక్స్ ఆఫీషియో మెంబెర్స్ బలం కలిగి ఉన్నారు. ఎం.ఐ. ఎం బలం 44 మంది కార్పొరేటర్లు కాగా, వారికి 10 మంది ఎక్స్ ఆఫీషియో మెంబెర్స్ బలం ఉంది. కాంగ్రెస్‌కు ఇద్దరు కార్పొరేటర్లు ఉన్నారు. గురువారం 11వతేదీ సరిగ్గా 11 గంటలకు నూతన కార్పొరేటర్లు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 12:30 గంటలకు మేయర్, డిప్యూటీ మేయర్‌లను చేతులెత్తే విధానం ద్వారా ఎన్నుకోనున్నారు. తెలుగు, ఉర్దూ, ఇంగ్లీషు, హిందీ నాలుగు భాషల్లో ప్రమాణం స్వీకారం చేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. గ్రేటర్‌లో మొత్తం సభ్యుల సంఖ్య 150 కాగా, లింగోజిగూడ డివిజన్ అభ్యర్థి మృతితో 149 మంది, ఎక్స్‌అఫీషియో సభ్యులు 44 కలిపి 193కి గాను 97 మంది హాజరై పూర్తి కోరం ఉంటేనే మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక పూర్తవుతుంది. కోరం లేకపోతే మరుసటి రోజు వాయిదా వేస్తారు. ఆ రోజు కూడా పూర్తి కోరం లేకపోతే మూడో సమావేశంలో హాజరైన సభ్యుల్లో ఎక్కువమంది మద్దతు ఎవరికుంటే వారిని మేయర్, డిప్యూటీ మేయర్‌గా ప్రకటిస్తారు. మేయర్ ఎన్నిక కోసం మేజిక్ ఫిగర్ అవసరం లేదు, మెజార్టీ ఉంటే చాలు. ఓటింగ్ లో ఎవరికి ఎక్కువ ఓట్లు వస్తే వారు మేయర్‌గా ఎన్నికవుతారు. జీహెచ్ఎంసీ రిజల్ట్స్ లో ఏ పార్టీకి కూడా స్పష్టమైన మెజార్టీ రాలేదు. టీఆర్ఎస్ 56 చోట్ల, బీజేపీ 48 చోట్ల, ఎంఐఎం 44, కాం గ్రెస్ 2 చోట్ల గెలిచాయి. బీజేపీ కొత్త కార్పొరేటర్ ఒకరు మరణించడంతో ఆ పార్టీ మెంబర్ల సంఖ్య 47కు తగ్గింది. అయితే ఏ పార్టీ కూడా వేరే పార్టీకి నేరుగా మద్దతిచ్చే అవకాశాలు కనిపించడం లేదు. దానికితోడు మ్యాజిక్ ఫిగర్ వంటి రూలేమీ లేకపోవడంతో.. మిగతా పార్టీల కన్నా ఎక్కువ ఓట్లున్న టీఆర్ఎస్ మేయర్, డిప్యూటీ మేయర్ పదవులను గెలుచుకునే చాన్స్ కనిపిస్తోంది. మేయర్ పదవిని తమ వారసులకు ఇప్పించుకునేందుకు టీఆర్ఎస్ లీడర్లు చివరి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ప్రగతిభవన్ కు వెళ్లి సీఎం కేసీఆర్, కేటీఆర్ లను కలిసి తమ వాళ్లకు చాన్స్ ఇవ్వాలని కోరుతున్నారు. అయితే వారు ఇప్పటివరకు అందరూ చెప్పింది వినడమే తప్ప.. ఎవరికీ ఎట్లాంటి సంకేతాలు ఇవ్వడం లేదని టీఆర్ఎస్ వర్గాలు చెప్తున్నాయి. ఎంపీ కె.కేశవరావు తన బిడ్డ విజయలక్ష్మికి మేయర్ పదవి ఇప్పించేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ఇక ప్రస్తుత మేయర్ బొంతు రామ్మోహన్ తన భార్య శ్రీదేవికి మేయర్ పదవి ఇవ్వాలని అడుగుతున్నట్లు తెలిసింది. మరోవైపు తార్నాక కార్పొరేటర్ మోతె శ్రీలతకు మేయర్ పదవి ఇవ్వాలంటూ ఆమె భర్త శోభన్ రెడ్డి గట్టిగా ప్రయత్నాలు మొదలు పెట్టారు. ఇప్పటికే పలుసార్లు కేటీఆర్‌ను కలిసి తనకు మేయర్ చాన్స్ ఇవ్వాలని పీజేఆర్ కూతురుడ్డ విజయారెడ్డి కోరారు. భారతీనగర్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్ రెడ్డికి మేయర్ పదవి ఇవ్వాలని ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి కోరుతున్నట్టు సమాచారం. వెంకటేశ్వర కాలనీ కార్పొరేటర్ మన్నె కవిత, అల్వాల్ కార్పొరేటర్ విజయశాంతి కూడా మేయర్ పదవి కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

ఎవరో వచ్చి ఏదో చేస్తారట

రైతుల పేరు చెప్పి మొసలి కన్నీరు కారుస్తున్నారు
రైతులకు మేలే చేసింది కేవలం టిఆర్ఎస్ ప్రభుత్వమే
గతంలో అర్ధరాత్రి కరెంట్ పేరుతో రైతుల ఉసురు తీసారు
షర్మిల పార్టీ ప్రస్తావనపై తీవ్రంగా స్పందించిన మంత్రి హరీష్ రావు

సంగారెడ్డి,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ఎవరో వచ్చి తెలంగాణలో రైతులకు ఏం న్యాయం జరిగిందని మాట్లాడుతున్నారు....ఇక్కడికొచ్చి మొసలి కన్నీరు కారుస్తున్నారు..అంటూ వైఎస్ షర్మిల పార్టీ ప్రకటనపై మంత్రి హరీష్ రావు

అన్నారు. తెలంగాణలో రాజన్న రాజ్యం తీసుకొస్తానని వైఎస్ షర్మిల చేసిన ప్రకటనపై తీవ్రంగా స్పందించారు. సంగారెడ్డి జిల్లా కంది మండలం చిదురుప్ప గ్రామంలో బుధవారం రైతు వేదికను ప్రారంభించిన హరీష్ రావు అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. షర్మిల కొత్త పార్టీ ఏర్పాటుపై స్పందించారు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ న్యాయం చేస్తారట అంటూ పరోక్షంగా షర్మిలకు హరీష్ రావు చురకలంటించారు. అసలు వాళ్లకు తెలంగాణపై కనీస పరిజ్ఞానం ఉందా? అని ప్రశ్నించారు. ఏపీలో రైతులకు కేంద్రం ఇచ్చే డబ్బులతో కలిపి ఎంత భూమి ఉన్నా రూ. 12.500 మాత్రమే ఇస్తున్నారని, అదే ఇక్కడ ఎకరానికి పదివేల చొప్పున ఎన్ని ఎకరాలు ఉంటే అన్ని ఎకరాలకు కూడా రైతుబంధు ఇస్తున్నామని హరీష్ గుర్తు చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాగు, తాగు నీటి కష్టాలు లేవని చెప్పారు. సాగుకు ఉచితంగా 24 గంటల నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తున్నామని తెలిపారు. టీడీపీ హయాంలో పవర్ బిల్లులను ముక్కుపిండి వసూలు చేశారు.. సరిపడా విద్యుత్ ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ అని చెప్పి ఉత్త విద్యుత్ ఇచ్చిందని విమర్శించారు. సీఎంగా రోశయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ఉన్నప్పుడు అర్ధరాత్రి దొంగ కరెంట్ ఇచ్చారని పేర్కొన్నారు. రైతు ప్రమాదవశాత్తు చనిపోతే తమ ప్రభుత్వం రైతుబీమా కింద రూ. 5 లక్షలు ఇస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. రైతులకు వ్యవసాయ పనిముట్లపై రాయితీ ఇచ్చేందుకు సీఎం కేసీఆర్ ఆలోచన చేస్తున్నారని మంత్రి హరీష్ రావు తెలిపారు.

టీఆర్ఎస్ వచ్చిన తరువాత మంచినీటికి బాధ లేదని మంత

వారెవా..!

పైపైన చూస్తే
మైనమే మా భాష
ఓ మూగ మనసా..
లోలోన మాత్రం
ద్వేషాగ్ని జ్వాలల ఘోష..!

ఎవడో ఒక సామాజిక వైద్యుడు
వెలుగుపూల ఎనస్థీషియా
ఎక్కిస్తే బాగుణ్ణు..!

గోరుగిచ్చుడుకే
బోరుమంటూంటే
గొడ్డలి వేటు పడింది..
ఎందరినడిగినా
ఏ మందివ్వలేదు..
నేనున్నాననీ కవిత్వం
వెన్నుతట్టింది..!

– సంగెవేని రవీంద్ర
సెల్: 99871 45310

చదువుకుంటాం

బుద్ధిగ–బడికి వెళతాము
చక్కగ–చదువుకుంటాము
గురువు–చెప్పినవి వింటాము
బాగా–పరీక్షలను–రాసేము
మంచి మార్కులతో–పాసయ్యేము
పెద్దల దీవెనలు–పొందేము.

బొమ్మల కొలువును–పెట్టేము
పిల్లలందరిని–పిలిచేము
ఆటపాటలతో–అలరించేము
ఆనందాలను–పండించేము
కమ్మని కథలను–చెప్పేము
తియ్యని మిఠాయిలను–పంచేము.

క్రమశిక్షణతో–వుండేము
నీతి నిజాయితీగ–మెలిగేము
కన్నవారి కష్టాలను–తీర్చేము
వున్న ఊరును–బాగు చేసేము
పేదరికంపై–యుద్ధం చేసేము
అంతా ఒకటేనని–చాటేము
కులమతాలను–ఒదిలేము
కొత్త లోకాన్ని–ఆవిష్కరించేము.

–బి. గోవర్ధన్‌రెడ్డి
సెల్: 9441968930

అమ్మలకు అమ్మ

నా పుట్టుకకు నవమాసాలు ఎదురుచూసింది అమ్మ
నా జన్మ కోసం పునర్జన్మనెత్తింది అమ్మ
పురిటినొప్పులు పడుతూ విధితో పోరాడి
నన్ను గెలిపించింది అమ్మ
తనశ్వాసతో నాకు శ్వాసను అందించింది అమ్మ
తనరక్తాన్ని పాలగా మార్చినా ఆకలి తీర్చింది అమ్మ
తన ఒడినే పట్టు పరుపుగా మార్చి
నన్ను నిద్రపుచ్చింది అమ్మ
నిత్యదీవెనలతో నా ఆయుష్షు పెంచింది అమ్మ
నా బుడిబుడి నడకలు చూసి
కిలకిలా నవ్వింది అమ్మ
నా తేనె పలుకులకు
అంబరాన్ని అంటినంత సంబరపడింది అమ్మ
నా చిలిపిచేష్టలకు చిరునవ్వులు చిందించింది అమ్మ
తన ప్రస్తుతాన్ని నా భవిష్యత్తు కోసం
త్యాగం చేస్తుంది అమ్మ
నాకు విద్యాబుద్ధులు నేర్పి మొదటి గురువయ్యింది అమ్మ
నా వెన్నంటే ఉండి అన్నింటా ముందుకు నడిపింది అమ్మ
నా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించే
ఇంటిచిట్కాల నిపుణురాలు అమ్మ
నా గెలుపే తనలక్ష్యంగా నిరంతర కృషిచేస్తున్న అమ్మ
నాకు కష్టమొస్తే తను కన్నీరుగా మారే అమ్మ
నా జీవితంలో నాకు దక్కిన గొప్పవారం అమ్మ
అమ్మకు.. మన అమ్మకు పాదాభివందనాలు
మనసాభివందనాలు

–సుప్రియ కండె
8985122967

బాల వికాసం

ప్రాణశిక్ష

(కథ)

ఒక ఊరిలో సిద్దు, చంద్ర అనే స్నేహితులు ఉండేవారు. ఇద్దరు బాగా చదువుతారు. ఒకే వీధిలో ఉంటారు. ఒకే తరగతి వాళ్ళు. వాళ్ళంటే పాఠశాలలో తోటి విద్యార్థులకు చాలా గౌరవం. అన్నింటిలోనూ ముందుంటారు.

ఆ రోజు ఆదివారం సెలవు. చంద్ర ఇంటిదగ్గరే ఆడుకొంటున్నాడు. పక్కింటి సీత తన కూతురు పెళ్లి కోసం బ్యాంకు నుంచి డబ్బులు అప్పుగా తెచ్చుకోంది. పదివేలు చీరలకు, యాభైవేలు నగలకు ఖర్చు చేసింది. మిగతా డబ్బు పెళ్లికి సరిపోతాయని లేక్కపెట్టుకుంటుంది.

అంతలో నాగరాజు అన్న వచ్చి "పెళ్ళికి కూరగాయలు కొనడానికి చేనుకు వస్తావా?" అన్నాడు. అలా డబ్బు వదిలేసి పోయింది. ఎదురింట్లో ఉన్న చంద్ర తన బ్యాటుతో బాల్ ను గట్టిగా కొడితే సీతమ్మ ఇంట్లో పడింది. తీసుకోవడానికి వెళ్ళాడు. డబ్బుల నోట్ల కట్టలు కన్పించాయి. మనసు ఆగ లేదు. ఎవ్వరూ చూడకుండా తీసుకొని పోవాలి అన్పించింది. అంతే! కట్టలు ప్యాంటు జేబులో పెట్టుకొని ఇంటికి వచ్చాడు.

సాయంత్రం సీతమ్మ ఇంటికొచ్చి నెత్తి నోరు కొట్టుకొని ఏడవసాగింది. "ఎవ్వడో నా ఇంట్లో డబ్బులు ఎత్తుకు పోయాడు. నా బిడ్డ పెళ్లి ఎలా చెయ్యాలో తెలియదు. పెళ్లి ఆగిపోతుంది" అని ఆమె ఏడుపును చూసి వీధంతా గుమిగూడారు. ఎవ్వరు ఎత్తుకెళ్ళి ఉంటారని ఆలోచనలో పడ్డారు. సీతమ్మను రకరకాలైన ప్రశ్నలు వేస్తున్నారు అయినవాళ్ళు. కానివాళ్ళు.

"పాపం! బీదామె. కూతురి పెళ్లి ఆగితే ఆత్మహత్య చేసుకొనే అవకాశం ఉంది. ఆమెను రక్షించాలంటే నా స్నేహితుడిని వాళ్లకి పట్టించి ధనం ఇప్పించాలి. ఎలా?" అని ఆలోచించాడు. "స్నేహితుడి అవమానం కంటే, ఆమె ప్రాణం, కూతురి పెళ్లి ముఖ్యం ". అని అడుగులు వేసుకుంటూ సీత దగ్గరకు వెళ్ళాడు సిద్దు.

"అమ్మా! మీ డబ్బులు ఎక్కడికీ పోలేదు. నా స్నేహితుడి దగ్గరున్నాయి." అని దాచిన డబ్బులు తెచ్చి ఇచ్చాడు సిద్దు. నల్గురు నానా మాటలు అన్నారు. చంద్ర ఏడ్చుకుంటూ ఇంట్లో కూర్చున్నాడు.

చంద్ర అమ్మా నాన్నలు "నా స్నేహితుడు ఏమైనా చేస్తాడు, చాలా మంచి వాడు! అన్నావు కదా! చూడు, నీకు దొరికిన డబ్బులను గురించి దాచి పెట్టలేక పోయాడు. అలాంటి వాడిని ఎప్పుడూ నమ్మ వద్దు." అని హెచ్చరించారు.

దాంతో చంద్ర, సిద్దు మీద, కోపం పెంచుకున్నాడు. అవసరమొచ్చినప్పుడు వాడికి తగిన బుద్ధి చెప్పాలని కంకణం కట్టుకున్నాడు.

ఒకరోజు సిద్దు తాను చేసినపనికి క్షమించమని వేడుకున్నాడు.

'సరే రా! నీ స్థానంలో నేనున్నా, అలాగే చేసేవాణ్ణి. నేనేపుడో మరచిపోయాను. నీవు కూడా మరచిపో! ఎప్పటిలాగే మరలా స్నేహంగా ఉందాం." అన్నాడు చంద్ర. బాగా చదువు కుంటున్నాడు, ఆడుకుంటున్నాడు. చంద్రలో మార్పు వచ్చిందని చాలా సంతోషించాడు సిద్దు.

ఫిబ్రవరి నెలలో పాఠశాలనుండి తొమ్మిదవ తరగతి విద్యార్థులతో విజ్ఞానయాత్రకు వెళ్ళారు.

అక్కడ ఒక పెద్ద లోయ కన్పించింది. దానిపైకి పోవాలని సిద్దు, చంద్ర, అనుకొని పైకి వెళ్ళారు. అక్కడ ఎవ్వరు లేరు. అందమైన ప్రకృతి చూస్తుండగా, సిద్దు కాలు జారి లోయలోకి పడిపోతున్నాడు., కొంచెం దూరంలోనే ఒక చెట్టుకొమ్మ దొరికి "చంద్రా! రక్షించు! రక్షించు! " అని వేడుకున్నాడు సిద్దు.

" నాకు చేసిన కీడుకి, ఇదే తగిన శాస్తి. ఏ సహాయం చేయకుండా పొతే వాడు చచ్చి పోతాడు. నాపైకి ఏమీ రాదు" అనుకొని నాలుగడుగులు వేసాడు. ప్రక్కన కట్టెలు కొట్టే వారు మరచిన రంపం కన్పించింది. "మిత్రమా! చేతులు వదిలేయి! కిందపడితే, దెబ్బలు తగలకపోతే బ్రతుకుతావు! తలపగిలితే చస్తావు!" అన్నాడు.

"చంద్రా!.... కాపాడు!... చంద్రా!... కాపాడు!" ఏడుస్తూ... వేడుకున్నాడు.

కానీ.. చంద్ర.., సిద్దు దగ్గరకు వచ్చి, "ఈ రంపంతో ఆ చెట్టుని కోసి కిందికి పడిపో!" అని రంపాన్ని అందించ బోయాడు.

"అవును సిద్దూ! నీ స్నేహితుడు చెప్పిన మాటను విను! నీ స్నేహితునికి చేసిన మంచి పనులు ఒక్కటి కూడా గుర్తుకు రాలేదు. దొంగని పట్టించినది మాత్రమె గుర్తుకు వుంది. ఎంత అంటే.. చచ్చిపోతున్నా కాపాడలేని కసి... ప్రమాదానికి సహాయం చేసే అపాయకర బుద్ధి! " అన్నాడు ఓ వ్యక్తి.

"చెప్పడానికి నీవెవరు?... నాకేమి చేసాడు?.." అని ప్రశ్నించాడు చంద్ర.

"నన్ను వాల్మీకి అంటారు. ... నీవు అనారోగ్యంతో పడిపోతే ఒక పైసా డబ్బులు తీసుకోకుండా పాలు తెచ్చి ఇచ్చినది ఎవ్వరు? పాఠశాలలో చేరేందుకు డబ్బులు కట్టినది ఎవ్వరు? బడిలో నీకు తేలు కుడితే ఆసుపత్రికి ఎత్తుకెళ్ళి రక్షించినది ఎవ్వరు? ... నీవు ఆడుతున్న క్రికెట్ కి కెప్టన్ చేసింది ఎవరు? ఎవరు తప్పుకుంటే నీకు వచ్చింది?"... అన్నాడు వాల్మీకి.

"మరి స్నేహితుడైతే నేను దొంగనని పట్టించవచ్చా...?

"ఒక్కసారి ఆలోచించు ... మీ అమ్మ దాచుకొన్న డబ్బులు ఎవ్వరో ఎత్తుకొని పోతే, మీ అమ్మ ఎంత బాధ పడుతుందో... మీఇంట్లో పెళ్లి ఆగిపోతే, ఎలా ఉంటుందో ఆలోచించావా? ఎన్నో చేసిన మంచి పనులు మరచి పోయావు. ఒక్క తప్పుకు ప్రాణాలు తీస్తున్నావు...ఇప్పటికీ తన ప్రాణం నీ చేతుల్లోనే ఉంది. కాపాడాలంటే నీ ప్యాంటో, అంగీనో విప్పి అందిస్తే ఆతను బ్రతుకుతాడు... నీ..ఇష్టం.. అని వాల్మీకి అక్కడినుండి వెళ్ళిపోయాడు.

"నిజమే! ఇంతసేపు నా ప్రాణస్నేహితుడిని కష్టపెట్టాను" అని అంగీ విప్పి రెండుగా చించి, ముడి వేసి, తాడులా సిద్దూ కు అందించాడు.

అతికష్టం మీద సిద్దు ప్రాణాలతో బయట పడ్డాడు. కాపాడినందుకు కృతజ్ఞతలు చెప్పాడు సిద్దు. అందుకు తలదించుకొని తనదే తప్పని, క్షమించమని అడిగాడు చంద్ర....

–పుల్లా రామాంజనేయులు
9491851349

టీచర్ – విక్రమ్

ట్యూషన్

(కథ)

పిలుపు గంటవినగానే ఈజీ చైర్‌లో విశ్రాంతి తీసుకుంటున్న విమల ఉలికి పడిలేచింది. మరో మారు మ్రోగగానే విసుగు కనబరుస్తూ ట్యూషన్ చదివిఏ పిల్లల్లో ఒకడిని తలుపు తెరవమని ఆజ్ఞజారీ చేసింది. పదవ తరగతి పిల్లవాడు టక్కునలేచి టిక్కున గొళ్ళం తెరిచాడు. తలుపు తెరచుకోగానే ఎదురుగా విమల తల్లి.

అంతవరకు విమల మొహంలో ఉన్న విసుగు మాయమైంది. 'అమ్మా! ఇదేనా రావడం" అనడిగింది 'లేదే మొన్నొచ్చాం.. రైల్వేస్టేషన్‌లో పడుకొని వస్తున్నా' అంది విమల వాళ్లమ్మ

"అమ్మా కుళ్లు జోకులొద్దే" అంది విమల అసహనంగా. "మరి.." అని వాళ్లమ్మ ఏదో అనబోతుండగా వాళ్లమ్మ నోరుమూసి "ఇప్పుడే వస్తున్నావు సరేనా" అంది "మరి సామానూ" అని కూడా అడిగింది.

"ఆటోలో ఉన్నాయే! వాటిని ఈ మూడంతస్తులు పట్టుక రాలేక..." అంది. విమల తనతో ట్యూషన్ చెప్పించుకొనడానికి వచ్చిన పిల్లల్ని పట్టుకరమ్మని చెప్పింది. పిల్లలు పొలోమంటు క్రిందికి పరుగెట్టారు. తల ఒక వస్తువును పట్టుకొని వచ్చారు.

"చూశావా! పిల్లలుంటే ఎంత సౌకర్యంగా ఉంటుందో..." అన్న అమ్మతో "మన పిల్లలు మనకు సౌకర్యంగా ఉండరులే" పచ్చి నిజం కుండబ్రద్దలు కొట్టినట్టు చెప్పింది విమల.

"వరేయ్ ఈ రోజుకు వెళ్లిపొండిరా! రేపు త్వరగా వచ్చేయండే" అన్న విమల మాట వినీవినగానే "థ్యాంక్స్ టీచర్" టీత్‌లన్నీ బయటపెట్టి మొహాలు విరబూసుకొని బ్యాగులు తగిలించుకొని పరుగెత్తారు.

ఓ అయిదు నిముషాలయిందో లేదో విమల ఫోన్ మ్రోగింది.

"ఇలా మీరు పిల్లల్ని ఇంత త్వరగా పంపిస్తే ఎలా! మా ఫేవరేట్ సీరియల్స్ చూడనివ్వరు. చదువుకోమంటే చదువుకోరు రాసుకోమంటే రాసుకోరు– ఇలా అయితే ఎలా?.." అవతలి గొంతు.

"మీరేం కంగారు పడకండి మేడం.. మా అమ్మ వచ్చింది.. ఊరి విషయాలు తెలుసుకోవాలి. ఫైనల్ ఎగ్జామ్స్ ఇంకా ఆరునెలలున్నాయి. మీ వాణ్ణి ఫస్ట్ ర్యాంకులో పాస్ చేయించే బాధ్యతనాది. డోంట్‌వర్రీ.. మీ అమ్మాయికూడా ఎయిత్‌లో ఫస్ట్ ర్యాంక్ తెప్పిస్తానుగా.." సంజాయిషీగా చెబుతుంటే..

"నేను మాత్రం సీరియల్స్, సినిమాలు చూడకుండా మీ పిల్లలకి చదువు చెప్పాలా అనలేకపోయావా" అంది. వచ్చీరాగానే కూతురి సేవలో తరిస్తూ, కాఫీ కప్పు అందిస్తూ పసిపిల్లలా విమల వాళ్ల అమ్మ "అమ్మా! ఈమేడం సామాన్యురాలు కాదు. చాలా పెద్ద మేడం! ఏమేమో సేవాకార్యక్రమాలు చేస్తుంటుంది" అన్న కూతురితో "మొగుడికి సేవ చేస్తుందా? వాడే ఈవిడకు సేవ చేస్తాడా.." వెటకారంగా అంది.

"ఆ సార్, నెలరోజుల్లో వారం పదిరోజులే ఇంట్లో ఉంటాడు".

"పుణ్యాత్ముడు! బ్రతకనేర్చుకున్నాడు నేర్పరే" అంది విమల అమ్మ. అనుభవజ్ఞురాలు లోకజ్ఞాని విమల అమ్మను తన తెలివితేటలతో నోరుమూయించాలని ఎన్నో ఏళ్ల నుండి సాధన చేస్తోంది. అది ఈ జన్మకు వీలుకాదని చాలాసార్లు అనుకుంది. ఇప్పుడూ అదే అనుకుంది.మాట మారుస్తూ" అమ్మా వంట్లో నలతగా ఉందే ఓ గంట నుండి తలనొప్పిగా ఉంటే ఈజీ చైర్‌లో కునుకు తీస్తుంటే నీవు వచ్చావు. ఓ వేపుడు ఓ చారూ అన్నం చేసిపెట్టవే ఎలాగూ నీవు ఉసిరికాయ ఆవకాయ తెచ్చుంటావు నెయ్యి వేసుకొని తిని బొజ్జుంటానే.." అన్న కూతురి చెవిమెలేస్తూ..

"ఇన్నేళ్లొచ్చాయి ఇంకా చిన్నపిల్లలా నీకు సేవలు చేయాలా" అంది.

"విమల తల్లి చేతి నుండి చెవిని విడిపించుకొని" అమ్మ ఆవకాయకన్న కమ్మన అమ్మ బీరకాయ పీచుకన్న మిన్న" అమ్మ.. అమ్మ..అమ్మ..

మరో వాక్యం కోసం తాపత్రయపడుతున్న కూతురి నెత్తిమీద మొట్టికాయ మొట్టి "నీ కంత కవిత్వం అసువుగా చెప్పేంతసీనులేదులే" మంటూ "ఈ కప్పు కాఫీ మ్రింగావుగా పోయి పరుపుమీద దొర్లుతూ ఉండువంటయిన తర్వాత పిలుస్తాను వచ్చిమింగు" అంది.

"మా అమ్మ బంగారు" అంటె తల్లి బుగ్గ మీద ముద్దుపెట్టుకుంది విమల. ఆ తల్లిగుండె మమకారం పులుముకుంది.

మర్నాడు సాయంత్రం వంట పనిలో నిమగ్నమయిన విమల తల్లి ఫ్రిజ్ తెరిచి చేసుకుంది కూరగాయలు చాలా మటుకు నిండుకున్నాయి– ముఖ్యంగా అవసమైన కొత్తిమీర, కరివేపాకు, ఉల్లిపాయలు అన్ని అరలువెదికినా కనిపించలేదు.

'విమలా' అని పిలిచి తనకు వంటకోసం కావలసిన కూరగాయల జాబితా చెప్పింది. విమల తన పర్సులో నుంచి డబ్బుతీసి సరే కుమార్ అమ్మమ్మ చెప్పినవి విన్నావు కదా! అవన్నీ అర కిలో తీసుకురండి' అంటు డబ్బిచ్చింది.

"విన్నాం టీచర్" అంటు కుమార్ డబ్బందుకుని" కొత్తిమీర, కరివేపాకు కూడా అరకిలో తీసుకురమ్మంటారా టీచర్" అని అమాయకంగా అడిగాడు.

వాణ్ణి తన దగ్గరగా పిలిచి మొట్టికాయ మొట్టి చెవి మెలేస్తూ "ఓరి శుంఠా ఎవరైనా కొత్తిమీద కరివేపాకు కిలోల చొప్పున కొంటార్రా! అవి రెండు ఇవి రెండుకట్టలు తీసుకురా– వెళ్లు" అంది విమల.

"టీచర్–విక్రంను తీసుకెళ్ళనా!" అని అడిగిన వాడికి "ఊ" వెళ్ళండి అంది.

'ఆగండర్రా! మేము మాట్లాడుకునే మాటలు మీరెందుకు విన్నార్రా!" అని అడిగిందా కుర్రాళ్లను "చెవులున్నాయి కదా అమ్మమ్మా"! అన్నారిద్దరూ ఏకకంఠంతో 'మరయితే చదువుపై ధ్యాసలేదన్న మాట. ఏకాగ్రత్తతో చదువుకోవడం లేదన్నమాట. అలా చదువుతుంటే ప్రక్కన పిడుగుపడినా మీకు వినిపించదు. చదువు మీదకూర్చున్నప్పుడు చదువుపైనే ఉండాలి ధ్యాస అర్థయిందా! క్లాసు పీకి అమ్మమ్మముందు తప్పుచేసిన వాళ్ళలా తలొంచుకొని తలలాడించారు.

'వరేయ్! మీరెళ్లండి– త్వరగా వచ్చేయండి" అని వారిరువురిని పంపించి" అమ్మా నీవేంటే" అన్న విమలకు సమాదానంగా "తెలియదా నేను నీ కన్నతల్లిని" అంది.విమల విసుగ్గా తలవెనక్కి తిప్పింది అమ్మ అక్కడలేదు –అప్పటికే ఆమె వంటింట్లోకి వెళ్లింది.

విమల భోంచేశాక "నేనొమాట చెప్పనా" అంది విమలవాళ్లమ్మ. 'వద్దంటే మాత్రం నీ ఊరుకుంటావేమిటి కానీ" అంది బేసిన్‌లో చేతులు కడుక్కొడానికిలేస్తూ..

"చూడమ్మా! ట్యూషన్‌కు వచ్చే పిల్లలతో పనిచెయించుకోవడం– హోమ్ వర్క్ రాసుకొందని నీవు ఈజీ చేర్లో కునుకుతీయడం. పిల్లలముందు టిఫిన్స్ తింటూ, మిక్చర్లు, పకోడీలు తింటూ, కాఫీలు, టీలు తాగుతూ కూర్చోడం మంచిది కాదమ్మా! స్కూల్లోనే అలిసిపోయి వచ్చిన పిల్లలను కొట్టడానికో, తిట్టడానికో, మన సొంతపనులు చేయించు కోవడానికో వాడుకోరాదమ్మా! ఇలాంటి పనులు చెప్పి చేయించుకోవడం

> "అవునమ్మా! నీతీ నిజాయితీ లేని సంపాదన అవసరాలు తీరుస్తూందేమో కానీ అన్యాయమనే ఉచ్చు నుండి మాత్రం విడతీయలేదు. వాళ్లు జీవితాంతం నిన్ను మంచిగా తలుచుకునేలా చదువు చెప్పు

మంచిదికాదు. వారి తల్లిదండ్రులు, పిల్లలు ఇంకా మెరుగైనవారు కావాలని నీ దగ్గరికి పంపిస్తే, నీ బాధ్యతగా, వారు బడిలో విన్న పాఠాలను ఎంతవరకు అర్థంచేసుకున్నారో తెలుసుకొని, అర్థంకాని విషయాలను వివరించి, తప్పులను సవరించి చెప్పడమే ట్యూషన్ టీచర్ బాధ్యత."

"అమ్మా" (విస్తుపోయిన విమల అంది)

"అవునమ్మా! నీతీ నిజాయితీ లేని సంపాదన అవసరాలు తీరుస్తూందేమో కానీ అన్యాయమనే ఉచ్చు నుండి మాత్రం విడతీయలేదు. వాళ్లు జీవితాంతం నిన్ను మంచిగా తలుచుకునేలా చదువు చెప్పు– నేర్పు ఓ టీచర్‌కు ఇంతకన్నా పరిమళభరితమైన పారితోషికం మరొకటుండదమ్మా గుర్తుంచుకో" మన్న కన్న తల్లి కాళ్లపై పడింది. అమ్మ అప్పుడామెకు ఓ దైవమూర్తిలా కనపడింది.

–తిరుమల వెంకటస్వామి
సెల్: 9391109616

బాల గేయం

మృత్యుంజయుడు!

బాలుడు మార్కండేయుడు
భగవంతుని నమ్ముకొని
ఆత్మబలం పెంచుకొని
మృత్యుంజయుడే ఆయెను!

పదహారవయేడులోనె
పరిసమాప్తి తన బ్రతుకని
సప్తర్షుల సేవించెను
ఆశీస్సులు సాధించెను!

తలిదండ్రుల ఆవేదన
తక్షణమే అణగించగ
తనభక్తి సమారాధన
తప్పనిసరి జోడించగ
మనోధైర్యమే వీడక
మహాదేవునే కొలిచెను!

యమభక్తిని ప్రదర్శించి
యముడినే ఎదిరించెను!

బాలుడి భక్తికి మెచ్చి
ముక్కంటియె దిగివచ్చి
మృత్యువునే తప్పించెను
చిరంజీవిగా మార్చెను!

అచంచల విశ్వాసం
ఆత్మస్థైర్య ప్రయత్నాలు
కలిగుంటే కడకైనా
కదలివచ్చు విజయాలు!

(మార్కండేయ జయంతి సందర్భంగా..)

– డా॥ వడ్డేపల్లి కృష్ణ
9246541699

మహాత్ముని అడుగు జాడలు

సామాన్య రూపం
అసామాన్యమైన వ్యక్తిత్వం
నిరాడంబరత్వం
నిత్యం అనుసరణీయం.

బాపు అహింసే మార్గం అన్నావు
ఆయుధం పట్టద్దని అన్నావు
జాతి హింస తోనే రగులుతోంది
ఆయుధం తోనే రక్తం చిందిస్తోంది.

సత్యమే పేర్కొన్నావు
చెడు జోలికి పోవద్దన్నావు
జాతి సత్యాన్ని మరిచిపోయింది
చెడును మాత్రమే
అనుసరిస్తోంది.

నిరాడంబరంగా జీవించమన్నావు
స్వార్థాన్ని వీడమన్నావు
జాతి ఆడంబరాలో మునిగి తేలుతోంది
నేను నాది అనే భావన లోనే ఉంది.

నాయకత్వం ఎలా ఉండాలో చెప్పావు
రైతే రాజన్నావు
నాయకులు దారి తప్పారు
రైతు నోట మట్టి మిగిలింది.

ఒక చెంపమీద కొడితే
ఇంకో చెంప చూపమన్నావు
ఆదది అర్థరాత్రి తిరిగిన నాడే
స్వతంత్ర్యం అన్నావు
అమాయకులకు అపకారం
తలపెడుతున్నారు
ఆడపిల్లలను అమానుషంగా
తారుస్తున్నారు.

బాపు నువ్వు మళ్లీ రావాలి
ఆ విలువలు మళ్లీ నేర్పించాలి
నీవు కలలు కన్న
స్వరాజ్యం రావాలి
నిత్య కళ్యాణం
పచ్చతోరణం కావాలి.

–అరుణ దేనియల్
9000606889

గర్వ భంగం

కథ

కోడి ' కొక్కొరుకో ..' అని కూసింది .తెల్లారింది.

తను కూసినందుకే తెలవారవుతుందని కోడి మురిసిపోయింది. రాను రాను ఆ మురిపెం గర్వంగా మారింది.తాను కూయక పోతే అసలు తెల వారే కాదని విర్రవీగింది .అటుగా వస్తున్న మేకతో అంది "మేక బావా ..నేను కూత కూయక పోతే తెలవారదు తెలుసా ! ".

మేక అందుకు "నిజమే .." అని వత్తాసు పలికింది .

కోడి చెరువు గట్టు పై పోతూ చేపతో అంది."చేప బావా ..నేను కూత కూయక పోతే తెలవారదు తెలుసా ..! " చేప అందుకు "నిజమే"అని కితాబు ఇచ్చింది. ఇంకేముంది కోడికిఅమాంతంగా అహం తలకెక్కింది. తాను ఒకరోజు కూత కూయకుండా ఉంటే తెలవారకుండా రోజంతా చీకటిగా ఉండాలని బావించింది .

ఆ విషయం మేకతో చెప్పింది .

దానికి మేక " నువ్వొక్క దానివే కాదు నీ బంధువు కోడి లందరిని కూయకుండా చూడు " అని ఉచిత సలహా ఇచ్చింది . చేప తో కూడా చెప్పింది .

చేప కూడా మేక లాగే సలహా ఇచ్చింది. కోడి తన తోటి కోళ్ళందరికి చెప్పింది కూత కూయ కూయకూడదని అన్నీ కోళ్ళు సరేనన్నాయి .

ఏ ఒక్క కోడి కూయలేదు. ఆ రోజు ఆదివారం. ఎప్పటి లాగే తెల్లారింది. గ్రామం లో అందరూ రోజు కూసే కోళ్ళు ఈ రోజు కూయకపోవడంతో గ్రామం లో 'తెగుళ్ళు' ఏమైనా సోకాయేమోనని అందరూ మాట్లాడు కొని ఎవరి కోడిని వారు ఇంట్లో కోసి కూరవండుకున్నారు .

కోడి కూరతో పాటు మేక కూర , చెరువు లోని చేపల పులుసు కూడా ఆ రోజు ఘుమ ఘుమ లాడాయి.కూయ నందుకు కోడి ,సలహా ఇచ్చినందుకు మేక, చేప ఆ రోజు అందరికి ఆహారం అయినాయి .

నీతి– ఏది ఎవరు కోసం ఆగదు.
ఎవరు పని వారు చేసుకోవాలి .

–కయ్యూరు బాలసుబ్రమణ్యం
9441791239

గూటిగువ్వలు

బుడిబుడి నడకల బుడుతల్లారా
మా గూటి గువ్వల్లారా

గబగబా పరుగులు పెడతారా
లేడి పిల్లలా గెంతుతూ
పరుగులు మీరు పెడతారా
సీతాకోక చిలకల్లా ఎగురుతూ
ఆటలు మీరు ఆడుతారా.

చిట్టి పొట్టి మాటల చిన్నారులారా..
చిలక పలుకులు పలుకుతూ
గలగల పారేటి సెలయేటిలా
కుహు కుహు అని కోకిలలా
చక్కటి పాటలు పాడుతారా....
అన్నింటా ముందుంటారా
విజేతలుగా నిలుస్తారా.

పువ్వులు పరిమళ మిచ్చున్నట్లు
చిరునవ్వులు చిందిస్తూ
తోటివారితో మాట్లాడుతూ
కలిసిమెలిసి ఉండండి.

ఆణిముత్యాల్లా వెలగండి
అందరి మన్ననలు పొందండి
ఆనందంగా ఉండండి
ఆరోగ్యంగా ఉండండి

–పిడపర్తి అనితాగిరి

ఈ ప్రపంచానికి ఆకుపచ్చని సంపదను సృష్టించి
ప్రకృతిలో మమేకమవుతు
అవని అంబరం సాక్షిగా హలాన్ని పట్టే
అమృత హస్తానికి ఆదుకునే
ఆపన్న హస్తమేది.....
పండించిన ఆరుగాలం పంట మద్దతు ధరలేక.
ఇంకో వైపు ధాన్యం తొలిచే పురుగులతో
సతమతమవుతుంటే
కడగండ్ల తో కలుపుమొక్కలేరలేక
పురుగు మందులతో పూటకొక్కరురాలిపోతున్నారా?.
బ్యాంకుల్లో ఆదుకొనే పథకాల కై ఎదురుచూస్తూ
ఎముకలు ఉడిగిన వృద్ధాప్యంలో ను
అందరి కడుపులు నింపే కర్శకుడా
ఋతువుల దోబూచులాటలో
కాలం కలిసిరాక కరువు కాటేస్తుంటే

రైతన్నా

బ్రతుకులోని మెతుకును పీల్చి
పిప్పిచేసే కత్తిగింజలతో
కరువు కాలలో మాయదారి మధ్యవర్తుల చేతుల్లో
నయవంచనకు గురై చుట్టుముట్టిన అప్పులతో
చెదిరిపోతున్న స్వప్నం .....
భస్మిపటలం అవ్వకముందే మేలుకో .....
ఈ నల్ల చట్టం నిన్నేమీ చేయాలే దని తెలుసుకో.....
హరిత వర్ణ వాన విల్లు సాక్షిగా
మట్టి బ్రతుకుల పెదవులపై
నవ్వు మొలకలు వేసుకోవడం
నేర్చుకో.....!

–శ్రీమతి వసంతలక్ష్మణ్
7013006795

రాత - గీత



స్పార్క్

సాహిత్య సరస్వతి
అంగూళీకంలోని
ఆణిముత్యం
మిరుమిట్లు గొలిపే
(నా) మినీ కవిత

వంచన

శతాబ్దంన్నర తెల్లవారు
అర్థశతాబ్దికిపైగా నల్లవారు
లాలించి పాలించితే
నాకిప్పుడు
రెండు శతాబ్దాలు
నా ఇంట ఇప్పుడు
శతకోటి దారిద్ర్యాలు

రాత–శిల్పా జగదీష్
సెల్: 9290827384
గీత–వర్షస్వి

కిన్నెర ఆర్ట్ థియేటర్స్

కిన్నెర, ద్వానా కుటీరం, నేటినిజం దినపత్రిక
సంయుక్త ఆధ్వర్యంలో
ప్రముఖ కవి, రచయిత, విమర్శకుడు కీ॥శే॥ డా॥ ద్వా.నా.శాస్త్రి సంస్మరణ సభ సందర్భంగా

"నాన్న"
అంశంపై కవితల పోటీ

ప్రథమ బహుమతి రూ.5,000/– నగదు, ప్రశంసా పత్రము,
ద్వితీయ బహుమతి రూ.3,000/– నగదు ప్రశంసా పత్రం
తృతీయ బహుమతి రూ.1,000/– నగదు ప్రశంసా పత్రము,
ప్రోత్సాహక బహుమతులు 5: ఒక్కొక్కరికి రూ.500/–లు

రెండక్షరాల పదం, రెండు సెకండ్ల పిలుపు వర్ణించలేనంత ప్రేమ జన్మంతా సరిపడా నమ్మకం "నాన్న"
కుటుంబానికి మకుటం లేని మహారాజుగా నిలబడి జీవితాన్నంతా ధారపోసి ఏమీ ఆశించని రూపం "నాన్న"
ఇంతకంటే ఏం చెప్పగలం? ఇంతకంటే ఏం రాయగలం? అనుకుంటున్నారా... ఎంతో రాయవచ్చు.. త్యాగమనే పదంలో ఇరుక్కుని ఎవరికీ కనబడని పాత్ర "నాన్న"
ఇరవైఐదు వాక్యాలకు మించకుండా "నాన్న" పై మీకున్న అనురాగానికి అక్షర పట్టాభిషేకం చేయండి.

కవితలను 12-02-2021 లోగా పంపించండి..
(ఈ పోటీకి 50 సం॥లలోపు వారు మాత్రమే అర్హులు)

కవితలు పంపవలసిన చిరునామా:
నేటినిజం దినపత్రిక, ఎస్.ఆర్.టి–74, జవహర్ నగర్, హైదరాబాద్–20

నేటినిజం
సాహితీ కిరణాలు
E-mail : netinijam93@gmail.com
website: www.netinijam.com
గురువారం 11-2-2021 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 హైదరాబాద్ 3

నమ్మలేని నిజాలు

కొత్త బడ్జెట్టు
నిర్మలానంద నభం
వెల్గు చీకట్లు.

వింతలో బాధ
నాల్గు కాళ్లమనిషి
సైకిల్ కావాలి

ఉక్కు ఉద్యమం
మళ్లి ఉరుముతుంది
తీరం దాటేనా!

టమాట ఉల్లి
పెరిగేవి తగ్గేవి
మారదా లొల్లి.

వందకు వంద
జోరూటు రూటే వేరు
సార్థక నామం.

- రేడియమ్
సెల్: 9291527757

శ్రీనిజాలు

మాట్లాడేది కట్టండి
మీరే నా సిబ్బందా ?
ఇక పదేండ్లు నే సి.ఎం. ని !
ఏమైనా ఇబ్బందా ?

రాజీనామా చేస్తా
పదవి నాకు గడ్డిపోస !
దుక్కి లాగ ఉన్నకదా
వాగకండి ఇక పిసపిస !

- కందుకూరి శ్రీరాములు
సెల్:9440119245

మాతృ అనే పదానికి ప్రత్యామ్నాయం లేదు

- రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి - వేడుకగా పుస్తకావిష్కరణలు, అంకితోత్సవాలు - ప్రముఖ కవులకు సన్మానం



గ్రంథాల ఆవిష్కరణలో రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి మరియు అతిథులు.

మాతృభాష, మాతృదేశం, మాతృభూమి అనే పదాలకు ప్రత్యామ్నాయం లేదని, వీటికి మరో సృష్టి లేదని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రమీల శక్తి పీఠం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని పద్మారావునగర్ లో గల శ్రీ శివానందాశ్రమంలో ఫిబ్రవరి 8 న జరిగిన ఆచార్య మసన చెన్నప్ప రచించిన "మాతృగీత, శ్రీరామకథాగేయం", డాక్టర్ బేబీ రమణి పరిశోధన గ్రంథం "రామాయణంలో రామరాజ్యం - ధర్మస్వామ్యం" గ్రంథాల ఆవిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన తల్లికి మరో ప్రత్యామ్నాయం లేదని, అట్లే మన ఆహారానికి కూడా ప్రత్యామ్నాయం లేదని చెప్పారు. అలాగే భగవద్గీతకు సాటిరానిది మరేది ప్రపంచంలో లేదన్నారు. అలాంటి భగవద్గీతను వేదాలతో సమన్వయపరుస్తూ ఆచార్య మసన చెన్నప్ప మాతృగీతను రచించడం గొప్ప విశేషమన్నారు. వేదాలలో మంచి పట్టు సాధించిన చెన్నప్ప ఆ కోణంలోనే అనేక రచనలు చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. సభాధ్యక్షులు, అఖిల భారతీయ సాహిత్య పరిషత్ జాతీయ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ ఆచార్య మసన చెన్నప్ప గీతాసారాన్ని మాతృగీత లో ఆవిష్కరించగా, రామాయణాన్ని శ్రీరామకథాగేయం లో అందించారన్నారు. పుస్తకం మన మనస్సులను చల్ల బరుస్తుందని, జీవితానికి మార్గదర్శనం చేస్తుందన్నారు. సృష్టిలో ఎవరి పనిని వారు చేసుకుంటూ పోతున్నారని భూమి పంటనిస్తుందని, ఆకాశం వర్షాన్నిస్తుందని, సూర్యచంద్రులు నిరంతరం వెలుతురునిస్తుందని అన్నారు. అలాగే రచయితలు కూడా సమాజానికి ఉపయోగపడే రచనలు చేస్తున్నారని, వారిలో చెన్నప్ప ఒకరని కీర్తించారు. నేటినిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు మాట్లాడుతూ ఆచార్య మసన చెన్నప్ప రచనలు అందరికీ అర్థమయ్యే రీతిలో సులువుగా ఉంటాయన్నారు. మనిషి జీవిత పరమార్థాన్ని శ్రీరామకథాగేయంలో చక్కగా ఆవిష్కరించారన్నారు. ఆధ్యాత్మిక రచనలతో పాటు ప్రవచనాలు చేస్తున్న ఆచార్య మసన చెన్నప్పను అభినందించారు.

పుస్తకాలు అజ్ఞానాంధకారాన్ని తొలగించే విజ్ఞాన భాండాగారాలని పేర్కొన్నారు. విజ్ఞానాన్ని పంచే జ్ఞానదీపాలని చెప్పారు. చెన్నప్ప రచనలతో పాటు ప్రవచనాలు చేయడం గొప్ప విశేషమన్నారు. ప్రముఖ సాహిత్యవేత్త పాలకుర్తి రామమూర్తి మాట్లాడుతూ ఆచార్య చెన్నప్ప నిరంతరం రచనలు చేస్తూ సమాజాన్ని చైతన్యవంతం చేస్తున్నారని, తన పుస్తకాలను కూడా యోగ్యులైనవారికే అంకితం చేయడం గొప్ప విషయమన్నారు. ఒక పుస్తకాన్ని రచించడం దానిని యోగ్యులైనవారికి అంకితం చేయడమనేది తెలుగు సాహిత్యంలో ప్రాచీనకాలం నుంచి వస్తున్న సంప్రదాయమన్నారు. తాము రచించిన పుస్తకాలను ఎవరికంటే వారికి అంకితం చేయకూడదని అర్హత కలిగిన వారికే అంకితం చేయడం వల్ల దాని గౌరవం పెరుగుతుందన్నారు. చెన్నప్ప తన పుస్తకాలను ఎప్పుడూ కావ్యాలను గౌరవించే వారికే అంకితం చేస్తున్నాడని కితాబిచ్చారు. తెలంగాణ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.నరసింహరావు మాట్లాడుతూ నిత్యం వేదాధ్యయనంలో తలమునకలయ్యే మసన చెన్నప్ప ప్రవచనాలను వింటుంటే ఇంకా వినాలనిపిస్తుందన్నారు. ప్రతిరోజూ వారు బోధించే ప్రవచనాలను అందరూ వినాలన్నారు. ముంబైకి చెందిన స్వామి వివేకానంద ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ బోగ సహదేవ్ మాట్లాడుతూ తమ గురుదేవులు ఆచార్య మసన చెన్నప్ప రచనలు చాలా సరళంగా ఉండి అందరినీ చదివింపజేస్తాయన్నారు. సహస్ర పద్యకవి డాక్టర్ రాధాశ్రీ వేదికపై ఉన్న అతిథులను సంబోదిస్తూ పలు పద్యాలను ఆశువుగా చెప్పి సభికులను మెప్పించారు. పద్యంలోనే ఆయన ఉపన్యసించడం విశేషం. ప్రముఖ వైద్యులు డాక్టర్ కస్తూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఆచార్య మసన చెన్నప్ప వేదాలలోని సారాన్నంతా జుర్రుకుని సమాజానికి అందిస్తున్నాడన్నారు. ఈ కార్యక్రమ సంయోజకులుగా పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ వ్యవహరించారు.

ఘనంగా అంకితోత్సవాలు

ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి ఆవిష్కరించిన ఆచార్య మసన చెన్నప్ప రచించిన "మాతృగీత" శతకాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖామంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి, నేటినిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు ఆవిష్కరించిన "శ్రీరామకథాగేయం" శతకాన్ని ప్రముఖ కవి యెల్లి సుదర్శన్‌కు తన కావ్యాలను అంకితం చేశారు. పి. నరసింహాచారావు ఆవిష్కరించిన డాక్టర్ బేబి రమణి రచించిన పరిశోధన గ్రంథం "రామాయణంలో రామరాజ్యం - ధర్మస్వామ్యం" గ్రంథాన్ని ఆచార్య మసన చెన్నప్పకు అంకితం చేశారు.

ప్రముఖ కవులకు సన్మానం

తెలుగు సాహిత్యంలో రచనలు చేస్తున్న ప్రముఖ కవులకు ఆచార్య మసన చెన్నప్ప ఘనంగా సన్మానించారు. తెలుగు, సంస్కృత భాషల్లో విశేష రచనలు చేసిన డాక్టర్ చక్రాల లక్ష్మీకాంతరావు, ప్రముఖ కవులు పాలకుర్తి రామమూర్తి, కావ్యసుధలకు నగదు, శాలువాలతో సన్మానించారు.

పుస్తక సమీక్ష

హృదయాన్ని కదిలించే కథలు

"కథ అనేది కెరటం దిగవిడిచన చారగా ఉంటే చాలదు. కెరటంలా కనబడాలి. ఆ కెరటం వెనుక హోరు వినబడాలి" అన్నారు బుచ్చిబాబు. దేవేంద్ర రాసిన కథలు అస్తిత్వ ఉద్యమాల హోరును వినిపిస్తాయి. ప్రపంచీకరణ, దళితవాదం, స్త్రీవాదం, బహుజనవాదం, ప్రాంతీయ అస్తిత్వచైతన్యాల గత వర్తమానకాలాలకు వారధిగా, అనేక జీవన సంఘర్షణలకు వేదికగా ఈ కథలు కనిపిస్తాయి. తెలంగాణ ప్రజల జీవితం ప్రస్తుతం ఎలా ఉందో ఈ కథలు వివరిస్తాయి. సాదాసీదాగా సరళంగా సాగే ఈ కథలు ఆసక్తిగా చదివిస్తాయి. కన్నీరుపెట్టిస్తాయి. సామాజిక చరిత్రను కథల్లో నిక్షిప్తం చేసిన ఈ కథలు తెలుగు కథాసాహిత్యంలో ఒక చేర్పు.

దేవేంద్ర తొలికథల సంపుటి యిది. దేవేంద్ర తెలుగు సాహిత్యంలో ఎం.ఏ చేసి, పి.హెచ్.డి చేసి అతిథి లెక్చరర్‌గా పనిచేస్తున్న కష్టజీవి. వీరిభర్త డా.నరసింహాచారి జ్యోతిష్యంలో పి.హెచ్.డి చేశారు, వీరిద్దరు బతుకుబండిని లాగుతూనే పరస్పర సహకారంతో చదువుకుంటూ సంపాదిస్తూ ఉన్నత విలువలవైపుగా పయనించారు.

వీరు పుట్టిపెరిగిన ప్రాంతం దుబ్బాక. ముఖ్యమంత్రి కేసీఆర్ చదువుకున్న బడిలోచదువుకున్నామన్న స్ఫూర్తి. అందుకే కథల్లో స్థానికతను తెలియజేసే దుబ్బాక, సిద్ధిపేట, మిరిదొడ్డి. కొత్తపల్లి, కామారెడ్డి ఊర్లపేర్లు కథాస్థలాలుగా దర్శనమిస్తాయి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ఎదుగుతున్న తొలితరం కథలు ఇవి. దేవేంద్ర, సిదానకవి నీరజ, అన్నందాసు జ్యోతి వీరందరు ఉన్నత విద్యావంతులు, తెలంగాణ కథాసాహిత్యంలో పరిశోధన చేస్తూ, కథకులుగా ఎదుగుతున్నారు. నూతనతరాల సాహిత్యం జీవనదిలా ప్రవహిస్తూ ఉంది.



మలిదశ తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమం సుదీర్ఘంగా సాగింది. 1995-96లో ఆలోచనపరులు, చైతన్య శీలురు చిన్నరాష్ట్రాల ఏర్పాటు పేరిట సదస్సులు, సమావేశాలు నిర్వహించారు. నాటి ప్రధానమంత్రి దేవేగౌడ చిన్నరాష్ట్రాలకు తాము అనుకూలం అని ప్రకటించడంతో తెలంగాణవాదులకు నైతిక మద్దతు లభించింది. 2001లో తెలంగాణ రాష్ట్రసమితి ఏర్పడి బలమైన వ్యూహాలతో ముందుకు నడిచింది. సమస్త భావజాల శక్తులన్ని ఒక్కటయ్యాయి. సాహిత్య సాంస్కృతిక రంగాలలో కూడా ఈ రసాయనిక సమ్మేళనం జరుగుతూ వచ్చింది. ఆత్మగౌరవ పోరాటంలో భాగంగా భాష, సంస్కృతి ఉనికిని చాటుకున్నాయి. ఆ ఉద్వేగభరిత వాతావరణంలోంచి ఎంతో మంది యువకవులు, రచయితలు తయారయ్యారు. ఈ కొత్తతరానికి మారోజు దేవేంద్ర ఒక ప్రతీక. అట్లాంటి చారిత్రక ఉద్యమ సందర్భాన్ని రికార్డు చేసిన కథ "గురితప్పొద్దు". ఉత్తమపురుషలో సాగుతూ ఆర్ట్స్‌కాలేజి వేదికగా రచయిత్రి అంతరంగాన్ని ఆవిష్కరిస్తుంది. రాష్ట్రం ఏర్పడ్డాక ఇట్లాంటి కథలు రాయడం అవసరమా! అంటే పోరాట స్వరూపాన్ని కథలుగా రాయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

"అడుగులు" కథలో చదువుకోవాలనే ఒక మహిళ మొక్కవోని సంకల్పంతో ఎంత కష్టాన్నానయిన భరించడానికి సిద్ధపడుతుంది. పదవతరగతిలో పెళ్ళయింది. పై చదువులు చదివిస్తానంటేనే పెళ్లికి ఒప్పుకుంది. ఇంటర్‌మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యే నాటికి నిండుపొద్దులు. పరీక్షరాస్తుంటే విపరీతమైన నొప్పులు. పంటిబిగువున బాధను బిగపట్టి పాసయ్యేవరకు పరీక్షరాయాలని, చివరకు గంటముందుగానే ఆన్సర్ పేపర్ ఇచ్చేసి వెళ్తే రెండు గంటల్లో నార్మల్ డెలివరి! ఈ పరిస్థితి ఒకటి ఉంటుందని మగవారికి ఊహించడం సాధ్యమా? 'వసుధ' కథలో ఉద్యోగం చేసే మహిళ ఏడోనెల కడుపుతో కాలేజీకి వెళ్ళి పిల్లలకు పాఠాలు చెప్పడం, తోటిస్టాఫ్ చూసేచూపులు తట్టుకోవడం ఎంత నరకయాతన. ప్రకృతి మహిళలకు ప్రత్యేకించిన ధర్మాలను నిర్దేశించింది. స్త్రీవాదం స్త్రీల సమస్యలను వస్తువులుగా స్వీకరించి ధైర్యంగా వారి అనుభూతులను చెప్పే సాహిత్య దృక్పథాన్నిచ్చింది. అంతకుముందు స్త్రీ నోరు విప్పడమే తప్పు. సంఘసంస్కరణ ఉద్యమాల చైతన్యం నుండి స్త్రీలు ఒక్కొక్క మెట్టుఎదుగుతూ తమదైన ఉనికిని చాటుకుంటున్నారు. "నిర్భయ నుండి దిశవరకు" కథ సమకాలీన సమాజాన్ని చిత్రించింది. ఈ అత్యాధునిక యుగంలో అమ్మాయిలపై అత్యాచారాలు పెరుగుతూనే ఉన్నాయి. టెక్నాలజీ, ఇంటర్‌నెట్ వాడకం, ప్రసారమాధ్యమాలు అందుబాటులోకి వచ్చాక మారిన జీవనవిధానం మానవత్వాన్ని నశింపజేస్తుంది. ముఖ్యంగా యువత పక్కదారి పడుతుంది. ఎన్నిచట్టాలుచేసినా, ప్రభుత్వాలు ప్రత్యేక పోలీసు సిబ్బందిని నియమించిన మొన్నటి నిర్భయ, నిన్నటి దిశలు మృగాల్ల కాముకత్వానికి బలవుతూనే ఉన్నారు. ఇది సమాజానికి మంచి పరిణామంకాదు. ఎక్కడ లోపం జరుగుతుందో ఆలోచించాలి.

కొత్తపల్లి, సుదర్శనచక్రం, వెండిగిన్నె కథలు బీసీల యదార్థగాథలను చిత్రించాయి. బీసీ కులాల పట్టిక చాల విస్తృతమైంది. అందుకే బీసీవాదం ఒక సముద్రం. బీసీలు ప్రధానంగా చేతివృత్తులు, కులవృత్తులు, సేవావృత్తులు చేస్తూ శతాబ్దాలుగా సమాజంలో చరిత్రలో కీలకపాత్ర పోషిస్తున్న సమాజనిర్మాతలు. కాని మారిన గమనంలో వృత్తుల ఆదరణ తగ్గుతూ వచ్చింది. ప్రపంచీకరణ పర్యవసానాలు వృత్తులమీద కూడా ప్రభావాన్ని చూపించాయి. 'సుదర్శనం' కథలో సామిల్ నడిపిస్తున్న వృత్తికారుడిపై అటవిచట్టాలు ఎట్లాంటి ప్రభావాన్ని చూపాయో, ఎట్లాంటి ఒడిదుడుకులను ఎదుర్కొవలసి వస్తుందో ఆర్ద్రంగా చెప్పింది దేవేంద్ర. కొత్తపల్లి కథలో ప్రపంచీకరణ ఫలాలను అందుకున్న వృత్తికారుడి కొడుకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరి తనభవిష్యత్తులో వెలుగు రేఖలను ప్రసరింపజేస్తాడు. 'వెండిగిన్నె' కథలో కార్పోరేట్ శక్తుల్లోకి వెళ్ళిన బంగారు ఆభరణాలవృత్తి తరతరాలుగా నమ్ముకున్న వృత్తిదారులకు బతుకుదెరువును ఇవ్వలేకపోయింది. కుటుంబంలో తాతల, తండ్రుల తరం బంగారం పనిచేస్తూ సామాజిక హోదాలో బ్రతికితే, కొడుకుతరంలో వలస అనివార్యమౌతుంది. ఈ మూడు కథలు కూడా విశ్వకర్మల వృత్తుల జీవితాలను విశ్లేషించి చూపాయి. కొత్తపల్లి, వెండిగిన్నె, సంకల్పం కథల్లో తల్లి పడిన ఆవేదనను చదువుతుంటే నా తల్లి బాధలు గుర్తుకువచ్చాయి.

'సంకల్పం' కథలో దళిత నేపథ్యానికి చెందిన 'నాగరాజు' నగరాన్ని ఆశ్రయించి ఆర్థికంగా, సామాజికంగా ఎదుగుతాడు. తన జీవితాన్ని గెలవడమే కాకుండా తన కులపువారి అభివృద్ధిని కోరుకోవడం, అందుకోసం తను చెయ్యవలసిన కార్యక్రమాలను దిశానిర్దేశం చేసుకోవడం అస్తిత్వమూలాల సమిష్టి బాధ్యతను తెలియజేస్తున్నాయి.

'నారుమడి' కథ గ్రామీణ వాతావరణంలో నడిచినకథ. మట్టి పరిమళాలను వెదజల్లుతూ రైతేరాజు అన్న నానుడికి నిదర్శనంగా కనిపిస్తుంది. 'కాన్గిరిబడి' కథ డెబ్బైయవదశకంలో గ్రామాల్లో చిన్నపిల్లల బడి ఎట్లా ఉండేదో అద్దంలో పెట్టి చూపిస్తుంది. కథ వర్తమాన కాలం నుండి వాట్సప్ కథనపద్ధతిని ఉపయోగిస్తూ గతంలోకి వెళ్తుంది.

కరోనావైరస్ వచ్చి ప్రపంచమంత ఒక్కసారిగా స్థంభించిపోయింది. 'లాక్‌డౌన్' పర్వాలు అనివార్యమయ్యాయి. దీనితో సమాజంలో ఊహించని పరిణామాలు ఎదుర్కొవలసి వస్తుంది. ఈ నేపథ్యంలో వలసకూలీల బతుకులు రోడ్డున పడ్డాయి. లాక్‌డౌన్ కారణంగా రైళ్ళు లేకపోవడంతో నడకే వారి గమ్యాలను చేర్చే జీవశక్తి అయ్యింది. ఆదేశ్‌రవి వలసకూలీల పాట ప్రతిఒక్కరి హృదయాన్ని కదిలించింది. అంతే హృద్యంగా దేవేంద్ర రాసిన 'రంగయ్య' కథ వలసకార్మికుడి జీవనపోరాటాన్ని చిత్రించింది.

దేవేంద్ర రాసిన కథల్లో వైవిధ్యభరితమైన వస్తువు, కథనంలో విలక్షణత, పాత్రలకు తగిన తెలంగాణ మాండలిక భాష, నుడికారపు సొంపులు, సందర్భానుసారంగా ప్రకృతి చిత్రణ, పాత్రల మనస్తత్వాలను పాఠకులకు అర్థమయ్యేలా చెప్పడం ద్వారా దేవేంద్ర రాసిన తొలికథల సంపుటి సమగ్రమైన వస్తు, శిల్ప అవగాహనతో పరిపూర్ణతను సంతరించుకుంది. జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కోవడానికి దేవేంద్ర బలమైన అడుగులు వేసినట్లుగానే కథాసాహిత్యంలో నడకను కొనసాగించాలని కోరుకుంటూ రచయిత్రి దేవేంద్రకు హృదయపూర్వక శుభాశీస్సులు.

ప్రతులకు: విశాల సాహిత్య అకాడమీ
2-2-186/53/5, రామక్రిష్ణనగర్
బాగ్‌అంబర్‌పేట్,
హైదరాబాద్-500 013.
సెల్: 08331966987

- బి.ఎస్.రాములు
సామాజిక తత్వవేత్త
తొలి వైస్ఛాన్స్, టీసీ కమిషన్, తెలంగాణ రాష్ట్రం
సెల్: 8331966987

భీవండిలో "గెలుపు మనదే" పుస్తకావిష్కరణ...

మహారాష్ట్రలోని భీవండికి చెందిన ప్రముఖ కవి, రచయిత ఈరబత్తిని రవి సంపాదకత్వంలో వెలువడిన 'గెలుపు మనదే" కవితా సంపుటిని భీవండీ కార్పోరేషన్ మేయర్ ప్రతిభా విలాస్ పాటిల్ ఆవిష్కరించారు. భీవండీ మేయర్ రత్నదీప్ నివాసంలో శుక్రవారం ఉదయం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మేయర్ ప్రతిభా విలాస్ పాటిల్ చేతుల మీదుగా ఈ కవితా సంపుటి ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కవి ఈరబత్తిని రవి తెలుగు పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయునిగా విద్యాబోధన చేస్తూ మాతృభాష సాహిత్యానికి సేవలందించడం చాలా ప్రశంసనీయమ న్నారు. కార్యక్రమ అధ్యక్షులు నగర మాజీ మేయర్ స్థానిక నాయకుడు విలాస్ పాటిల్ మాట్లాడుతూ మిత్రుడు ఈరబత్తిని కవి ఇంకా అనేక రచనలు చేయాలని అభినందనలు తెలిపారు. అలాగే స్థానిక విద్యార్థులలో కూడా కవితా రచనను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ టవిలాస్ పాటిల్ కవి రచయిత ఈరబత్తిని రవిని శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం 'గెలుపు మనదే' కవితా సంపుటిని తాను ఏర్పాటు చేసిన సాహిత్య సహకార సంస్థ సౌజన్యంతో ఐఎస్‌బిఎన్ బార్ కోడ్‌తో ప్రచురించానని కవి రచయిత ఈరబత్తిని రవి తెలిపారు. ఈ కవితా సంపుటిలో మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సుమారు 87 మంది కవులు వివిధ అంశాలపై రచించిన ఉత్తమ కవితలున్నాయన్నారు. కవితా సంపుటి ముందుమాటను ప్రముఖులు నేటినిజం దినపత్రిక సంపాదకులు బైస దేవదాసు అందించారని చెప్పారు. కార్యక్రమానికి మోటివేషనల్ స్పీకర్ ఇంజనీయర్ సాయిష్ ఈరబత్తిని వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో మేయర్ ప్రతిభా పాటిల్, మాజీ మేయర్ విలాస్ పాటిల్, సమాజ సేవకులు ప్రధ్యోత్ మానే, ప్రధానోపాధ్యాయులు సామల బాలకిషన్, కైరంకొండ సురేష్, రాజారాం సిరిమల్ల, కముటం రమేష్, సాయిష్ ఈరబత్తిని, సంస్థ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

"గెలుపు మనదే" పుస్తకావిష్కరణలో అతిథులు.

అమ్మ తప్పిపోయింది

నా చిన్నప్పుడు మాఅమ్మ
నట్టింట్లో పార్వతీదేవిలా తిరుగుతుండేది.

ఎప్పుడూ అందరినీ
అన్నపూర్ణగా ఆదరించేది
కూనిరాగాలుతీస్తూ
వంటిల్లంతా విస్తరిస్తుండేది.

పండగలన్నీ
అమ్మ కనుసన్నల్లో పరిమళాలు వెదజల్లేవి.

అప్పుడెప్పుడో
అక్కకి పెళ్ళయి వెళ్ళిపోతుంటే
కన్నీటి ఉప్పెనగా ఎగిసిపడింది.

మరువలేని పీడకలలా
అర్థాంతరంగా కన్నుమూసిన చెల్లికోసం
బడబాగ్ని దాచుకొన్న సముద్రమయింది.

తుఫానురాత్రుల్లో
ఊరందరికీ తల్లయింది.

మా ఊరెళ్ళటానికి
నా కాళ్ళకి ఇగరని లేపనమయ్యింది.

మొన్నమొన్న తమ్ముడి పెళ్ళిలో
కోటికలల ఇంద్రధనుస్సయింది.

నిన్నటికి నిన్న
నా మెడలో బంగారుపతకాన్నేసి
మురిసిపోయిన ఆనందాశ్రువయ్యింది.

నమ్మలేని నిజంలా
ఒంటరిగా వదిలేసిన నాన్న జ్ఞాపకాలతో
చితిజ్వాలగా రగులుతుండేది

ఇప్పటి వైకుంఠపాళి నీడపీడనలో
కన్నపేగులకే కంటినలుసయ్యాననుకందేమో.

గుండెగుడిలో దేవత మాయమయింది
అమ్మ ఎక్కడో తప్పిపోయింది.

ఏ వృద్ధాశ్రమం ఒళ్ళో తలదాచుకుందో
ఎప్పటికయినా ఎవరయినా
వెతికిపెడతారా..
నాలో దీపానికి ఊపిరి పోస్తారా!!!

-డా.సి.భవానీదేవి
9866847000

నాన్న! బడికి పోతా!

పిల్లలను తీసుకొని గంగపట్నం చేరుకుంది! ఎన్నో నెలలుగా ఆలోచించి, ఆలోచించి ఈ నిర్ణయం తీసుకుంది! తానుంటున్న ఊరిలో తన పనికి సరిపడా డబ్బులు రావటం లేదని తెలిసిన గంగ బంధువులంతా అక్కడే ఉన్నారనే ధైర్యంతో ఇంతకాలం జనగామ విడిచిపెట్టలేదు. గంగ ఆ ఊర్లో నాలుగు ఇళ్లల్లో పాచీ పనిచేస్తూ పిల్లలను పోషిస్తుంది! గంగ భర్త ఆ ఊర్లో ఉన్న కార్ల మెకానిక్ షాపులో హెల్పర్‌గా పనిచేస్తున్నాడు. పని సరిగ్గా చేయకపోవడం, సాయంకాలం అయితే చాలు కేరాఫ్ అడ్రస్ కల్లు కాంపౌండ్ కావడం, అర్ధరాత్రి వరకు గొంతు నిండా కల్లు సారా తాగి, తూలుకుంటూ ఇంటికి రావడం, పెళ్ళాంతో గొడవ పడడం, నోటికొచ్చినట్లు బూతులు ఆడడం, నిద్దట్లో ఉన్నపిల్లలు తండ్రి అరుపులు విని లేవడం, పెద్ద పిల్లోడు నాన్న ఏంటి ఈ గొడవ! అని అడిగితే వాడ్ని చావబాదడం, తల్లి అడ్డుపడుతూ పోరా! పండూ! పడుకో! రేపు స్కూల్ ఉంది అని తల్లి వాడ్ని సముదాయించడం, ఇది షరా మామూలే ఆ ఇంట్లో! పెద్దోడు పండుకి నాన్న తాగి వచ్చి తల్లిని కొట్టడం బాధగా అనిపించిన వాడు ఏమీ చేయలేని స్థితిలో మౌనంగా ఏడ్చేవాడు! పండు జనగామ ప్రభుత్వ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్నాడు. పండు అసలు పేరు నవీన్. కానీ అందరూ పండు అని పిల్చేవారు. అమ్మ ఎంత కష్టపడుతుందో చిన్నోడు అయిన పండు అర్థం చేసుకుంటాడు. ఏనాడు గంగ ఇద్దరు పిల్లలు అమ్మా ఆకలి అని అడగలేదు. పాపం గంగే పనికి వెళ్ళి వచ్చేటప్పుడు అమ్మగారు ఇచ్చిన ఇద్దరు పిల్లలు అమ్మా ఆకలి అని అడగలేదు. పాపం గంగే పనికి వెళ్ళి వచ్చేటప్పుడు అమ్మగారు ఇచ్చిన రాత్రి మిగిలిన అన్నం, కూరలను తీసుకొని చాలా జాగ్రత్తగా తెచ్చి పండు నువ్వు చెల్లి ఈ అన్నం తిని స్కూల్‌కి వెళ్ళండి! మీరు సాయంకాలం స్కూల్ నుంచి వచ్చేసరికి వంట చేసి ఉంచుతానని ప్రేమగా పిల్లలను బుజ్జగించి స్కూల్‌కి తీసుకొని వెళ్ళి వాళ్ళను దింపి ఇంటికి వచ్చేది గంగ! గంగకు పిల్లలంటే ప్రాణం! పిల్లలు బాగా చదువుకోవాలనే ఆశతోనే ఎంత కష్టాన్ని అయిన భరిస్తుంది! తన భర్తలో ఎటువంటి మార్పు ఈనాటికి కూడా కనిపించటం లేదు! బిడ్డని తీసుకొని పనిలో పెడతాను. వాడు కాస్తా సంపాదిస్తాడు అని పదే పదే పండు విషయంలో భర్త రంగడు గంగతో గొడవ పడడం తట్టుకోలేక గంగ బిడ్డలను తీసుకొని పట్నం వచ్చేసింది! రోజు తాగి రావడం, వాడ్ని చదువు చదువు అంటావు! వాడు చదివి ఏ దేశాన్ని ఉద్ధరించాలే! నోరు మూసుకొని నేను చెప్పినట్లు చేయి. వాడు నా కొడుకే! అంటూ, తాగి వచ్చిన ప్రతిసారి ఇల్లు ఎగిరిపోయేలా గొడవ చేస్తూంటే గంగ మౌనంగానే ఊరుకుంది! బిడ్డల విషయంలో గంగ సహనాన్ని ప్రదర్శిస్తుంది! పిల్లలను స్కూల్‌కి సాగనంపి వస్తూ తన జీవితం ఇలాఅయిపోవడానికి గల కారణాలను తల్చుకుంటూ, తనలో తానూ ఓ వెర్రి నవ్వు నవ్వుకుంటూ ఇంటికి చేరి తన పనిలో తాను మునిగిపోయింది గంగ. లలితానగర్‌లో ఓ గది అద్దెకు తీసుకుంది, అక్కడికి వచ్చినప్పటి నుంచి గంగకు కాస్తా ఊరట అని అనిపించింది. నాలుగైదు ఇళ్ళల్లో పనికి కుదిరింది. ఎవరు ఏ పని చెప్పిన గంగ ఆ పనిని చేసేది. గంగ పట్ల ఆ ఇంటివాళ్ళు మంచి అభిప్రాయంతో ఉండేవాళ్ళు! రోజులు గడుస్తూనే ఉన్నాయి. పిల్లాడు పండు ఆ వీధి దగ్గరలోనే ఉన్న వివేకానంద ప్రభుత్వ పాఠశాలో 7వ తరగతి చదువుతున్నాడు. సాయంకాలం పూట తన స్కూల్ స్నేహితులతో కలిసి క్రికెట్ ఆడడడం మొదలుపెట్టాడు. పండుకి చిన్నప్పటి నుంచి క్రికెట్ అంటే చాలా ఇష్టం! జనగామలో ఉన్నప్పుడు కూడా స్కూల్ డే సందర్భంగా పండు రన్నింగ్, కబడ్డీ, ఎస్సే రైటింగ్స్‌లో ప్రైజులు తెచ్చుకున్నాడు. గంగ కూడా తన కొడుకు సాధిస్తున్న ప్రగతికి సంతోషిస్తూ కొడుకును దగ్గరకు తీసుకొని గుండెలకు హత్తుకొని ఇలాగే బాగా చదువుకొని పైకి రావాలి రా! నీవు బ్రతకాలి నాన్న! నీ చెల్లిని తరపున క్రికెట్ ఆడడానికి సెలెక్ట్ చేశారు. ఇంటికొచ్చి అమ్మతో ఈ విషయం చెప్పాడు పండు. మన దగ్గర డబ్బులు లేవురా! వాళ్ళు డబ్బు అడిగితే ఎలా అని అడిగింది గంగ. నాన్నా పండూ, క్రికెట్‌తో పాటు చదువు కూడా బాగా చదవాలి అంది. అమ్మా అలాగే నీ మాటను జవదాట ను అంటూ పండు అమ్మకి ప్రామిస్ చేశాడు. క్రికెట్ మ్యాచ్‌కి నేను డబ్బు కట్టనక్కర్లేదు. వాళ్ళే తీసుకొని వెళ్తారని అన్నాడు. గంగ ఆ మాటలకు చాలా సంతోషించింది.

మొదటిసారిగా జ్యోతి స్కూల్ స్టేడియంలో పండు స్కూల్ విద్యార్థులు విన్నర్స్‌గా నిలిచారు. పండు 58 రన్స్ చేశాడు. నాలుగు వికెట్స్ తీశాడు. పండు ఆటని చూసి అందరూ మెచ్చుకున్నారు. పండు మీద ఆ స్కూల్ టీచర్స్ ప్రేమను వ్యక్తం చేశారు. పేదవాడైన బాగా చదువు తున్నందుకు హెడ్‌మాస్టర్ పండును పిలిచి, స్కాలర్‌షిప్ వచ్చేటట్లు ప్రభుత్వానికి సిఫారసు చేస్తానని చెప్పారు. అంతే కాదు కొంత డబ్బు ఇచ్చిమంచి బట్టలు, పుస్తకాలు కొనుక్కోమని అన్నారు. వద్దు మాస్టర్, అమ్మ ఒప్పుకోదు. అమ్మని అడిగి చెప్తానని మాస్టర్ మాటను చిన్నగా తిరస్కరించాడు. పండు అత్మాభిమానానికి, హెడ్‌మాస్టర్ చాలా అభినందించారు. పండు అండర్-14 టీంలో ఒకడిగా గుర్తింపు పొందాడు. ఈ విషయం తెలుసుకొని తన కొడుకుని చూసుకొని మురిసిపోయింది. అంతలోనే పిడుగులా గంగ భర్త రంగడు తాగి వచ్చి గంగతో రేపటి నుంచి నీ కొడుకు బడికిపోడు. స్కూల్‌కి వెళ్తానని మారాం చేస్తే కాళ్ళు చేతులు ఇరగ్గొట్టి చంపేస్తాను. జాగ్రత్త! విను! వాడిని మెకానిక్ షాపులో పనికి కుదుర్చాను. నాలుగు డబ్బులు సంపాదిస్తాడు. ఈ కాలంలో మనలాంటి వాళ్లంతా పని చేసుకొని బ్రతకాలే! చదువు చదువు అని మాట్లాడకూడదు. మర్చిపోయావా! మీ నాన్న కూడా నీవు 9వ తరగతి చదివిన తరువాత నిన్ను బలవంతంగా స్కూల్ మాన్పించి నాతో పెండ్లి చేశాడుగా, మర్చిపోయావా! యాది చేస్కో! అంటూ బెదిరించడం. ఈ మాటలు వింటూ బక్కచచ్చిపోయి గోడ దగ్గర నిలబడ్డ పండు నాన్నా బడికిపోతా! నన్ను చదువుకోనివ్వు అని అడిగితే, ఒక్క మాట ఎక్కువ మాట్లాడినా, ఎదురుగా నిలబడినా చంపుతా బిడ్డా అంటూ చీదరించుకుంటున్న తండ్రిని బేలగా చూస్తున్న కొడుకుని దగ్గరకు తీసుకొని నీవు ఏడ్వవద్దు బిడ్డా! నేనున్నానుగా! నీవు బాగా క్రికెట్ ఆడు! బాగా చదువుకో!ఈ రెండే ఆలోచించు! పోయి పడుకో! అంది గంగ. అమ్మ మాటలను శాంతించి పండు పడుకున్నాడు. మరుసటి రోజు గంగ స్కూల్‌కి బయలుదేరింది. హెడ్‌మాస్టర్‌తో మాట్లాడింది! సారు! నా బిడ్డకు ఓ దారి చూపించండి! బిడ్డ ఫీజులు కడతాను! నా బిడ్డని కాపాడండి అని ఏడ్చింది! అందుకు హెడ్‌మాస్టర్ పి.ఇ.టి. మాస్టార్ ప్రతాప్‌ని పిలిచి పండు విషయం చెప్పి పండును గురుకుల పాఠశాలలో అడ్మిషన్ ఇప్పించని కోరడం దానికి ప్రతాప్ సార్ అంగీకరించడం జరిగింది! ప్రతాప్ సార్‌కి పండు అంటే ఇష్టం. అందులోనూ సంవత్సరం మధ్యలో వేరే స్కూల్లో అడ్మిషన్స్ ఉండవు. అందువల్ల ప్రతాప్ సార్ గంగతో నీ బిడ్డను నా ఇంట్లో కొంతకాలం ఉంచమని అడగడంతో గంగ ప్రతాప్ సార్‌కి రెండు చేతులెత్తి దండం పెట్టి! దండాలయ్యా! నా బిడ్డని పంపిస్తాను అని చెప్పి వెళ్లిపోయింది. ప్రతాప్‌సార్ ఇంట్లో పండు ఇంగ్లీషు, కంప్యూటర్‌ను కూడా కొద్దిగా నేర్చుకుంటూ క్రికెట్ మెళకువలు గ్రహించాడు.

ఒకరోజు స్కూల్ తరఫున అండర్-14 టీంలో క్రికెట్ ఆడడానికి వెళ్ళిన పండు 80 పరుగులు, 5 వికెట్లు తీసి స్కూల్‌కు పేరు తీసుకొచ్చాడు. ఆ సాయంత్రం మ్యాచ్ అయిన వెంటనే షీల్డ్‌ను అందుకున్నాడు పండు. షీల్డ్ అందుకుంటున్నప్పుడు వాడికి కన్నీళ్లు ఆగలేదు. ప్రతాప్ సార్ ఏంటిది పండు అంటూంటే అమ్మతో పాటు ఈ షీల్డ్ మీకు చెందుతుంది సార్ అంటూ కాళ్లపై పడ్డాడు పండు. పండు వినయానికి, అమ్మపై గల ప్రేమకు ప్రతాప్ ఆశ్చర్యపడ్డాడు. పండుని గుండెలకు హత్తుకున్నాడు. మరుసటి రోజు పండు ఫోటో అన్ని పేపర్లో రావడం, గంగ పనిచేసే ఇంట్లోని వాళ్లు గంగా నీ కొడుకు నవీన్ ఫోటో పేపర్లో వచ్చిందని చూపిస్తుంటే, కొడుకు ఫోటో చూసి, సర్వస్వం మరిచిపోయి,తన బిడ్డ బంగారం, తన మాట నిలబెడుతున్నాడు. పేదల బిడ్డలు ఇలాగే ఎదగాలి అని, కళ్లల్లో పొంగి వస్తున్న ఆనందభాష్పాలను చీర కొంగుతో తుడుచుకుంది. గంగ పెదవులపై ఒక చిరునవ్వు తళుక్కున మెరిసింది.

– ఆచార్య ఎస్. శరత్‌జ్యోత్స్నారాణి
సెల్:9866592115

గంగ పనిచేసే ఇంట్లోని వాళ్లు గంగా నీ కొడుకు నవీన్ ఫోటో పేపర్లో వచ్చిందని చూపిస్తుంటే, కొడుకు ఫోటో చూసి, సర్వస్వం మరిచిపోయి,తన బిడ్డ బంగారం, తన మాట నిలబెడుతున్నాడు. పేదల బిడ్డలు ఇలాగే ఎదగాలి అని, కళ్లల్లో పొంగి వస్తున్న ఆనందభాష్పాలను చీర కొంగుతో తుడుచుకుంది. గంగ పెదవులపై ఒక చిరునవ్వు తళుక్కున మెరిసింది.

జాతకం

కరోనా జన్మ నక్షత్ర నామం
కోవిడ్ నామ నక్షత్రం
విశ్వవ్యాప్త రోగకారకం
ప్రపంచీకరణ పతనం
లోభం స్వలాభం స్వైర విహారం
ఐక్యతకు దూరం
అంటరానితనానికీ ఆహ్వానం
విజ్ఞానానికి మేధస్సుకి
విరామం లేని వైనం
మతాచారాలకు మూఢాచారాలకు
ఒంగనిది లొంగనిది
జన నాశనం దీని ఆయుష్షు
విపక్షత లేని దక్షత
కరోనా మ్యానిఫోస్టో

– సోమయాజుల సుబ్రహ్మణ్య శాస్త్రి
సెల్: 9346671524

ఎవడబ్బ సొత్తని ?

నింగి మాది
నేల మాది
వరంగా అబ్బిన
వనరులు మావి
వాటినే నమ్ముకొని
బ్రతుకుల్ని బుజాన వేసుకొని
ఆకలి రెక్కల్ని
చల్లార్చుకొంటున్న వాళ్ళం.

మా బ్రతుకుల్ని ప్రైవేటీకరణ చేస్తూ
ఉక్కుపై వాలిన డేగరెక్కల సవ్వడి
మా బ్రతుకుల మీద
క్రీనీడై కకావికలం చేస్తోంది.

ఎందరో ధీరుల త్యాగాలతో
తేజోవంతంగా ఉన్న పరిశ్రమల్ని
వంకలు పెట్టి
కుయుక్తుల చేష్టలతో
చెకుముకి మంటల్ని రాజేస్తోంది

ఉక్కు ఆంధ్రుల హక్కు
ప్రైవేటు పరంతో
కార్మికుల కడుపుగొట్టి
వారి కన్నీటికి కారకులవ్వకండి.

ఉక్కైనా,తుక్కైనా
ఆంధ్రుల త్యాగ పంట
రాబందులై
రాజ ముద్రను వేయకండి.

మానవత్వంతో
రాజనీతిని మరువకండి
ఇంతకీ విశాఖ ఉక్కు
ఎవడబ్బ సొత్తనీ...?

–మహబూబ్ బాషా చిల్లెం
9502000415

చాచిన చేతులకు...

కాలానికి దారులు పరుస్తూ ..
ధరణి చరిత్రకు పురుడు పోస్తున్నది..
తన గమనానికి కేంద్రక శక్తిగా నిల్చిన భాస్కరుని చుట్టూ
నమోవాకములతో భ్రమిస్తున్నది.
మేఘాలు దాహార్తులై సంద్రజలాన్ని ఊష్మమున తస్కరించి...
తిరిగి చినుకై జలార్థుల గొంతులను తడుముతుం.
మొక్కలు.. పోసిన నీటి చుక్కలను రెక్కలమాటున దాచి,
పోషకుల తృప్తి ఫలాల ప్రతిఫలమై తిరిగి వారి రుణాన్ని తీర్చుతున్నయి.
మనం ఉద్దీపించిన ప్రద్యోతము ఎన్నోజ్యోతులను దీపించి
మన జీవన గమనానికి వెలుగుల దారులను పరిచి
గమ్యసాధక సాధనమవుతున్నది.
పశువులు సైతం నువు విసిరిన పచ్చని గడ్డిపోచలను ఒడిసిపట్టి వడగట్టి,
స్వచ్ఛమైన పాలతో నిన్ను రోగగ్రస్త జీవనం నుంచి విముక్తున్ని చేస్తుంది.
ఈ సమాజ వజ్ర పలకలు వెదజల్లిన కాంతి పుంజములనుంచి,
ఎన్నో సౌకర్య సౌఖ్య హోదాల
పుష్పక పల్లకీలో ఊరేగుతున్నాడు మనిషి.
ఈ సమాజపు సాగులో మొలిచిన మొక్కకు కాసిన కాసిన్ని కాయలను ..
అన్నార్థుల ఆకలి పేగులకు అందేలా ఆ కొమ్మలను నేలకు ఒంచు
చాచిన ఆ చేతులకు నీలోని శక్తిని తిరిగి కొంతైనా పంచు
బీళ్ళలా తెరిచిన ఆ నోళ్ళకు ఆపన్న హస్తాన్ని అందించు
సమాజ స్వేదావిరులు సృజించిన సంపదల ఊట నీ గరిసెల్లోకి పారి చేరింది.
అంతా కాదు.. ఈ సమాజానికి కొంతైనా తిరిగి ఇచ్చి
ఆ పేదల పేగుల భగభగలను చల్లార్చు
దాచుకోకు సంపదను, దహించుకు పోతావు.
దాతృత్వ తత్వ చమురుతో దయనీయ ఒత్తులను వెలిగించు

జీవితం

ఈ ప్రపంచమే
ఒక నాటక రంగం
చీకటి వెలుగుల జీవితంలో
నేనూ ఒక నటుడిగా
నటిస్తున్నా,జీవిస్తున్నా
కష్టాలు సుఖాలు
రంగరించి తాగుతున్నా
కనిపించిన దారిలోని
ముళ్ళు తొలగిస్తూ
ముందుకు వెళుతున్నా
గమ్యం చేరాలనే
తపన నడిపిస్తే
అనుకోని అవాంతరమై
అంధకారం జడిపిస్తే
తుఫానులో సయితం
వెనకంజ వేయక
ధైర్యమే ఆయుధముగా
దైవమే రక్షకుడిగా
పయనమాపక,
ఎక్కడా ఆగక, నిరాశచెందక
ముందుకు పోతున్నా
జీవితం జీవించడానికే
ముందుకు పోవడానికే
అని, నమ్ముతూ
ముందుకు పోతున్నా
ముందుకే పోతున్నా

–కొప్పోలు యాదయ్య
7989742920

జీవితమనే భారీ రథ చక్రాల క్రింద

జీవితమనే భారీ రథ చక్రాల క్రింద
నిరంతరం నలిగే ఘర్మజల శ్రామికులం..!!
మన జీవితాల్లో మార్పు ఉండదు, ఉండబోదు
అవకాశాలు అరుదుగా వస్తుంటాయి... కానీ
వాటిని అందుకునేందుకు ఊతము దొరుకుటే కష్టం.. !!

ఎవరూ ఎత్తుకుతీసుకుపోయి కూర్చో పెట్టరు
ప్రతీ మెట్టూ నువ్వే ఎక్కాలి..
ప్రతీ చెమట చుక్కకూ సమాధానం చెప్పి తీరాలి.. !!

తూర్పు, పడమరల మధ్యన
సూర్య, చంద్రుల ప్రయాణాలు సాగుతూనే ఉంటాయి..
వెలుగు, చీకట్లు నేల రాలుతూనే ఉంటాయి..
అమాస, పున్నమిలు వస్తూ, పోతూనే ఉంటాయి..
కానీ నీలో,
నీ జీవితంలో అదే ఓటమి,
అదే నిస్సహాయత
పాదాలు భూమిలో కూరుకుపోతున్నట్లు,
బాహువులపై గోవర్ధనగిరి మోస్తున్నట్లు,
కదలకుండా ఒకేదగ్గర సంకెళ్ళేసి నిను బంధించినట్లు,
గుర్తుతెలియని వ్యక్తి ఎవరో నీపై పడి తొక్కుతున్నట్లు అనిపిస్తుంది
నీ ఊపిరే నీకు భారమై తోస్తుంది.. ఆ సమయంలో..!!

రక్తం సలసలా కాగుతోంది..
స్వరం ఒక్కసారిగా మూగబోతుంది..
కళ్ళలో ఎరుపు ఎకసెక్కాలాడుతుంది ..
విశృంఖల వీర విహారం చేసే
అమానుష, అమానవీయ రాక్షసత్వానికి లొంగి
సలాములు చేసే దశ నీలో వచ్చిందనిపిస్తుంది..

కానీ
లొంగిపోకు, వంగిపోకు,
ఎదురులా నిక్క నీల్గి ఎదుర్కో.. !

ఆకాశం కాని సముద్రం కాని అలసిపోయినట్లు కనిపించట్లేదు..
మరి నీలో ఎందుకీ అలసట .. !

జీవితం ఒకే రాట్నం చుట్టూ
దారప్పోగులా తిరుగుతూనే ఉంటుంది..
ప్రస్తుత సమయం నీది కాదు అంతే... !
నీ జీవితంలో వసంతం దానంతట అదే రాదు
ఉగాదుల్ని నీవే అర్జించుకోవాలి,
బ్రతుకు పోరాటాల్ని ఎదుర్కొని,
నీకు నీవే విజయాన్ని సాధించుకోవాలి..!!

లే, పైకి లే
రాలుతున్న కన్నీటి చుక్కలే రేపటి నీ
విజయ గర్వానికి మొలకలవ్వాలి..!!
బావి తరాలకు పునాది కావాలి..

–ఉమారాణి వైద్య
9000346200

అమ్మప్రేమ

సృష్టిలో అద్భుతమే
ఆడదానిగా పుట్టటం
ఆడతనానికే అద్భుతమే
అమ్మ అవ్వటం !!.

నవమాసాలు మోసేపిండం
వదులుకోని ఆడతనమే
గర్భం తనకోగందం
భూధేవిలాపొందె అమ్మతనమే !!.

పోయేలాగున్న ప్రాణం
లెక్కచేయదు పాపయికే
పురుడేపోసును మరోప్రాణం
అమ్మానిపిలిచే తనపాపయికే !!.

తెగును కడుపునప్రేగు
తూచనిదే ప్రేగుబంధం
దాటునునొప్పుల మోతనెవాగు
ఇచ్చునుతనపట్టే రక్తసంబంధం !!.

క్షీరంతోకడుపే నింపునువక్షము
మనతనువే అగునుపుష్టిలా
అమ్మప్రేమనే మనకోవృక్షము
పవనమేతోసిన వంగదుబలిష్ఠిలా !!.

తన కడుపేకాలిన
తీర్చును మనఆకలి
మనపైఎవరి కన్నైనవాలిన
విరిగినఆపదు చేతిరోకలి !!.

నేర్చును అడుగులేయటం
ఎత్తుకేఎదగటం నిచ్చనలా
ఎదిగిన ఒదిగుండటం
అమ్మకేసొంతం పార్వతిలా !!.

తనతనం చాలాచెడ్డదే
నినుకనటం కాకముందు
ధైవముందు తనుచిన్నదే
అమృతనం రాక ముందు !!.

తనలోఎంతో బాధున్న
కంటకారదు శోకం
అమ్మపిలుపు చావులోనున్న
ముఖములో వెలుగునుసుఖం !!.

మనకు పెళైన
బిడ్డున్న మనకీ
ప్రాణమాగిన ప్రేమచావదు
ప్రాణమేమనమయిన ముసలితల్లికీ!!.
తనదేహం లేకున్నా
అమ్మప్రేమ నీడలా
మన కోసం రాకున్నా
అకలే తీర్చును రైతన్నలా!!.
ఏమియు సరితూగదు
అమ్మ మనసుకు
స్వరమే ఆపదు
అమ్మ రాకకు!!.సులభం కాదు

విత్తనం వృక్షమవ్వటం
సులభం కానే కాదు
అమ్మని పిలిపించుకోవటం!!.
అమ్మ అవటమంటే
మళ్ళీ జన్మనెత్తడమే
అడదానిగా పుట్టడమంటే
ఏజన్మలోని అదృష్టమే!!

–మల్లె రంజిత్ కుమార్
7032650908

'మహిళ "కైతికాలు

కడుపులోని బిడ్డను
ఆదిలోనే హతం చేస్తూ
పైపైన మాయమాటల
గారడీలు చేస్తూ
వారెవ్వా... నేరగాళ్లు
కనిపించని కేటుగాళ్ళు ..!.

తేడాలను చూపిస్తూ
అవకాశాలు ఇవ్వక
భవిష్యత్తుకొరకు
బాటలు వేయలేక
వారెవ్వా ..బాలిక
నీ సత్తా చాటు ఇక..!.

ఊహించలేముగా
నీవు లేని జగతి
అది తెలుసుకోలేని
పరిస్థితి అధోగతి
వారెవ్వా ..మహిళా
చైతన్య ప్రభంజనం ..!

అలుపంటే తెలియక
ఓటమిని ఓడించు
నీవనుకున్నటువంటి
లక్ష్యాన్ని ఛేదించు
వారెవ్వా ...మహిళా
చేరుకో నీ ప్రస్థానం..!

కావ్యకన్యకవై
నీవు అలరించేవు
కుటుంబంలో నీ
సామ్రాజ్యం చూపేవు
వారెవ్వా ...మహిళ
అనితరసాధ్యం ..!

ఆత్మస్థైర్యంతో
ముందుకు సాగేవు
మానసిక ఒత్తిళ్లను
అధిగమించేవు
వారెవ్వా ..మహిళ
సమూల మార్పుకు నాంది ..!

అనుభవం సైతం
ఆయుధాలుగా మలిచి
దగా చేసిన వారికి
అస్త్రాలుగా సంధించి
వారెవ్వా ..మహిళ
ఆత్మవిశ్వాసమే ఆది..!

క్షమించమనేవారికి
ఓర్పుతో భూమాతగా
దాడి చేయడానికొస్తే
అపర చండికగా
వారెవ్వా..మహిళా
మార్పుకు నీవే మూలం..!

–సునీత బందారు
9440671530

ప్రేమంటే

కడుపులో పడిన దగ్గర్నుంచి
ఆకారం దాల్చిన దగ్గర్నుంచి
భూమిమీద పడిన తరువాత
పసిపాప నుంచి నిండైన వ్యక్తిత్వం
సంతరించుకున్న తరువాత
జీవితాంతం వరకు కనుపాప లాగా
కాచే తల్లి ది ప్రేమంటే.
నీ కడుపు నింపడం కోసం
తన కడుపు కన్నీళ్ల తో నింపుకొని
నీ అవసరాల కోసం కండలు కరిగించే
నీ జన్మదాత తండ్రిది ప్రేమంటే.
పెళ్లి తో జీవితం మొదలు పెట్టి
నీవే నేను నేనే నీవు అనుకొని
కష్టంలో సుఖంలో
రోగంలో బాధలో
కలిమిలో
కనీళ్లలో
తోడు నీడ
అనుకొనే
భార్య భర్త ది ప్రేమంటే.
చిన్న తనం నుంచి
మొదలు పెట్టి
జీవితాంతం వరకు
వెన్నెంటిఉండీ
దుఃఖం లో ఓదార్పు గా ఉండి
నిన్ను నిలబెట్టిన
స్నేహితుడిదీ ప్రేమంటే.
ఎండలో ఎండుతూ
వానలో తడుస్తూ
కాళ్ళు పీకుతున్నా
కష్టం అనుకోకుండా
మహామ్మారి
కాటేస్తునా
డ్యూటీ చేసే
పోలీసు బ్రదర్ దీ ప్రేమంటే.
కరోనా బారిన పడి
ప్రాణం కోసం పరితపించి
ఆసుపత్రిలో అవస్థ పడుతుంటే
నీ ప్రాణానికి తన ప్రాణం అడ్డువేసే
డాక్టర్లు నర్సులదీ ప్రేమంటే.
కన్నతల్లి కి కొరివి పెట్టమంటే
జన్మనిచ్చిన భూమాతకి రుణం
తీర్చాలని సరిహద్దులో యుద్ధం
లో అసువులు బాసిన జవానుదీ ప్రేమంటే.
జన్మభూమి తెల్ల వాడి దాస్యం లో
చిక్కుకొని అల్లాడుతుంటే
సంకెళ్లు తెంచడానికి ఇంటిని
నా అన్న వాళ్ళని వదిలి
తెల్లదొరలనెదరించి ఊరికంబంలో
వేలాడిన దేశభక్తుడిదీ ప్రేమంటే.
ఊరు శుభ్రం గా ఉంటే
మనం బాగుంటాము
ఊరులేవకముందే
చీపురు పట్టు కొని
ఊరు వాడ శుభ్రం చేసే
కార్మిక సోదరుని దీ ప్రేమంటే



–అరుణ డేనియల్
9000606889

–ఎస్ .ఎమ్ .షరీఫ్
9618045319

అమరులైన అన్నదాతలకు జోహార్లు

పోరు నారు మడి ఒడిలో ఒరిగిన పైరు మొక్కలార.....
ఉద్యమ వనం రాసినుండి రాలిన తిండి గింజలార.....
జోహార్లు జోహార్లు అమర మూర్తులార
జోహార్లు జోహార్లు మా అమ్మ నాన్నలార
జోహార్లు జోహార్లు అన్నదాతలార
జోహార్లు జోహార్లు మా భూమి పుత్రులార.

మీ బ్రతుకు మీది కాదు మీ మెత్కు మీది కాదు
మీ చాకిరి మీది కాదు మీ చావు మీది కాదు
మీ అప్పు మీది కాదు మీ ఆస్తీ మీది కాదు
సమాజ హితం కోసం కరుగుతారు క్రొవ్వత్తుల్ల
"జోహార్లు"

హలం పట్టి పొలం దున్ని మట్టినంత బువ్వ చేసి
అవ్వ చెయ్యి ముద్ద తీరు దేశానికి తినిపించి
అప్పు చేసి పప్పు అన్నమైన మీరు తినరు
పస్తులుండి గంజి నీళ్ళతొ కడ్పు నింపుకుంటారు
"జోహార్లు

మీ కండలు కరిగించి మీ రక్తం చిందించి
మీ చమటంతా కారి కల్లం నిండ నిండిన
పంటనంతా అప్పులోడే ఎత్తుకోని పోయిన
చేనుమీద ఆశ పోదు పంట మీద ప్రేమ పోదు
"జోహార్లు"

ప్రసవానికి ముందు పురిటి నొప్పులు లెట్లనో
పోరులోన త్యాగాలు తెగువ అంతే సహజము
పిల్లవాడ్ని కంట చూసి అమ్మ పెదవుపై నవ్వోలే
పొందినట్టి విజయాలల్లొ చిరంజీవులూ మీరు "జోహార్లు"

–ఉప్పెన
8106073661

రైతుల గోస....!

లోక బాంధవుండు:లోలార్క రీతిగ
క్షుత్తు నింపి బ్రతుకు:గూర్చు వాడు
కనుల కిలను మనకు:కనిపించుదేవుడు
అతడె రైతు మహిన:నమరజీవి..!

రైతులేని నాడు:రవ్వంత కూడేది
హాలికుండు మనకు:యన్న దాత
పారబట్టి పొలము:పారించు జలసాగు
రైతు పొట్టగొట్ట:ప్రభుత గూలు..!

ఎండు డొక్కతోడ:యేమారకను సాగు
చేసి సస్యలక్ష్మి:జేతి కిచ్చు
నట్టివాన్ని కిలను:నష్టచట్టాలతో
అణచు వానిరాజ్య:మంతరించు..!

వానచలియుఎండ:వాడితోభరియించి
వివిధ సాగులన్ని:విస్తరించు
అట్టి వారిపైన:అనృత చట్టాల
కాలు మోపు రీతి:కడుపు కోత..!

రైతె రాజు ననియు:రంజింప జేసిరి
వెన్నుదన్ను మనకు:వేల్పు లనిరి
పట్టుగొమ్మ లిలను:పరమహితైషులని
పొట్ట మీద చట్ట:పోటు వేయ...!

–డా. గన్నోజు శ్రీనివాసాచారి
8555899493

గుభాలిస్తాడు మన రైతన్న..

పొద్దు పొద్దుగాల లేచి
పొద్దొస్తమానమూ కష్టించి
సద్దన్నం తినే రైతన్నకు
ఎప్పుడూ కష్టాలేనా..
ఎప్పుడూ నష్టాలేనా..

కష్టపడే చెట్లకు
నష్టాలెందుకొస్తయో..
అన్నం బెట్టే చేతులకు
అన్యాయమెందుకు జరుగుతదో..
పనికొచ్చే నాగలికి
హాని ఎందుకు జేస్తరో..

ఇప్పటికైనా తేరుకొని
ఎప్పటి పంట ఫలాలను
అప్పటికప్పుడు అక్కడే
కుప్పలు కుప్పలుగా ఖరీదు జేసి
తిప్పలు తిరకాసుల్లేని
లాభాల తేనెలొచ్చిన్నాడే
గుభాలిస్తాడు రైతన్న..
గభాలున పైకొస్తాడు రైతన్న..

–కొక్కె రాములు
9985341992

ఫిబ్రవరి 8న ఆచార్య మసన చెన్నప్ప గ్రంథాల ఆవిష్కరణలోని చిత్రాలు.

'మాతృగీత' గ్రంథాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార ,మార్కెటింగ్ శాఖామంత్రి శ్రీ సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డికి , 'శ్రీరామ కథాగేయం' గ్రంథాన్ని ఎల్వీ సుదర్శన్‌లకు అంకితం ఇస్తున్న రచయిత ఆచార్య మసన చెన్నప్ప.



'రామాయణంలో రామరాజ్యం-ధర్మస్వామ్యం' గ్రంథ రచయిత్రి డా॥యస్. జేబీ రమణీని సత్కరిస్తున్న మంత్రివర్యులు. డా॥ చక్రాల లక్ష్మీకాంతరావు, పాలకుర్తి రామమూర్తి, కావ్యసుధలకు నగదు, శాలువాతో సత్కరిస్తున్న అతిథులు.

చేనేత రంగాన్ని శాసించిన ప్రజా ఉద్యమకారుడు ప్రగడ కోటయ్య

దేశంలో చాలామంది వ్యక్తిగత స్వార్థం కోసం ,అక్రమార్జన కోసం, రాజకీయాలను కూడా స్వార్థ ప్రయోజనాల కోసమే వాడుకుంటూ ఉంటారు. తాత్కాలికంగా వాళ్లు తెరమీద కనపడినప్పటికీ అధికారం కోల్పోయిన తర్వాత చరిత్ర ద్రోహులుగా మిగిలిపోతారు. కానీ కొంతమంది తమ జీవితాన్ని పణంగా పెట్టి లక్ష్యశుద్ధి గా నమ్మిన సిద్ధాంతం కోసం పని చేస్తూ ఉంటారు. అలాంటివాళ్లు సమకాలీన సమాజంలో అంతగా గుర్తించక పడకపోయినా తరవాతి తరాలు వారిని స్మరించుకుంటారు కీర్తించు కుంటారు. వారి చరిత్రను లిఖించి భావితరాలకు అందిస్తారు.

అలాంటి ప్రజా ఉద్యమకారుడు, ప్రముఖ జాతీయ ఉద్యమ నాయకుడు, చేనేత రంగం పరిరక్షణ కోసం అహర్నిశలు ఆరాటపడి ఉద్యమ భావజాలంతో చేనేత రంగాన్ని నూతన పుంతలు తొక్కించిన చేనేత రంగం, నాటి సమకాలీన సమాజము, ప్రభుత్వంతో చేనేత రంగ పితగా గుర్తించబడిన ప్రగడ కోటయ్య గారు ప్రజల కోసం పని చేసిన ధన్యజీవి. రెండవ వర్గానికి చెందిన వీరి యొక్క వ్యక్తిత్వము, సామాజిక చింతన, చేనేత రంగానికి చేసిన పోరాటం, ఆటుపోట్లు, ప్రభుత్వంతో రాజ్యం చేసి సాధించిన మననం చేసుకోవలసిన బాధ్యత వారి యొక్క వర్ధంతి సందర్భంగా మనందరిపైనా ఉంది.

చేనేత రంగం ప్రగడ కోటయ్య సేవలు:-

చేనేత కుటుంబంలో పుట్టిన వీరు భారతీయ చేనేత పరిశ్రమ పై పరిశోధన జరిపిన ఆచార్య ఎన్జీరంగా సలహామేరకు మద్రాసులోని టెక్స్టైల్స్ ఇన్స్టిట్యూట్లో చదివి అక్కడ సూపర్ వైజర్ గా పనిచేశాడు. ఆ రకంగా పొందిన అనుభవం 1935లో ఏర్పడిన మద్రాసు రాష్ట్ర చేనేత పారిశ్రామిక సహకార సంఘం లో ప్రొడక్షన్ ఇన్చార్జిగా ఉద్యోగంలో చేరి ,సర్కారు జిల్లాల్లో ప్రాథమిక చేనేత సహకార సంఘాలను ఏర్పాటు చేసి విశేష కృషి చేయడానికి తోడ్పడింది.

1945లో ఏర్పడిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ వీవర్స్ కాంగ్రెస్ సంస్థకు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించి ఆ రంగంలోని కార్మికుల సమస్యల పరిష్కారంలో విశేషంగా కృషి చేశారు.

భారత ప్రభుత్వ చేనేత రంగ ప్రతినిధిగా నియామకమైన కోటయ్య గారు శ్రీలంక, బ్రిటన్, చైనా ,హాంకాంగ్ వంటి తదితర దేశాలలో పర్యటించి చేనేత రంగంలోని అనుబ ;వాలను పరస్పరం పంచుకో వడం చేనేత రంగం పట్ల వారికి గల అవగాహనకు, పరిణతికి తార్కాణం. ప్రముఖ నాయకులు హాజరైన 1937 నిడుబ్రోలు గుంటూరు జిల్లా చేనేత మహాసభ విజయవంతం కావడం ఆయన సారథ్యం వహించడం వల్లనే. చేనేత సంఘం ఎన్నికల్లో డైరెక్టర్గా ఆ రంగముతో సంబంధం లేని వారు కాకుండా 1939 లో జరిగిన మద్రాసు రాష్ట్ర కేంద్ర చేనేత సహకార సంఘం ఎన్నికల్లో చేనేత నాయకులు ఎన్నికయ్యే విధంగా కృషి చేసి సాధించాడు.

బ్రిటిష్ ప్రభుత్వ కాలం 1941లో దేశవ్యాప్త చేనేత రంగం స్థితిగతులను అధ్యయనం చేసేందుకు నియమించబడిన "థామస్ కమిటీని" గుంటూరు జిల్లాకు ఆహ్వానించి వంద పేజీల మెమోరాండం కార్మికుల సమస్యలపై ఆ కమిటీకి అందజేసి

ప్రాతినిధ్య ధోరణికి తెరతీశాడు. 1942లో మద్రాస్ రాష్ట్ర చేనేత పారిశ్రామిక సంఘాన్ని చైతన్యవంతం

చేయడంలో ప్రధాన కార్యదర్శిగా నియమించబడి వీరు చేసిన కృషి అభినందనీయం. ఆ సందర్భంలో నూలు కొరతను అధిగమించేందుకు, నూలు ధరలు తగ్గించి స్థిరీకరణ చేయడం కోసం రాష్ట్ర వ్యాప్తంగా చేనేత రక్షణ యాత్రలు నడిపి చరిత్ర సృష్టించారు. ప్రగడ కోటయ్య గారి నాయకత్వంలో చేనేత పరిశ్రమకు నూలు సరఫరా చేయాలని, నూలు ధరలు అదుపులో ఉంచాలని, నూలు కొరతకు కారణమైన ఎగుమతులను ఆపాలని ఆందోళన చేసినా 1950 వరకు ఎలాంటి మార్పు రాలేదు.

ఆ పరిస్థితులకు నిరసనగా 1950 ఏప్రిల్ 16 నుండి జూన్ 30 వరకు 75 రోజులు సత్యాగ్రహం చేసి పదివేల మంది చేనేత కార్మికులతో ప్రదర్శన నిర్వహించడం తో కేంద్ర చేనేత పరిశ్రమల మంత్రి మద్రాసు వచ్చి చేనేత నాయకులతో చర్చలు జరిపి హామీ ఇస్తే కానీ సత్యాగ్రహాన్ని విరమించని పోరాటయోధుడు , చేనేత నాయకుడు ప్రగడ కోటయ్య గారు.

1953లో చేనేత వర్గ కార్మికుల కోసం రేపల్లె లో సత్యాగ్రహం చేపట్టి జైలు శిక్ష అనుభవించాడు. చేనేత రంగం పై ఏర్పడిన కమిటీ ప్రజావ్యతిరేక సిఫార్సులకు నిరసనగా ఉద్యమించడమే కాకుండా చేనేత కార్మికులకు ప్రయోజనం కలగడం కోసం సహకార సంఘాలు మాత్రమే పరిష్కారమని నమ్మి ఆ వైపుగా కృషి చేశాడు.

ఆయన ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రాంతంలో ఆనాడు 200కు పైగా చేనేత సహకార సంఘాలు ఏర్పడి అసంఘటిత రంగ చేనేత కార్మికులు వారు నేసిన బట్టలకు సరైన గిట్టుబాటు ధర లభించడానికి, చేనేత రంగంలో విప్లవాత్మక మార్పులకు తన జీవితాంతం కృషి చేసిన ధన్యజీవి ప్రగడ కోటయ్య. ఆనాడు పెంపొందించిన చైతన్యం ప్రభుత్వానికి సూచనలు పునాదిగా నేడు దేశ వ్యాప్తంగా చేనేత కార్మికులకు సంబంధించిన విధానం

నే 53 లో చేనేత వర్గాల ప్రయోజనం కోసం వేరే పనిలో సత్యాగ్రహం చేయడాన్ని వారి చిత్తశుద్ధికి నిదర్శనం గా మనం భావించవలసి ఉంటుంది.

చేనేత వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రయోజనం కోసం తన శాసన సభ్యునిగా, ఎమ్మెల్సీగా, రాజ్యసభ సభ్యునిగా కొనసాగినంత కాలం చీరాల వద్ద 17 వేల ఎకరాలకు పైగా బంజరు భూములను పేద ప్రజలకు పంపిణీ చేసే విషయంలో కాని, సముద్రతీర ప్రాంతంలో సేద్యపు నీటి సౌకర్యం కల్పించడంలో కానీ, చీరాల నెల్లూరు రాజమండ్రి పట్టణాలలో సహకార నూలు మిల్లులు ఏర్పాటు చేయడంలో కానీ వీరు చూపిన కృషి ప్రజా ప్రతినిధిగా ఎన్నైనా సేవలు అందించవచ్చని అట్టడుగు వర్గాల కోసం ప్రజా ప్రతినిధి ఏమైనా చేయవచ్చునని ప్రగడ కోటయ్య గారు రుజువు చేశారు నేటి రాజకీయ నాయకులకు ఆదర్శంగా నిలిచారు.

వీరి రాజకీయ పరిణతికి, సేవాతత్పరతకు నిదర్శనంగా మెడికల్ సెలక్షన్ కమిటీ సభ్యునిగా, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రటరీగా, ఆంధ్ర విశ్వవిద్యాలయం సెనేట్ సభ్యునిగా పదవీ బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించిన వీరి చిత్తశుద్ధి నిదర్శనం.

ప్రగడ కోటయ్య జీవితము ,వ్యక్తిత్వం:-

ప్రగడ కోటయ్య గుంటూరు జిల్లా నిడుబ్రోలు పట్టణంలో 1915 జూలై 26 వ తేదీన చేనేత వృత్తి చేసుకునే మధ్యతరగతి కుటుంబంలో ప్రగడ వీరభద్రుడు కోటమ్మ దంపతులకు రెండవ కుమారునిగా జన్మించాడు. ఇద్దరికీ ఐదుగురు సోదరులు, ఇద్దరు సోదరిలు. 1931లో ఎస్.ఎస్.ఎల్.సి స్కూల్ ఫైనల్ పాసై కొంతకాలం బాపట్ల తాలూకా బోర్డులో ఉపాధ్యాయుడిగా పనిచేశాడు. వీరి భార్య ఇందిరాదేవి కాగా వీరికి ఆరుగురు కుమార్తెలు ఒక కుమారుడు జన్మించినారు.

వీరు 70వ జన్మదినం సందర్భంగా చీరాల సభలో నాటి ఉత్తర ప్రదేశ్ గవర్నర్గా బెజవాడ కొనసాగుతూ కాలానుగుణంగా నూతనత్వాన్ని సంపాదించుకోవడానికి ప్రగడ కోటయ్య గారి కృషిని పునాదిగా విశ్వసించాలి.

రాజకీయ రంగం, ప్రజలు ,ప్రగడ కోటయ్య:-

సుమారుగా రెండు దశాబ్దాల పాటు చేనేత రంగంతో పాటు వివిధ రంగాల శ్రామికుల కోసం చేసిన ఈ కృషిలో భాగంగా 1952 నుంచి 62 వరకు వరుసగా రెండు పర్యాయాలు, 57 నుండి 72 వరకు ఎమ్మెల్యేగా, 1974 నుంచి 80 వరకు ఎమ్మెల్సీగా, తరువాత 1990వ నుంచి 95లో మరణించేవరకు రాజ్యసభ సభ్యునిగా పనిచేసి విభిన్న రంగాల్లో ప్రజలకు తనదైన శైలిలో సేవలు అందించారు. ప్రభుత్వాలను ఒప్పించారు.

52లో మద్రాసు శాసనసభ ఎన్నికల్లో కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీ అభ్యర్థిగా చీరాల నుంచి ఎన్నికై శాసనసభ్యునిగా గోపాలరెడ్డి వీరికి" ప్రజాబంధు" బిరుదును ఇచ్చి సత్కరించడం, వీరి మరణానంతరం వెంకటగిరి లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రగడ కోటయ్య పేరు పెట్టడం వీరి శ్రామిక దృక్పథానికి ,ప్రజా దృక్పథానికి నిదర్శనంగా భావించవచ్చు.

చేనేత రంగం అభివృద్ధికి వీరికి గల స్పష్టమైన అభిప్రాయాలు, సూచనల పట్ల తోటి పార్లమెంటు సభ్యులే కాక, ఉప రాష్ట్రపతి శంకర్ దయాళ్ శర్మ కూడా ఆసక్తి కనబరచడం నిజమైన ప్రజా నాయకునిగా మనం గుర్తించవచ్చు.

1952లో ఉమ్మడి మద్రాసు శాసనసభకు జరిగిన ఎన్నికల్లో ప్రగడ కోటయ్య ప్రకాశం పంతులు స్థాపించిన కృషికార్ లోక్ పార్టీ ద్వారా ఎన్నికకాగా శాసనసభలో వీరి చతురతను చూసిన నాటి ముఖ్యమంత్రి రాజాజీ కాంగ్రెస్ పార్టీలో చేరితే మంత్రి పదవి ఇస్తానని మాటిచ్చిన నైతిక విలువలకు ప్రాముఖ్యతను ఇచ్చిన ఆయన ఆహ్వానాన్ని నున్నితంగా తిరస్కరించి రాజకీయాలంటే పదవుల కోసం కాదని మరోసారి రుజువు చేసిన తెలుగింటి పులి బిడ్డగా గుర్తించవచ్చు.

చివరికి అనారోగ్యంతో 1995 నవంబర్ 26 వ తేదీన 80 ఏళ్ల వయసులో రాజ్యసభ సభ్యుడిగా మరణించి ప్రజాసేవలో మిగిలిపోయిన ప్రగడ కోటయ్య గారి వ్యక్తిత్వము, జీవితము, రాజకీయాలు, ప్రజా సేవ, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రత్యేకించి చేనేత రంగాన్ని ఉద్ధరించిన విధానం నేటి ప్రజానీకానికి, సమాజానికి ,రాజకీయ పక్షాలకు, ప్రభుత్వాలకు మార్గదర్శనం కావడమే కాక కనువిప్పు కలిగిస్తుందని వారి పోరాట పటిమను నేటితరం గుర్తించి ఆదరించి ఆచరిస్తుంది అని మనసారా కోరుకుందాం. అప్పుడే వారికి నిజమైన నివాళి అర్పించి నట్లు. అమరుడు ప్రగడ కోటయ్య గారికి చేనేత రంగం ప్రజా రంగం ఉద్యమ జోహార్లు!

(ఈ వ్యాసకర్త సామాజిక విశ్లేషకులు, సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు, కవి ,రచయిత, విమర్శకులు, వక్త,

అధ్యక్షులు జాగృతి కళాసమితి హుస్నాబాద్ జిల్లా సిద్దిపేట తెలంగాణ)

- వడ్డేపల్లి మల్లేశము,
9014206412

సరిహద్దుల గాలి

అడుగుతున్నాను
నాకూ తుపాకులివ్వండి
ప్రాణాలు పోయినా పర్లేదు
దేశ సరిహద్దుల గాలిని
పీల్చుకోవాలని వుంది

క్రొత్త తలగడ

ఎంత ప్రేమో వాడికి
మా అబ్బాయి భుజం
నా నిద్రను జోకొట్టింది
ఇంట్లో వున్న తలగడ
వీధిలోకి నడిచింది

అసలు మందిరం

వెతుకుతూనే వున్నాను
అసలు మందిరం కోసం
దేవుడ్ని మనిషి కాదు
దేవుడే మనిషిని మోసే
మందిరం కావాలి నాకు

మహా ఇష్టం

రోజూ పాకల మీద
కాకుల పురాణం
పేదోళ్లంటే కాకులకిష్టం
విసిరేసే మెతుకుల మీద
ఆస్తిపత్రాలు రాసిస్తారు

-డా. కె.జి. వేణు,
98480 70084

ఆకలిని తీర్చే శ్రమ దేవుళ్ళు

కష్టాన్ని నమ్ముకుని
వెలుతురుతో దోస్తీ కడుతూ
చీకటితో సావాసం చేస్తూ
అనునిత్యము మట్టితో మమేకమై
మట్టిలో వికసిస్తూ...
ఆకలిని తీర్చే మట్టి మనుషులు..
పాపం ఏమీ తెలియని
వట్టి అమాయకులు కర్షకులు..

జగతికి అనునిత్యం అన్నదాతై
ఆకలి బాధను కడతేర్చే
ఆపద్బాంధవులు...
పూట పూటకు బువ్వను పంచిస్తున్న
కర్షకులు..
అకుంఠిత దీక్ష కలిగిన మహా ఋషులు

కడుపుకు గుప్పెడు మెతుకులనిస్తూ
జీవిత గమనానికి భరోసా యై
కొండంత ధైర్యం నింపే యోధులు!

కాలంతో కష్టపడుతూ
భూమిని ఆసనంగా చేసుకొని
ఆకాశాన్ని ఆసరగా చేసుకొని
నిత్యం నూతన పంటలతో
ఫలితాన్నిచ్చే రైతన్నలకు...!
నల్లని మరణ శాసనాలు విధిస్తే
ఆకలి కడుపును నింపేదెవరు??

సాగు చేసే రైతన్నకు నేలతల్లి
కుళ్లు కుతంత్రాలు నేర్పలేదు..
సీరంతో సిరుల పంటలు
పండించడమే మాత్రమే నేర్పింది.!

సమస్త భారతావనికి
ఆకలి తీర్చే రారాజులు.
ఇప్పుడు..
అవని నడివొడ్డున మోకరిల్లితున్నారు...!

మానవాళికి వెన్నెముకై నిలబడే రైతన్న!
ప్రగతి రథచక్రాలను
పరుగులు పెట్టించే రైతన్న!
నిర్జీవంగా ఒంటరివాడై నలిగిపోతున్నాడు..!

రైతన్న చెమట చుక్కలను చిందించకపోతే
నేలతల్లి మూగబోయి నివ్వెరపోతుంది
పంటలన్నీ బావురుమని
దిగాలుగా దిక్కులు చూస్తున్నవి..!

భరతభూమిని కాపాడేది సైనికులు
అయితే..!
అలాంటి భరత భూమిలో
విరామమెరుగక..
అహర్నిశలు విశ్రమించే
శ్రమయోధులై..
తెరవెనక యుద్ధం చేసేది
కర్షక వీరులు..!!
రైతన్న లేకపోతే..
రాచరికం ఎక్కడుంది?
రైతన్న బువ్వ పెట్టకపోతే
టెక్నాలజీ ఎక్కడుంది?
రైతన్న లేకపోతే
భారతావని గమ్యం ఎటు వైపు?
రైతన్న హృదయమే తల్లడిల్లితే..
బువ్వ పెట్టె వాడికి శాసనాలు ఏంటి??
వరమిచ్చే శ్రామిక దేవుడికి
వరాలిచ్చేదెవరు?
బువ్వ పెట్టే చేతులకు సంకెళ్లు వేస్తే?
భారత జాతి స్థితిగతులు ఏమై పోతవి..!!

కానీ ఇప్పుడు...!
మన్నులో విత్తులు వేసే చేతులు
పిడికిలి బిగించి రోడ్లపైకి వచ్చినవి..

నింగి వంగి అండగా నిలబడుతుంది
నలుదిక్కులు జనసంద్రమై నిలిచినవి
కాలం కూడా రైతన్నతో కదం తొక్కుతోంది..!!

ఆ సేతు భారతమాత...
ఆకుపచ్చని రంగులతో చేయి చేయి కలిపి
కథనరంగానికి సిద్ధమవుతున్నది..!
భావి తరాన్ని కాపాడేందుకు
రేపటి పొద్దు కోసం
రెక్కలు చాచి ఎదురెళుతున్నది..!!

-కొలిపాక శ్రీనివాస్
9866514972.

కరోనా హైకూలు

కరోనా వ్యాప్తి
వర్గ ఘనపాతము
రోజు రోజుకీ.

ఒక ఏడాది
ఆన్‌లైన్ పాఠాలు
మఠం నేర్పింది.

అనాది జ్ఞానం
క్వారంటైన్ జీవితం
సాలీడులది

కళ్ళెం వేస్తున్న
రౌతునే పడేసింది
కరోనా గుర్రం.

శానిటైజర్
భూమికి అభిషేకం
కరోనా పుణ్యం.

దేవునిగుళ్ళో
గంటలూ పాటించాయి
లాక్‌డౌన్‌ని..

జీవితకాలం
తాళపత్ర గ్రంథాలు
లాక్‌డౌన్‌లో

కరోనా బూచి
వైద్యం పేరిటలూటీ
డబ్బేప్రాణంగా

వలస కాళ్ళు
దీపాలై వెలిగాయి
దారి దారంతా..

పాదయాత్రలు
వలసకూలీలతో
చారిత్రాత్మకం.

చెరిపేసింది
పోలీసు లాఠీదెబ్బ
ఆనవాళ్ళను

శానిటైజర్
మౌనంగా చేతులని
మెలిపెట్టింది.

- ఉమ్మడిశింగు రాఘవరావు
సెల్: 9247108893

అజరామరములు

అక్షరాలతో పుస్తకానికి
పుస్తకంతో కలానికి
కలంతో అక్షరానికి
విడదీయలేని బంధం!
వీడిపోలేని అనుబంధం!

ఎన్నో ఎన్నో భావాలు...
అది
బాధో. ..
సంతోషమో...
ఆశ్చర్యమో...
అద్భుతమో...
ఏదైనా...

అసంఖ్యాక అవాంతరాలను దాటి
వచ్చిన విజేతలా...
మనసుపొరలను దాటుకునొచ్చి
కలంలో సిరాగా ప్రవేశిస్తుంది!

కలమేమో...
పరుగు పందెంలో పోటీదారులా
కాగితంపై
అటూ ఇటూ...
ఇటూ అటూ...
పరుగులు తీస్తుంటుంది!

ఆ పరుగులు...
కథలనో...
కవితలనో...
వ్యాసాలనో...
రూపొందిస్తాయి!

అవి అజరామరములై
పుడమి అంతటా....
విజ్ఞాన కిరణాలను వెదజల్లుతాయి!

భూగోళమప్పుడు
దివ్యత్వం నిండిన దేవదూతలా...
ప్రజలందరినీ
పచ్చగా జీవించమని ఆశీర్వదిస్తుంది!

-వెగ్గలం ఉషశ్రీ
9440370066

వికసించిన ఆకాశం...

పుస్తక సమీక్ష



వికసించిన ఆకాశం లో.... విరబూసిన మనిషి తత్వం...

సాహిత్యం అనే సాగరానికి తీరం లేదని... ప్రతి అక్షరం ద్వారా సమాజంలో నూతనత్వాన్ని తీసుకురావచ్చని చెప్పడానికి కవయిత్రి " ఉప్పల పద్మ " గారి కవిత్వం నిదర్శనం.

మనసు మాటలను తన అక్షర రూపంలో తెలియజేస్తూ...

నా అనుభూతులకు.... భావాలకు.... అక్షరాలు అందించిన ఊతంతో...

కలం పట్టి కాగితంపై చేర్చాను.... నా అక్షరాలు మనసు కొలనులో ఉద్భవించిన భావతరంగాలు.....

ఈ మాటలు తన కవిత్వాన్ని తన కలం ద్వారా తెలియజేయుట లో ఒక ప్రత్యేకత చాటుకున్నారు.

వికసించిన ఆకాశం లో చల్లని హిమబిందువులతో భూదేవిని అభిషేకించి, వాయువు తో జత కట్టి రకరకాల కుసుమ సుగంధ పరిమళాలతో.... అంటూ భావాన్ని తెలియజేయుటలో ఆకాశాన్ని ఎంచుకున్న ఇతి వృత్తం మనసు యొక్క పరిమాణం అనంతం అని తెలిపారు.

మానవత్వం.... మహనీయం

సమాజ పరిస్థితుల్లో మానవత్వానికి ఉన్న ప్రత్యేకతలు మనిషికి ఉన్న అనుబంధాలను, కష్టాలను తెలియజేస్తూ చెమ్మగిల్లిన ఆవేదనే మనిషి తత్వం అది మానవత్వం, చిత్రమైన జీవితాలకు చేదోడువాదోడుగా నిలుచునే అసలు తత్వం అని తెలిపారు.

మనసు పుస్తకానికి ఇంద్రధనస్సు తోడైతే... చదువరులు ఎవరికీ చిక్కని మాయ పుస్తకం....

నేటి ప్రపంచంలో పుస్తకం ప్రాముఖ్యత గురించి తెలుసుకొని విజ్ఞాన సంపత్తిని సొంతం చేసుకోవాలని, కవిత్వం మనిషి మేధస్సును చైతన్యపరిచి ప్రకృతి లో దాగిఉన్న అందాన్ని వెలికి తీయడం లో ఒక నూతన అధ్యయనం అంటూ ఈ దిశగా సాగిన ఈ కరదీపిక లో 66 కవితలు వివిధ ఇతివృత్తాల పై మరెన్నో బావుకథలు ఈ పుస్తకంలో చోటుచేసుకోవడం కవయిత్రి ప్రత్యేకత, ఇంటికి మణిదీపం స్త్రీ... ఆడ వారి యొక్క జీవితంలో సగటు కార్యకలాపాలలో భాగంగా నిలిచింది "వంట" మరి వంటతో తంటాలు ఎన్ని ఉన్నా తప్పవని సకల రుచులు వారి హస్తం నుండి అందిస్తూ ఒక సాటి మహిళ పడే కష్టాలను తెలియజేసిన తీరు అద్భుతం.

ఋణం వద్దు.....

(అమ్మో... ఋణం అంటే నాకు భయం....

బంతిలా బుర్ర గిర్రున తిరుగుతుంది, దాంతో నేను పెట్టుకోను, అమ్మో అదంటే నాకు భయం, సందులు గొందులు తెప్పిస్తుంది, పట్టపగలు పగటి చుక్కలు లెక్క పెట్టిస్తది, అన్నం పెట్టే రైతన్నను వదలదు, ఉరికొయ్య రుచి చూపిస్తుంది)

ఆత్మవిశ్వాసానికి సూచిక....

జీవితమనే బతుకు ప్రయాణంలో ఎన్నో గతుకులు మరెన్నో బొందలు అద్భుతగులుతున్న, గమ్యం అనే తీరానికి చేరడం కోసం ధైర్యాన్ని, స్థైర్యాన్ని విడువకుండా "ముందుకే నడవాలి"అంటూ వివిధ కవితలు మానవ జీవితంలో ఎదురయ్యే కష్టనష్టాలను తెలియపరుస్తూ ప్రతి గుండెలో ఆత్మవిశ్వాసాన్ని నింపడం కోసం చేసిన కవయిత్రి "ఉప్పల పద్మ" గారి రచనలు జ్ఞాన సంబంధమైన నీతి నియమాలకు సంబంధించిన భావాలను వ్యక్తీకరించారు.

ప్రస్తుత ప్రపంచంలో ప్రతి ఒక్కరూ చదవాల్సిన పుస్తకం... "వికసించిన ఆకాశం"

ప్రతులకు: ఉప్పల పద్మ
ఇ.నెం.18-950/2
శివానీ టెక్నో స్కూల్ దగ్గర
సంతోష్‌నగర్,
మిర్యాలగూడ (పి & ఎం)
నల్లగొండ జిల్లా
సెల్: 9959126682

-చిటికెన కిరణ్ కుమార్
9490841284

దేశానికి సూది మందు

దశమాసాలుగా గాలి గత్తరలు
కరోనా కమ్మిన చిక్కటి చీకట్లు
నిస్సహాయ నడవంత్రపు నరులు
ప్రాణం నిలుపుకునే పలు ప్రయాసలు
కోవిడ్ విధించిన కఠిన నియమాలు
జీవనశైలితో వైరస్ వైరికి అడ్డు కట్టలు !

మాయదారి మహమ్మారి విషకోరలు
నివురుగప్పిన నిప్పులా తొలి దాడులు
దావానలంలా దేహ దురాక్రమణలు
నియంత్రినకు నానా నరక యాతనలు
తలొగ్గి తనువులు చాలించడాలు
విముక్తి విరుగుడుకు అనంతయత్నాలు !

శాస్త్రజ్ఞుల మేధోమథన పరిశోధనలు
టీకామృత సూది మందు తయారీలు
శరీరాన్ని కంచుకోటగా మలిచే మార్గాలు
కరోనాను ఏకాకిని చేయు యుక్తులు
వైరస్ వైరిని నిర్వీర్యం చేసే వ్యాక్సిన్లు
దేశ దేహాల లక్ష్యాలుగా టీకాస్త్రాలు !

కరోనాను కడతేర్చితేనే భవితలు
కారు మబ్బులు వీడే జీవితాలు
తోడ్కొని రావాలి పూర్వ స్థితులు
వెల్లివిరియాలి నవ్వుల పువ్వులు
వెదజల్లాలి సంక్షేమ పరిమళాలు
స్వర్గతుల్య వసుధైక కుటుంబాలు !

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037



తీయని విరహరాగం

ఈ రేయి...
ఉన్మత్త రాగాల్ని గానం చేస్తోంది
కళ్ళల్లో కాపురం చేస్తోన్న నిద్ర
మాట మాత్రమైనా చెప్పకుండా పారిపోయింది...
నాలుగు దశాబ్దాలుగా
కన్నులమాటున దాగివున్న కలలు
పిల్ల తెమ్మెరలకు చెదిరిపోయిన
మేఘాల చందాన కకావికలమైనాయి....
నిన్నటిదాకా విరిసిన మల్లెలు
నువ్విక తిరిగిరావని తలబోసి
రెమ్మల్లోనికి ముడుచుకుపోయి
నీ తీయని జ్ఞాపకాలను మాత్రం
పరిమళాలుగా నా ముంగిట వెదజల్లాయి!
నీవులేని దశాబ్దాల శూన్యంలో
తిరిగి వస్తావనే దృఢమైన విశ్వాసం
విరహం ఒత్తిడిని పటాపంచలు చేసింది!
మనసు దూదిపింజలా తేలికై...
నా కళ్ళు నీవు వచ్చేబాటలో
వలపు పూల తివాచీని పరిచాయి!
అయినా...
కాలమెంత గడిచినా...
నీ సోయగం నడిచి వచ్చిన తీరే కరవాయె!
అదేమి విచిత్రమో...!?
ఏ తీరాలనుండో పిల్లగాలులు పయనించి
నీ తలపుల ఆనంద తరంగాలను మోసుకొని
నీ వలపుల జ్ఞాపకాలతో సాగివస్తాయి...!
అందుకే...
ఉదయపు సంధ్యలో....
నీ తలపుల్లో స్నానం చేస్తా...!
మునిమాపువేళ...
నీ వలపుల్లో ఓలలాడుతూ...!

-విడదల సాంబశివరావు
-9866400059

రైతు పోరాటం

ఇన్ని గొంతులు ప్రశ్నిస్తున్నాయంటే
హక్కుల్ని నులిమే
కాళరాత్రులు రాబోతున్నాయని అర్థం .
మట్టిని నమ్మే మనిషికి పన్ను
ఆ మనిషిని కూల్చే దళారి కి దన్ను
పంటను ఎగరేసుకుపోయే చట్టాలు
ఉపిరిలూదుతున్నాయి .

ఆసరాగా నిలవాల్సిన
మద్దతు ధరలు అడుగు వేయక
ఇంకా మంటలు రేపుతూనేఉన్నాయి .

రైతు చితికి పోతున్నాడు
తన పొలంలోనే కూలీ అవుతున్నాడు .
పొలం పై స్వతంత్రం కోల్పోతున్నాడు.

ఏమి పండించాలో
ఎవరికి అమ్మాలో
అన్నీ ముందే నిర్ణయించబడతాయి .

కష్టాన్ని ఎత్తుకోవటం తప్పా
ఏదీ నీది గాదు.

గొంతు తడారి పోవటం తప్పా
నీ పంటకు స్వేచ్ఛలేదు
పీల్చే గాలికి స్వేచ్ఛలేదు.

రహదారుల వెంట
పోరాటాల నడుమ
బతుకు ఉడికిపోతోంది.

దేశ రైతాంగమంతా
కష్టానికి భరోసా
మనిషికి ఆసరా
జీవితానికి తగిన స్వేచ్ఛ
దోపిడీ లేని రాజ్యం కోసం
పోరాటబాట పడుతున్నాయి .
మరో సూర్యోదయం కోసం
నిరసన జెండాలూపుతూ ..

-గవిడి శ్రీనివాస్
7019278368,
9966550601

మూడవ కన్ను

నేను కవినన మహారాజును
చక్రవర్తిని నిరంకుశుడను
నన్ను తెలియుట నీదు బాధ్యత
దేబించుట నేను ఎఱుగను.

నాదు లోకము సత్యలోకము
నేను విను కొంపోవగలను
నీదు మనసులొ సుంతమైనను
పరులపట్లను కరుణకావలె.

నాదు దేహము హాటకేశ్వరి
సరస్వతియే నాదు రక్తము
మహాలక్ష్మియె ప్రాణశక్తిగ
బ్రతుకుచుండిన కవిని నేను.

అన్న వస్త్రములన్న పూర్ణవి
గుండె ధైర్యము సర్వమంగళ
విష్ణు పత్నియె విజయమిచ్చును
నేను నిను బ్రతిమాలుదేలకొ?

నీవు పతివీ భువికి మాత్రమె
విశ్వమంతట నేనె రాజును
నేను సాగిలపడుచొ నీకును
విష్ణుమూర్తియె నొచ్చుకొనును.

బ్రహ్మరుద్రుల ఆనమేరకు
వామనునిగా నడచుచుంటిని
వామనుండే త్రివిక్రముడని
ఎడిగి బ్రతుకును దిద్దుకో!

అహంకారము వీనిదనుకొని
సరకు చేయక యుందు వేమో!
కవులకుండెడు అహంకారము
శివుని మూడవ కన్ను తెలియుము.

- వరిగొండ కాంతాకావు
సెల్: 94418 86824

నానీలు

భరించేవాడు కాదు
భర్త అంటే....
జీవితాంతం నీకు
అండగా నిలిచే వాడు....

నీవెంట నడిచే
నీ తోడు నీడ....
భార్య అంటే
బానిస కాదు బరువూ కాదు.

లెక్కలేల
ఎక్కువ తక్కువని....
నువ్వు నేను కలిస్తేనే కదా
ఒకటైంది ...

అనురాగం పంచితే
ఆదర్శ దాంపత్యం...
అహం చూపిస్తే
కలహాల కాపురం....

మధుమాసమే
మనసు తెలుసుకుంటే....
నిత్య వసంతమే
అర్థం చేసుకుంటే.

-కళావతి కందగట్ల
9948263004

నేటి నిజం

ఒకరికి ఒకరం... రావిపోయే ఆటుపం
చిగురించి
రావిపోతున్న జీవనప్రస్థానంలో
వసంతాలు
శిశిరాలు
గుర్తుండే మైలురాళ్ళే కదా...?

చివరిమజిలీ చేరేదాకా
ఇలాగే... ప్రేమను పంచుకుంటూ పరిమళిద్దాం
నాకు నీకు.. నీకు నేను తోడూనీడగా నడుద్దాం
అదేకదా.. ఆదర్శదాంపత్యం...!

- కెరె జగదీష్



బహుముఖ ప్రజ్ఞాశాలి దోరవేటి

-డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు, 9441046839

బహుకళాఘనాపాఠి దోరవేటి. సాహిత్య, సాంస్కృతిక పుష్పవాటి దోరవేటి. పద్యగద్య రచనా ప్రక్రియల్లోనూ చిత్రలేఖన, నృత్యాది ప్రదర్శన ప్రక్రియల్లోనూ అబ్బురపర్చే ప్రతిభను సొంతం చేసుకున్న అరుదైన కళాపేటి దోరవేటి.

పుట్టగానే పరిమళించే పువ్వులా దోరవేటి సాహిత్య ప్రస్థానం ఆరో తరగతిలోనే ప్రారంభమైంది. ఎనిమిదో తరగతిలోనే 'గజదొంగ గంగులు' అనే నవలను రాసిన దోరవేటి అప్పటి నుండి ఇప్పటివరకు విరామమెరుగక సాహిత్య సృజన చేస్తూనే ఉన్నారు. మూడు పదులకు పైగా గ్రంథాలను ఇప్పటికే రచించారు. వాటిలో నవలలు, ధారావాహికలు, కథానంకలనాలు, గేయ సంకలనాలు, కీర్తనలు, కవితాసంపుటాలు, వ్యాస సంకలనాలు, పౌరాణిక రచనలు మొదలైనవి ఉన్నాయి. అంతేకాకుండా ప్రభుత్వ పాఠ్యపుస్తక రచయితగానూ విద్యార్థుల భాషా సామర్థ్యాల పెంపుదలకు కృషి చేసిన భాషాచైతన్య స్ఫూర్తిగా దోరవేటిని చెప్పవచ్చు. వివిధ తరగతుల విద్యార్థుల కోసం పలు రేడియో, టీవీ పాఠాలను కూడా ఆయన రూపొందించారు. నాటికలను, గేయ రూపకాలను, బుర్రకథలను, ఏకపాత్రలను రచించారు. ఇదంతా నాణేనికి ఒకవైపు.

మరోవైపు ప్రదర్శన కళల్లోనూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు దోరవేటి. చిత్రలేఖన కళలో ఆయన నిష్ణాతులు. అనేక బుర్రకథలను ప్రదర్శించారు. నాటకాలు వేశారు. ఆంధ్ర నాట్యంలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. ఆ నాట్యానికి ప్రాచుర్యం కల్పించేందుకు నటరాజ రామకృష్ణ, కళాకృష్ణ మొదలైనవారు చేసిన కృషిలో భాగస్వామి అయ్యారు. నాట్యం, తబలా, వేణువు, లలిత సంగీతం, గాత్రం మొదలైన కళల్లో తన ప్రతిభను నిరూపించుకున్నారు.

నేటి వికారాబాదు జిల్లాలోని ధారూర్‌లో 1961 ఫిబ్రవరి 11న అడివయ్య, ఈశ్వరమ్మ దంపతులకు దోరవేటి జన్మించారు. ప్రాథమిక దశ వరకు ధారూర్‌లో విద్యాభ్యాసం చేశారు. ఉన్నత పాఠశాల స్థాయిలో వికారాబాద్ మండలం గొట్టిముక్కలలో, పరిగిలో చదువుకున్నారు. పదో తరగతికి చదువు మానేసి, ఒక ఏడాదిపాటు కూలీపనులు చేశారు. అమీనుద్దీన్ అనే గురువు ప్రోత్సాహంతో తాండూరులో ఇంటర్మీడియట్‌లో చేరారు. ఆయన స్వగ్రామం ధారూరు పూర్వ నామం దోరవేటి. ఆ పేరునే తన కలంపేరుగా మార్చుకున్నారు చెన్నయ్య.

సాంస్కృతిక అంశాల్లో ఆసక్తి తండ్రి నుండే దోరవేటికి వారసత్వంగా సంక్రమించింది. ఆయన తండ్రి అడివయ్య జానపద కళాకారుడు. ఊళ్లలో భాగవతాలను, యక్షగానాలను ప్రదర్శించేవారు అడివయ్య. భాగవతాల్లోని ఆధ్యాత్మికత; యక్షగానాల్లోని కథాకథన పద్ధతులు ఆయనలో నరనరాన జీర్ణించుకుపోయాయి. అందువల్లే సహజంగా కళలపై చెన్నయ్యకు ఆసక్తి పెరిగింది. తండ్రి ప్రభావం వల్లే సాహిత్య, ఆధ్యాత్మిక, సాంస్కృతిక రంగాల వైపు చెన్నయ్య అడుగులు వేశారు.

ఆరో తరగతిలోనే రచనా వ్యాసంగాన్ని మొదలుపెట్టిన దోరవేటి ఎనిమిదో తరగతిలోనే 'గజదొంగ గంగన్న' అనే నవల రాశారు. ఇంటర్మీడియట్ స్థాయికి వచ్చేసరికి 'వక్రరేఖలు', 'గురుకులం' అనే నవలలు రచించారు.

పాఠశాల దశలోనే నాటకాల్లో కూడా చురుకుగా పాల్గొనేవారు చెన్నయ్య. 'భక్త కన్నప్ప' మొదలైన నాటకాల్లో ఆయన పాత్ర పోషణ చేశారు. ఉన్నత పాఠశాల దశలో నోట్సు రాసేందుకు నోటు పుస్తకం లేనో చెన్నయ్య పాత నోటు పుస్తకాల నుండి పేపర్లు చించి, అన్నీ కలిపి కుట్టుకున్నారు. అలా తయారుచేసిన నోటు పుస్తకంపై స్వీయ చిత్రకళా పరిజ్ఞానంతో స్వయంగా ముఖచిత్రాన్ని రూపొందించారు. ఆ ముఖచిత్రాన్ని చూసి, విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఆశ్చర్యపోయారు. చిత్రలేఖనంపై ఆయనకున్న ఆసక్తిని గమనించిన చిత్రలేఖన ఉపాధ్యాయులు రామాచారి, సిద్దప్ప ప్రత్యేక తర్ఫీదు ఇచ్చారు. ఆ శిక్షణ ఫలితంగా డ్రాయింగ్ లోయర్, హయ్యర్ గ్రేడు పరీక్షలు విజయవంతంగా పూర్తి చేసుకుని, డ్రాయింగ్ టీచర్ అయ్యేందుకు అర్హత సాధించారు.

అలా సాహిత్య, సాంస్కృతిక అంశాల్లో మొదటి అడుగులు వేశారు దోరవేటి. అంతే ఇక వెనుదిరిగి చూడలేదు. బాల్యంలో మొగ్గ తొడిగిన చైతన్యం అనంతర దశలో పువ్వై వికసించింది. పరిమళాలు వెదజల్లింది.

'బూచాడొచ్చాడు' అనే పిల్లల నవలను; 'మరో శివాజీ', 'అసమాన వీరుడు – అనురాగ దేవత' అనే చారిత్రక నవలలను; 'జీవనది' అనే సాంఘిక నవలను దోరవేటి రచించారు. 'పయనమెచటికోయి', 'కలల కాసారం', 'శంఖారావం', 'నవ భారతం' అనే ధారవాహికలు దోరవేటి లేఖిని నుండి వెలువడ్డాయి. సామాజిక అంశాలతో, గ్రామీణ నేపథ్యంతో, చారిత్రక ఇతివృత్తాలతో, పాఠశాల నేపథ్యంతో, కవుల జీవిత విశేషాలతో అనేక కథలను దోరవేటి రచించారు. అమృత ఝరి, జెర జూస్కో, కాపాడే దేవతలు, నాన్నకు జేజే, కానుక, సంబరం అనే సామాజిక కథల సంపుటాలను ఆయన వెలువరించారు. 'పల్లె' అనే పేరుతో గ్రామీణ నేపథ్య కథలను, 'చరితార్థులు' అనే పేరుతో చారిత్రక కథలను సంపుటాల రూపంలోకి తెచ్చారు. 'ఆచార్య దేవోభవ' ఉపాధ్యాయ కథల సంపుటిని వెలువరించారు. కవుల కథలను 'మన కవులు – మహాకవులు' అనే పేరుతో ఆకట్టుకునే శైలితో గ్రంథ రూపంలోకి తెచ్చారు.

'హృదయ స్పందన' అనే గేయ సంపుటిని వెలువరించారు దోరవేటి. అంతే కాకుండా 'శ్రీ సాయి శతక సంకీర్తనావళి' అనే పేరుతో సంకీర్తనలను కూడా రచించారు. 'అంజలి – 1', 'అంజలి–2' అనే పేర్లతో ఖండకావ్య సంపుటాలను వెలువరించారు. 'నేస్తం', 'బసవ పంచశతి', 'సాంబశివ శరణం', 'విరుల బాట' అనే శతకాలను కూడా ఆయన రాశారు.

పద్య మాధుర్యాన్ని పాఠకులకు వివరించే 'పద్యం– రస నైవేద్యం' అనే వ్యాస సంపుటిని దోరవేటి వెలువరించారు. 'చదవేస్తే' అనే వ్యాస సంపుటితో పాటు భారతీయ, పాశ్చాత్య కళలను పరిచయం చేస్తూ 'భారతీయ కళలు' అనే మరో వ్యాస సంపుటిని కూడా ఆయన గ్రంథంగా తెచ్చారు. 'వికట కవీయం', 'పరమేశ్వరయ్య పంతులు' అనే మరో రెండు వ్యాస సంపుటాలు అముద్రితంగా ఉన్నాయి.

పలు పౌరాణిక, ఐతిహాసిక రచనలు కూడ దోరవేటి చేశారు. 'శరణు బసవ' అనే రచనను గ్రంథంగా వెలువరించారు. 'ప్రభులింగ విభూతి', 'కాశీఖండం' అనే ఆధ్యాత్మిక రచనలు గ్రంథ రూపంలోకి రావాల్సి ఉంది.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను, తెలంగాణ రాష్ట్రంలోను పాఠ్యపుస్తకాలను రూపొందించిన రచయితల్లో దోరవేటి కూడా ఒకరు. పలు రేడియో, టీవీ పాఠాలను కూడా ఆయన రూపొందించారు. లెక్కకు మిక్కిలిగా నాటికలు, గేయ రూపకాలు, బుర్రకథలు, ఏకపాత్రలు మొదలైనవి రాశారు.

స్వయంగా చిత్రలేఖన కళలో నిష్ణాతుడైన దోరవేటి అనేక ఉత్తమ చిత్రాలను గీశారు. బుర్రకథలు వేశారు. నాటకాలు వేశారు. ఆంధ్ర నాట్యంలో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. ఆ కళకు ప్రాచుర్యం కల్పించేందుకు నటరాజ రామకృష్ణ, కళాకృష్ణలు చేసిన కృషిలో భాగస్వామి అయ్యారు. నాట్యం, తబలా, వీణ మొదలైన పరికరాల వాద్య సంగీతంతో పాటు గాత్ర సంగీతంలోనూ ఆయన నిష్ణాతులు. ఈ అన్ని కళల్లోనూ తన విద్యార్థులను కూడా నిష్ణాతులుగా మలచిన ఉత్తమ గురువు ఆయన.

పలు కళల్లో నిష్ణాతులైన దోరవేటిని అనేక సంస్థలు సత్కరించాయి. ఆయన రచించిన 'అమృత ఝరి' కథాసంపుటికి సిద్దిపేటలోని జాతీయ సాహిత్య పరిషత్తువారు ఉత్తమ కథాసంపుటిగా పురస్కారం అందజేశారు. 'హృదయ స్పందన' గేయ కావ్యానికి తాండూరులోని సాహిత్య పరిషత్తు పురస్కారం పొందారు. 'సంబంధం' కథల సంపుటికి రమ్యసాహితీ సంస్థ అవార్డు అందజేసింది. 'పద్యం– రస నైవేద్యం' వ్యాస సంపుటికి ఎన్.సి.ఇ.ఆర్.టి. ప్రథమ బహుమతి ప్రకటించింది. సిద్దిపేటలోని లయన్స్ క్లబ్ దోరవేటిని 'బహుముఖ ప్రజ్ఞాశాలి'గా పురస్కారం అందజేసింది. నోముల కథా పురస్కారం, పద్య సాహితీ పురస్కారం, బి.ఎన్.శాస్త్రి పురస్కారం, సోమ సీతారాములు తెలంగాణ రాష్ట్ర సాహితీ పురస్కారం, ఎస్.వి.ఆర్. పురస్కారం, పాల్కురికి సోమనాథ సాహిత్య పురస్కారం మొదలైన అవార్డులను ఆయన పొందారు. తెలుగు భాషా పరిరక్షణ సమితి 'సాహిత్య కళారత్న' అనే బిరుదుతో సత్కరించింది. తెలగ సాహిత్య కళాపీఠం 'అభినవ దాశరథి' అనే బిరుదును అందజేసింది. రంగారెడ్డి జిల్లా స్థాయి ఉత్తమ సాహితీవేత్తగా ఆయన 2016లో ప్రభుత్వ పురస్కారం పొందారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం 2011లో కీర్తి పురస్కారంతో గౌరవించింది.

నాట్యం, సంగీతం, సాహిత్యం మొదలైన వేర్వేరు రంగాల్లో ప్రతిభావంతుడిగా పేరు పొందిన దోరవేటి సాహిత్య సాంస్కృతిక కృషిపై రాసిన రచనలతో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక ఈ వ్యాస రచయిత సంపాదకత్వంలో రెండేళ్ల కిందట 'విపంచి' అనే ప్రత్యేక సంచిక వెలువరించింది. ఈ సంచిక కోసం 54 మంది కవులు, రచయితలు తమ రచనలను అందించారు. తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి అధ్యక్షులు డా.నందిని సిధారెడ్డితో పాటు ఆచార్య ఎన్.గోపి, డా. కోవెల సుప్రసన్నాచార్య, ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి, డా.ఏనుగు నరసింహారెడ్డి, డా.అమ్మంగి వేణుగోపాల్, దాస్యం సేనాధిపతి, సంగిశెట్టి శ్రీనివాస్, ఆచార్య మసన చెన్నప్ప తదితర ప్రముఖులు వివిధ దృక్కోణాల్లో దోరవేటి కృషిని విశ్లేషించారు.

షష్టిపూర్తి సందర్భంగా దోరవేటికి అభినందనలు.

(ఈ నెల 11న ప్రముఖ రచయిత దోరవేటి షష్టిపూర్తి సందర్భంగా..)

2015, డిసెంబర్ 4న తెలుగు సాహిత్య కళాపీఠం ఆధ్వర్యంలో దోరవేటి రచన "అంజలి–2" ఖండకావ్యం గ్రంథావిష్కరణలో సాంబశివ శర్మ, దొరవేటి, హరికిషన్, బైస దేవదాసు, ఆవిష్కర్త మామిడి హరికృష్ణ, డా॥ తిరునగరి, డా॥ అమ్మంగి వేణుగోపాల్, తూర్పు మల్లారెడ్డి, చిక్కా రామదాసు.





















దేవభూమిలో ఉప్పెన

ఉత్తరాఖండ్‌ను ముంచెత్తిన ఉప్పెనలు
హిమ అందాలే ఆవేశపడిన ఘడియలు
పెల్లుబికిన నందాదేవి హిమనీ నదాలు
దౌడు తీసిన ధౌలిగంగా ఉగ్రరూపాలు
చీకట్లో రిషిగంగా శక్తి కేంద్ర విలయాలు
ఆవేశంతో పోటెత్తిన అలకనందాలు !.
భూతాపం తెచ్చిన అకాల విపత్తులు
బతుకుల్ని కోసిన మంచు చరియలు
పోటెత్తిన ఆకస్మిక హిమ జలప్రళయాలు
కట్టలు తెగిన దుఃఖసాగర ఆనకట్టలు
క్షణాల్లో విధ్వంసమైన ఆశలు ఆవాసాలు
ఊహకందని ఊహించని జలసమాధులు !.
హిమాలయాల్లో జలప్రళయ విలవిలలు
నిప్పులు కక్కిన మంచు చరియలు
కొండల నడుమ చితికిన బతుకులు
బండరాళ్లు కబళించిన జీవరాశులు
గడ్డకట్టిన నిస్సహాయ కన్నీటి ధారలు
మరుభూమిగా మారిన దేవభూమి
ఆపరేషన్ ఆర్మీ చర్యల చేయూతలు
శాంతించాలి హిమాలయ దేవతలు
తోడ్కొని రావాలి చార్‌ధామ్ దీవెనలు
హిమ డేంజర్‌కు చెప్పాలి వీడ్కోలు
చేపట్టాలి పర్యావరణ పరిరక్షణలు
నిలపాలి రుషి పర్వత హిమ శ్రేణులు !

-బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ఉత్తరాంచల్ ఉప్పెన

హిమగిరి నందిని కనుల అరుణిమతో
హిమానీనదం కరిగి ఒరగంగ
ప్రళయ మృదంగ నాదం మ్రోగంగ
శివగంగ ఉప్పెనగా నాట్యమాడంగా
ప్రకృతి క్షణం స్తంభించిపోయింది
మానవాళి మూగగా రోదించింది.
ఎందుకు ఈ విళయ తాండవం...?
ఎవరు విధి వైపరీత్యానికి కారణం...?
భగవంతుని కన్నా గొప్పవాడినన్న అహంకారంతో
సృష్టికి ప్రతి సృష్టి చేయగలనన్న దురహంకారంతో
చిలికిన మానవ మేధో మథనంతో జన్మించిన
సాంకేతిక పరిజ్ఞానం
కాదది అసలైన విజ్ఞానం
మానవాళిని కబళించే హాలాహలం.
కనుమరుగవుతోంది
ప్రకృతి సౌందర్యం కనబడుతోంది
అంతట కాలుష్య వాతావరణం
ఇంధనం సెగలు నింగిని తాకి 'ఓట' పెడితే
సూర్యుని క్రోధాగ్ని కిరణాలు
హిమగిరి శిఖరాగ్రలను తాకితే
కరగవా హిమబిందువులు
ఒరగవా హిమానీనదం ఆకృతులు
ఉప్పొంగవా మెరుపు ఉప్పెనలు
తరలవా మృత్యు కౌగిలిలోకి మానవ దేహాలు.
ఏమైనది మానవ సాంకేతిక పరిజ్ఞానం?
ఆపలేదే ఉత్తరాంచల్ వరద భీభత్సం?
ఓ మనిషి !
కళ్ళున్న కబోదిలా సంచరించకు తరిగిపోతున్న
జీవనశైలిని అవలోకించు
స్వార్థపూరిత జీవితాన్ని పరిత్యజించు
ప్రకృతి ధర్మాలని సంరక్షించు
కాలుష్యం నిరోధానికి కంకణం కట్టు
పర్యావరణ పరిరక్షణకై దీక్ష పట్టు
ప్రకృతి కాంత అప్పుడే పరవశిస్తుంది
పుడమి తల్లి నిన్ను చూసి పులకరిస్తుంది
ప్రళయతాండవానికి స్వస్తి పలుకుతుంది.

- కందాళం రజనీకృష్ణ
సెల్:9487708043

సుధా కాంతులను వెదజల్లిన నానీలు--దాస్యం సేనాధిపతి

సుధా మైత్రేయ తమ నానీల్లో సుధాకాంతులను వెదజల్లారని,ప్రముఖ కవి రచయిత, విమర్శకులు శ్రీ దాస్యం సేనాధిపతి అన్నారు.ఫిబ్రవరి ఏడో తేదీన కరీంనగర్ ఉదయ సాహితీ అధ్వర్యంలో జరిగిన గూగుల్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని సుధా మైత్రేయ రచించిన "నానీల సకినాలు" గ్రంథాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రజతోత్సవం వైపు పరుగులు తీస్తున్న నానీలు అందరినీ ఆకట్టుకునేలా ఓ ప్రక్రియగా దూసుకుపోతుందని" అభినందించారు."ఆచార్య యన్.గోపి గారు సృష్టించిన నానీలను అందరూ ఆదరించడం అభినందనీయమని" అన్నారు."చక్కని భావుకతతో సుధామైత్రేయి రాసిన నానీల్లో ఆమె లోకపరిశీలనం,సామాజిక చింతనం అడుగడుగునా కానవస్తాయని" ప్రశంసించారు."వస్తు ఎంపికలో వైవిధ్యముందనీ,అభివ్యక్తిలో వ్యంగ్యం,చమత్కారం, ఓ విరుపు, ఓ వెరుపు,ఓ చరుపు ఉన్నాయని కొనియాడారు.గజల్ రచయిత్రిగా పేరొందిన ఆమె నానీల సింహాద్వారం నుండి కవిత్వంలోకి అడుగిడడం సంతోషదాయకమని" అన్నారు.విశిష్ట అతిథిగా పాల్గొన్న సాహితీ కారుడు,సినీ దర్శకులు డాక్టర్ ప్రభాకర్ జైనీ మాట్లాడుతూ"సుధామైత్రేయ రాసిన నానీల సకినాల్లో చక్కని కవిత్వముందని" పేర్కొన్నారు."అపరిచిత జనసమూహంలో అప్యాయతలు వెదజల్లే నవ్వుల రాణి సుధారాణి"అని అన్నారు.ప్రముఖ కవి కోట్ల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ "సుధారాణి తమ నానీల సకినాల్లో అలతి అలతి పదాలతో అద్భుత భావాలను ప్రకటించారని అన్నారు.ప్రముఖ కథ,నవలా రచయిత్రి శ్రీమతి అత్తలూరి విజయలక్ష్మి మాట్లాడుతూ "సంస్కారం,వినయం మూర్తీభవించిన సుధా మైత్రేయి తమ నానీల్లో జీవన సత్యాలను ఆవిష్కరించారని" అన్నారు.ఉదయ సాహితి వ్యవస్థాపకులు శ్రీ శ్రీదాస్యం లక్ష్మయ్య మాట్లాడుతూ "నానీల సకిలాలు" లోని కవిత్వంలో సుధా మైత్రేయి తమ కవితా పటిమను ప్రదర్శించారని" కొనియాడారు.కవి ఇరువింటి వెంకటేశ్వర శర్మ గ్రంథాన్ని సమీక్షించిన ఈ సభలో సుధా మైత్రేయి తమ తల్లిదండ్రులు జయప్రద లింగారెడ్డి గారలకు గ్రంథాన్ని అంకితమిచ్చారు.కరీంనగర్ ఉదయసాహితీ అధ్యక్షులు డా వైరాగ్యం ప్రభాకర్ సభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ సాహితీ రంగంలో సుధా మైత్రేయికి ఉజ్వల భవిష్యత్తును ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రంథకర్త సుధా మైత్రేయి మాట్లాడుతూ గ్రంథ రూపకల్పనలో సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శాతవాహన విశ్వవిద్యాలయ పూర్వ ఉపకులపతి ఆచార్య కడారు వీరారెడ్డి ,కార్టూనిస్ట్ మాధవ్ ,కులకర్ణి రమాదేవి ,రఘునాథ రెడ్డి,దా.పత్తిపాక మోహన్,సురేందర్,కాసోజు లక్ష్మినారాయణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని కవులు కవయిత్రులు పెద్ద సంఖ్యలో హాజరైనారు.

కణిక

సాహిత్యం, సామాజిక సేవ, విద్యారంగ వేదిక నిర్వహిస్తున్న
పోటీ ఫలితాలు

'బుధవారం బాధ్వా'

అడ్మిన్: రమాదేవి కులకర్ణి

నిర్వహణ: *డా॥ప్రతికంఠం మాలతీలత*
ఈ సమూహంలో చేరదలచినవారు 8985613123కి మెసేజ్ చేయవచ్చు.

ప్రథమ బహుమతి విజేత

శీర్షిక: **కాటుక కనులే మెరిసిపోయే**

లాలాహి లైర్ లైర్ లై,
లాలాహి లైర్ లైర్,
లాలాహి లైర్ లైర్ లై,
లాలాహి లైర్ లైర్.

మూసిన బడులే తెరుసుకున్నాయ్
పిల్లడా నీ వల్లే
ఆటల స్థలమే మురిసి పోయే
నీ పాదం తీగిలీ.

చాకుపీసు స్పర్శ తగిలి,
పులకరించిపోయినా, నల్ల బల్ల
సంతసించేరా
గోడ మీద చార్టులకు,
ప్రాణమొచ్చినట్టుగా
రెప రెప, లాడినాయిరా.

నా పుస్తకం లో దాచుకున్న
పాఠమే నువ్వురా
క్లాసురుము దద్దరిల్లే
అల్లరే నీదిరా
మొద్దుబారిపోయి ఉన్న,
పాఠశాల బెల్లుకేమో
ఒక్కసారి మోక్షమొచ్చేరా.

మేమేమో నీ వెనకే తిరిగెదమూ
నువ్వింకా మా వెంటే
వుండేదవు

లాలాహి లైర్ లైర్ లై,
లాలాహి లైర్ లైర్,
లాలాహి లైర్ లైర్ లై,
లాలాహి లైర్ లైర్.

గోడమీద వాలి ఉన్న,
బల్లిగాడిలా
తొంగి తొంగి చూసినాము
రోడ్డు పై అలా
నీ బూటు కాలి లెక్క,
ఎదో సప్పుడాయెరా
మనసులేమో చిందులేసే
కోతిముకలా.

మా గుండె గంతులేసే రా
బెత్తమెమో నవ్వేరా
నువ్వు లేని బడి, మాకొద్దురా.

మేం దాచి పెట్టి ఉంచినా
జ్ఞానమంత నీదిరా
బుర్ర నిండా దాచి ఉంచుకోరా
నీ స్వచ్ఛమైన చూపుతో
పాలవంటి నవ్వుతో
మాతో నిన్ను దేవుడే,
కలిపినాడురా
నీ నెత్తి మీద చేయితో
దీవించినానుమురా
ఎదిగి ఎదిగి పోరా, అంత ఎత్తుగా
మురిసి మురిసి పోమా,
మేమంతా ఇక్కడా.

బాగు మోసుకుంటా, బడికి వచ్చినావురా
బోలెడంత సదువు నువ్వు సదివినావురా.

అన్ని అన్ని పుస్తకాలు
మోసినావురా
అమ్మ నాన్న కనులపంట
వయ్యినావురా.

నువ్ బడికి వస్తే చాలురా
నల్లబల్ల నవ్వురా
క్లాసుకందమొచ్చు
తస్సదియ్య.
నీ వేడి వేడి బుర్రలో
నలుగుతున్న దొట్లను
అడిగి తీలుసుకోర ఓఆయ్య.
నీ చేతులోన పెన్నుతో
రాసుకోరా బుద్ధిగా
పుస్తకం లో నీటుగా, రాసిపెట్టారా.
నీ బడి నిన్ను పిలిచేరా, వచ్చి చదువుకోరా
నిన్ను తెచ్చుకుంటానీ, నేరిపించుకుంటాం
వదిలిపెట్టనంటానీ, బంకమట్టిలాగా.

లాలాహి లైర్ లైర్ లై,
లాలాహి లైర్ లైర్,
లాలాహి లైర్ లైర్ లై,
లాలాహి లైర్ లైర్.



-ఉత్కర్ష
91 90004 79057

ద్వితీయ బహుమతి విజేత

శీర్షిక: **పిల్లగా నన్ను మెచ్చరో**

లాలాహి లైర్ లైర్ లై,
లాలాహి లైర్ లైర్,
లాలాహి లైర్ లైర్ లై,
లాలాహి లైర్ లైర్.

అటుకుల వడలె నేనే చేసా
పిల్లగాడా నె య్యి యేసి
వంటలెన్నో నేను నేర్చుకున్న
రుచినే నే చూసి.

ఇంటిల్లిపాదికి మంచి మంచి వంటలు
నేనే చేసి పెట్టనా...
పేచీలు పెట్టక, కామెంట్లు పెట్టక
మీరు తినిపెట్టరా.

నావంటే కాస్త రుచి చూసి చెప్పరా
పొద్దుటేలా నుంచి రాతిరేలా దాకా
వంటి ఇంటిలోన అలసి సొలసి చేసా
ఒక్కరైనా నను మెచ్చరే.

నావంటా మీకు నచ్చినదా
నన్నేను మెచ్చరుగా !!2!!.

గోగునార పులుసు పెట్టి
బొంబి డాయిల ఇగురు పెట్టి
నాటు కోడి పకోడీ చిటికలోన చేసేదా...
నావంట మీకు నచ్చినదా
నన్నేను మెచ్చరుగా !!2!!

ఆవపెట్టి వండినా చాకిరేవు పెట్టినా
మొహమాటం కోసం, ముద్దనోట పెట్టరే
కష్టమైన వంటని ఇష్టంతో చేసినా
నాకు రాక పోయినా, నెట్ లోనే చూసినా.
ముద్ద ముద్దకి ననూమెచ్చరే
టెస్ట్ చూసి నాకు చెప్పరే
ఒక్కసారైనా మారు వేసుకోరే
బుంగమూతి మీకేలా..

కళ్ళనీళ్ళు పెట్టకుండా
ఎక్కిళ్ళు రాకుండా
గుటక గుటక మింగ రే
అయ్యో అమ్మో అనరులే.

నచ్చినట్లు చేసినా
చచ్చినట్లు తినాలే
మారు మాట లాడకుండా
బువ్వ నోట పెట్టాలే.

రొయ్య పొట్టు కూర చేసా
రాతి రంతా నేర్చేసా
కొయ్యబారి పోకుండా
వేడి వేడి ఇస్తరి
పిలుస్తోంది మిమ్మేను.

దిక్కులంట సూడక
వచ్చి లొట్ట లేయగా
నాకు మంచి పేరు వచ్చునే
నాకు వంట చేయ వచ్చులే.

కష్టమైన పనిని
ఇష్టమై చేసినా అందుకే
అందరూ నన్ను మెచ్చిరే...

లాలాహి లైర్ లైర్ లై,
లాలాహి లైర్ లైర్,
లాలాహి లైర్ లైర్,

-కె. శైలజా శ్రీనివాస్
8019736254

మనసు మెచ్చిన మనసు నీవు

మనసు అనే అద్దంలో ఇష్టపడే ఆలోచనలను
అక్షరాలతో అలంకరించిన ప్రతిరూపమే "నీవు"
కలకన్న ప్రతి భావాన్ని
కవితా పుష్పాలుగా మార్చి
పూజించిన ప్రతిఫలమే"నీవు".
మనసు మోసిన నిజాలతో
మౌనంగా జీవించిన
మధురానుభూతి " నీవు".
అక్షరాలా అభిమానాన్ని
ఊపిరిగా మార్చుకొని
ఊహలు కన్న బంగారు స్వప్నం "నీవు".
పరిమళించిన పరిచయంలో
పరవశించిన ప్రతిక్షణానికి
ప్రతిరూపం "నీవు".
అనుకోని అదృష్టంలా
కలిసొచ్చిన చెలిమిలో
మనసు మెచ్చిన మనసు "నీవు".

-చందలూరి నారాయణరావు
9704437247

బడి కళతప్పింది (కథ)

మైదానమంతా పిల్లల కేరింతలతో కోలాహాలంగా ఉంది. కల్లాకపటమెరుగని పిల్లలు స్వచ్ఛమైన మనసుతో ఆనందంతో దాగుడుమూతలు, చెండాట, తాడాట, అష్టాచెమ్మ మొదలైన ఆటలు ఆడుకుంటున్నారు ఆ దృశ్యం కనులవిందుజేయుచున్నది.

రెండు జడల సీత రయ్యునవచ్చె
పిలక జడల పావని పక్కకు పోయే

అంటూ పాటలు పాడుతూ ఆనందంతో గెంతుతూ పరుగులు తీస్తున్నారు

రయ్యుమని దూసుకొస్తున్న స్కూటర్ ని చూసి పిల్లల్లో ఆనందం మరింత ఎక్కువై బెల్లంచుట్టు మూగిన ఈగల్లా అప్పుడే అక్కడకు చేరిన టీచర్ చుట్టూ పిల్లలు చేరారు.

పిల్లలూ బాగున్నారా ! కూర్చోండి, కూర్చోండి ఈరోజు ఎవరెవరి ఇంట్లో ఆకు కూరలు వండారో చెప్పగలరా? ఆ..... టీచర్ మా ఇంట్లో అంటూ రమ్య, రాజు, రోజా, నరేష్ లేచారు. సరే ఏమేమి ఆకు కూరలు వండారో వరుసగ చెప్పండి చూద్దాం. సరే టీచర్ పాలకూర, గోంగూర, వంకాయ ఆ.....ఆ..... వంకాయ ఆకుకూర కాదుగా అంటూ ఆకు కూరలు కాయ కూరగాయల మధ్య తేడాలు నేర్పించేది. గోంగూరను తెలంగాణలో పుంటికూర అని ఇతర ప్రాంతాలలో ఆంధ్రమాత అని కూడా పిలుస్తారు పిల్లలూ ఇది మీకు తెలుసా ? తెలియదు టీచర్ మరి ఆంధ్రపిత అని దేనిని పిలుస్తారు టీచర్ శభాష్ మంచి ప్రశ్న అడిగావ్ గీత ఆంధ్రపిత అని ఆవకాయను అంటారని వంకాయను కూరగాయలలో రారాజు అంటారని వంకాయ వంటి కూర, పంకజముఖి అయిన సీత వంటి భార్య, భారతం వంటి కథ ఉండవని ఒక నానుడి కూడా కలదంటూ మాకు తెలియని విషయాలెన్నో పుస్తకాలు తెరవకుండానే కళ్ళకు కట్టినట్లు చెప్పేది మా శ్రావణి టీచర్.

శ్రావణి టీచర్ ఈ మధ్యే బదిలీ పై మా బడికి వచ్చింది. తనంటే మాకెంతో ఇష్టం. ఒకరోజు పిల్లలూ మీకు దిక్కులు తెలుసా ? అంటూ ప్రశ్నించింది. ఓ.... నాకు తెలుసు టీచర్ అంటూ గోవింద్ మా అమ్మా నాన్నలే మాకు దిక్కు అంటూ సమాధానమిచ్చాడు పిల్లలందరము గొల్లున నవ్వాము. అప్పుడు పిల్లలూ అలా నవ్వకూడదు తాను చెప్పినది కూడా నిజమే దిక్కు అంటే ఆధారం అనే అర్థంలో చెప్పాడు. నేను దిశ అనే అర్థంలో అడిగాను. ప్రస్తుతం మనకు నాలుగు ప్రధాన దిక్కులున్నాయి. అవి తూర్పు, పడమర, ఉత్తరం, దక్షిణం అదేవిధంగా మరో నాలుగు మూల దిక్కులున్నాయి మరి ఇప్పుడు దిక్కులు మొత్తం ఎన్నో చెప్పగలరా? ఓ .... నాలుగు టీచర్, కాదు కాదు ఆరు, కాదు ఐదు చాలు ..... చాలు... ఆపండి మరోసారి ఆలోచించండి . టీచర్ ఎనిమిది అంటూ రమ్య లేచి సమాధానం చెప్పినది. శభాష్ రమ్య అంటూ టీచర్ తనను మెచ్చుకున్నారు. ఇప్పుడు రోజా సూర్యుడు ఉదయించే దిశగా నిలబడి కొంతదూరం ముందుకు నడిచి తన ఎడమ చేతి వైపు తిరిగినది ప్రస్తుతం తను ఏ దిశవైపు తిరిగి నిల్చుందో చెప్పగలరా ? ఓ..... తూర్పు, కాదు కాదు పడమర టీచర్, కాదు కాదు దక్షిణం టీచర్ అంటూ అందరూ ఒకేసారి చెప్పసాగారు లేదు పిల్లలూ తాను ఇప్పుడు ఉత్తరం దిశగా నిల్చుంది అంటూ టీచర్ చెప్పడం పూర్తికాక ముందే రాజు లేచి అవును టీచర్ నిన్న మాకొక ఉత్తరం వచ్చింది అని చెప్పాడు. రాజు నేను చెప్పేది దిశ, వైపు అనే అర్థంలో చెబుతున్నాను నీవు ఉత్తరం, సమాధానం అనే అర్థంలో చెబుతున్నావు మన మాతృభాషలో ఒక పదానికి అనేక పర్యాయ పదాలు, నానార్థాలు ఉన్నాయి అవి అన్ని మీరు తెలుసుకోవలసి ఉంటుంది ఒక పదాన్ని ఏ సమయంలో ఏ అర్థంలో ఉపయోగించాలో మీకు మరోసారి నేర్పిస్తాను అంటూ తాను లేవబోయి కళ్ళు తిరిగి కింద పడిపోయింది. మాకు ఏమిచేయాలో అర్థం కాలేదు సమయానికి డాక్టర్ వచ్చి మీ టీచర్ గారికి ఏమి కాలేదు కాస్త నీరసంతో కళ్ళు తిరిగి పడిపోయారు కాసేపు విశ్రాంతి తీసుకుంటే సరిపోతుంది అని చెప్పాడు. మేమందరం ఊపిరి పీల్చుకున్నాం. సాయంత్రం వరకు అలాగే నీరసంతో మాతో గడిపారు మరుసటి రోజు నిన్న టీచర్ గారు చెప్పిన దిక్కుల గురించి అందరం అందరికీ అర్థమయ్యేలా సూర్యుడికి ఎదురుగా నిలబడి తెలుసుకుంటూ టీచర్ రాకకోసం ఎదురుచూడ సాగాము. తాను మా బడికి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు సెలవు పెట్టినది లేదు ఆలస్యంగా వచ్చినది లేదు ఇదే మొదటి రోజు ఏమి జరిగిందో ఏమో అని మాకు అందరికీ కాస్త భయంగా ఉంది. అంతలో మా గ్రామ పెద్ద ఒకాయన వచ్చి మీ టీచర్ మరో పదిహేను రోజులు బడికి రాదు అని చెప్పారు. ఎందుకు అన్నట్లుగా మా అందరి ముఖాలు తన వైపు ప్రశ్నార్థకంగా చూశాయి. అతను మీ టీచర్ కు కరోనా వచ్చింది అని చెప్పాడు అంతే అప్పటినుండి ఇప్పటివరకు బడి మూతబడి ఉన్నది . మరల ఈ రోజే ఒక్కసారి బడి చూద్దాం అని ఇలా వచ్చా బడి మా రాకకోసం మూగబోయి రోదిస్తున్నట్టుగా అనిపిస్తున్నది. మేము లేక ఊడ్చే వారు లేక అంతా చెట్ల ఆకులతో చెత్తా చెదారం పేరుకు పోయి బడి అంతా కళ తప్పినట్లున్నది.

బడి ఎప్పుడు తెరుస్తారో ఏమో మరల ఎప్పుడు అందరం కలిసి ఈ మైదానంలో ఆడుకుంటామో మా టీచర్ ని ఎప్పుడు కలుసుకుంటామో అనే ఆలోచనలో పడిపోయాను. ఆ.....ఆ..... మీకో విషయం చెప్పడం మరిచిపోయా ఈ కరోనా కాలంలో ఈ మధ్యనే మా పక్క బడి అక్కకు పెళ్ళి చేసినరు. నిండా పద్నాలుగేండ్లు కూడా నిండలేదు అప్పుడే పెళ్ళి ఏంటో అనుకుంటుంటే ఒకాయన అమ్మ అయ్యలు పనికి పోతే పిల్లలను ఎవరు పట్టించుకుంటరు బడి పాటాలేమో ఫోన్లలో వస్తున్నయ్ పిల్లలేమో వేరేవి చూడబట్టిరి వాటితో దారి తప్పబట్టిరి వీరిని పట్టటం కన్న పెళ్ళి చేయడం మేలు అనబట్టిరి. కేంద్రం బేటీ బచావో బేటీ పడావో అని అంటుంది కానీ ఏది ఆడ పిల్లలకు రక్షణ. రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పేరిట లక్షణంగా లక్ష రూపాయలు ఇస్తుంది వాటికి ఆశపడి కొందరయ్యలు దొంగ సర్టిపికెట్లు తెచ్చి ఇట్ల చిన్నప్పుడే పెళ్ళిళ్ళు చేసి మా బతుకులు నాశనం చేస్తున్నరు ఇకనైనా ప్రభుత్వాలు త్వరగా బడులు తెరిచి బడి పిల్లల జీవితాలు కాపాడాతాయని నమ్ముతున్నాను.

-చింతరెడ్డి భాస్కర్ రెడ్డి
9701295200

లోక నైజం...!

డబ్బులు ఎంతిచ్చినా..
ఇంకా చేయి చాచే మనిషి మాత్రం..
విస్తరిలో అన్నాన్ని చాలంటాడు మరి !

సుఖ గాలాన్ని ఎరచూపి..
మనసును ఆనంద తటాకంలో
తానమాడించడమేగా లోక నైజం !

సూర్య కిరణ ఆవేశ తాపానికి..
నోళ్ళు తెరిచిన నేల నెరెలు..
వరుణుడి రాకకై తదేక ఎదురుచూపులు !

నేలను తాకిన చల్లని రుతుపవనాలు..
ఆకసాన మబ్బులను స్పృశించి..
వర్ష దీవెనలు భల్లున కురిపించునుగా !

భూమి పొరల్లో ఎండిన విత్తులు..
వాన నీటి చెమ్మ ముద్దుగా పలకరించ..
గింజ ప్రాణప్రతిష్ఠను చేయునుగా !

విత్తనం గుండె రెండుగా చీలితేనే..
చిరు మె?లకై నింగికేసి తొంగి చూచును..
ఆకాశానికి హరిత బాణాలు విసురును !

మౌనంగా పైకెగిసిన మె?క్క..
ఆకు, మొగ్గ, పువ్వు, కాయ, పండై..
రైతు గాబుల నిండా ధాన్య సిరులుగా చేరును !

పంచభూతాత్మకమేగా దేహం..
మనది ఏదీ కాదని,
మన వెంట ఏదీ రాదని..
మది తలొగ్గక తప్పదు నేటికీ ఎన్నటికీ !

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

సీమ వెతలు

నాగలి చేసిన గాయానికి
పోలము ఏడ్చినది
నిష్పలమైన చెట్లు ఎండిన
తీరు చూసినది
కర్షకుని ఆ స్వేద బిందువు
రాలి ఇంకినది
పాలిపోయిన గింజ బతుకు
మురిగిపోయినది
రాళ్ళు పొదిగిన నేలపై
కూని రాగాలు పలికినవి
మనసు పాడిన పాటలో
భావాలు ఒదిగినవి
కరువు కంట వెతలు పంటై
కన్నీరు ఒలికినది
రాయలేలిన సీమలో
రాళ్ళు మిగిలినవి
రైతుకు బలిమి విరిగినది
చేతికందిన పంట మంటలో
చిక్కిపోయినది
హెచ్చు తగ్గుల వాన ధాటికి
దిక్కు తెలియనిది
కష్టమంతా పంటి కిందికి
రాకపోయినది
మెతుకు లేక బతుకు మొత్తం
పాలిపోయినది
చివరికి రాలిపోయినది
రాయలసీమ వెతలు ఇవి
ఎన్నటికీ తీరిపోనివి
కంటిలో నలుసుగా కడకు
మిగిలిపోతవి
ఎవరికీ కానకుంటవి

-నరెడ్డుల రాజారెడ్డి
9666016636

గెలుపు-ఓటమి

గెలుపోటములు
దైవాధీనాలు కావు
నీ శక్తి సామర్థ్యాలకు గీటురాలు
ఓటమిలేన్ని ఎదురైనా
ఓడిపోనని ఓటమిని
ఓడిస్తానని ఒట్టేసుకో
అందుకు నువ్వెన్ని
ఆటుపోటులను తట్టుకోవాలి
వేడిగా వున్నప్పుడే
సుత్తిదెబ్బపడాలి
నీ గెలుపుమార్గలోం
ఎన్నో గుట్టలుంటాయి
పుట్టలుంటాయి
రాళ్ళు రప్పలు
గోతులు లోయలు
వీటిని దాటగలగాలి
నీ ఆత్మవిశ్వాసమే
నీ గెలుపుకు సోపానం...!

-దోసపాటి వెంకట రామచంద్రరావు
7780594995.

తల నేనే తలారీ నేనే..!

హక్కుల గళానికి అమరిన అరదండమై
ఉరి తాడును హత్తుకునే మొండెమై
కాలం కొయ్యకు వేళ్లాడుతూ
చిరుగుతున్న వస్త్రమై
మిన్నంటి రెప రెప లాడుతున్నా.
కళ్లనీ నాలుకల్నీ భగ భగ మండించే
పంటనై మంటనై మండిన నేను
ఆరుగాలం స్వేదాన్ని ముద్దాడినా..
ఆర్చి పేర్చిన మిర్చీ ఘాటుగా కాటేసిన దృశ్యం
మనసును పంటకు కంచెగా కట్టి
దిష్టిబొమ్మలా వేళ్లాడే దేహం నా దుస్థితి
చక్రమోలే గిర గిరా తిరిగినా
గిట్టుబాటు ధర రాక బోరుమంటూ..
వున్న దగ్గరే కూలబడి ఏడ్వటం నా స్థితి.
ఏపుగా పెంచి సున్నితంగా తుంచి
ఎండబెట్టి గల గలా గంపకెత్తి
బస్తాల్లో బానెడు ఆశల్తో కుక్కి
మార్కెట్ యార్డుల్లో కెత్తే
తల వేళ్లాడదీసిన మిర్చీ ధర
నా భరోసాను ముక్కలు చేసింది
ఎండిన ఎర్రని డొల్లను తుంపితే
రాలిపడ్డ మిరప గింజల్లెక్క
నా మొఖం చిన్న బోయింది
నెత్తిన సూరీడు సూదిమొనతో గుచ్చినట్టు
సురుక్కు సురుక్కున పొడుస్తున్నా
నా మదిలో తొలుస్తున్న దొక్కటే
పంటంతా నా చెమట తూకానికైనా అమ్మాలి
చిల్లుపడ్డ కుండలో నీళ్లాగ నట్లే
మా బతుకెప్పుడూ నీరుగారుతూనే వుంది.
విపణి శక్తులూ ప్రకృతి విపత్తులూ
తల తాకట్టు పెట్టుకొమ్మన్నై
అన్నీ మమ్ముల్ని అమ్ముడు పొమ్మన్నై
అన్నీ మమ్ముల్ని అవమానించినై
పంటను మా గుండే మంటనూ
నిలువునా తగల బెట్టుకోమన్నై.
వ్యవసాయానికి వెన్నుముకనై
అన్న పూర్ణదేశంలో రాజునై రారాజునై
అక్షర పుటల్లో వర్ధిల్లిన నేను
ఇప్పుడు చేతుల్ని నెత్తిమీద
చరుచుకుంటూ ఏకరువు పెడుతున్నా
మిరప పండ్లను కస పిస
రోట్లో నూరిన కారం లెక్క
నిఖార్సుగా భగ భగ మండుతున్నాయ్
మా కళ్లు మా ఒళ్లూ..ఏ దొమ్మీ చేయకున్నా..
మా చేతులు సంకెళ్లు తొడుక్కున్నై
ఎంత చెమట చిమ్మినా మా దోసిళ్లు
పంట మూల్యాన్ని ఎత్తుకోక పాయే..
దళారుల దాష్టీకాలకు
మర్కెట్ మాయాజాల పంజాలకు
బలిపీఠంపై మోకరిల్లే తల నాదే కావచ్చు
కానీ..కానీ..ఇప్పుడు తలారీ నేనే..!

-కటుకోర్వుల రమేష్
సెల్:9949083327

మెరుపులు

నీటి ఫిరంగులు
రాలుతూ వున్న
రైతుల దేహాలు
తూట్లు పడుతున్న !!.
కాషాయం మనసు
కరగడం లేనేలేదు
కమలం పెద్దమనసు
చేసుకోవడం లేదు !!.
ఉద్యమించే రైతులపైన
భాశ్వగోళాల పేల్లులు
సాగుచట్టాలు తిరస్కరించిన
రైతుబిడ్డలపై లాఠీలదెబ్బలు !!.

-రాసమొళ్ల చంద్రయ్య
7981781349

సారం

కొండలైనా
కరిగిపోతాయి
కూర్చొని తింటే
ఇది ఆర్థికసూత్రం,
తిని , కూర్చుంటే
కొండలా పెరిగిపోతావు
ఇది ఆరోగ్యమంత్రం
ఒళ్ళువంచమనేది
రెండింటి సారం!

-డా.కాసర్ల నరేశ్ రావు
9441406252

ఎప్పుడు.... ఎప్పుడు?

ఏమయింది మీకు?
ఎర్రకారం తిన్న కడుపుమంటలు
ఎగిసిపడకుండా ఆపేసిందా
గొంతులోకి జారిన తీపి గరళం.

మీకోసం మేమంటూ
మావాడివే నువ్వంటూ
ఊకదంపుడు దంచి
ఊరి చివర చోటిస్తుంటే.

పెగలడం లేదా నీ గొంతుక
ఊరి పొలిమేరలే మా బ్రతుకులా
బొడ్రాయి మీద పంచాయితీ మాకెపుడని
దిక్కులు పిక్కటిల్లేలా అరవలేరా.

ఎంతమంది సంఘసంస్కర్తలు
ఎంతమంది మహాకవులు
ఎంతమంది మహానుభావులు
మీకోసం పోరాడి పోరాడి మరణించారు.

చేతిలో కాసుచూసి మురిసిపోయి
మందుగుక్కన గతం మరిచిపోయి
నిచ్చెనమెట్టుగ మారి నీవు
ఎవడినో గద్దెనెక్కిస్తావు.

చలిచీమలై జట్టుకట్టి
ఉక్కుపిడికిలి బిగబట్టి
సింహాలై గర్జించే రోజెప్పుడు
తలారీలు తలలెత్తి
శిలాశాసనాలు వ్రాసేదెపుడు...
రథసారథివై జగతి రథాన్ని
ప్రగతివైపు నడిపేదెపుడు?

-శింగరాజు శ్రీనివాసరావు
9052048706

మధుర జ్ఞాపకం

నేరి పండ్లు తెంపుదామని
చెట్టెక్కినాను నేను
కొమ్మలు నన్ను కౌగలించుకున్నాయి
అబ్బా! ఒళ్ళంతా ముద్దుల గాట్లు.
తియ్యని తేనె త్రాగుదామని
తేనె తుట్టె దగ్గరకు వెళ్ళాను
ధ్వనితో స్వాగతం పలికినాయి
అబ్బా!ఒళ్ళంతా ముద్దుల గాట్లు
చలి పెడుతున్నదని
గొంగడి కప్పుకున్నాను
గొర్రెబొచ్చు కౌగలించుకుంది
అబ్బా!ఒళ్ళంతావెచ్చని ముద్దుల గుర్తులు

-జాధవ్ పుండలిక్ రావు పాటిల్
9441333315

మౌనం వీడు

కదలని శిలవై పలకవేం..
కరుకుమాటల కత్తులు
సుతిమెత్తని గుండెలోకి సూటిగా దిగుతుంటే...

నిర్లక్ష్యపు పోకడ నిలువెల్లా దహిస్తున్నా చలించవేం...
నింగిన వెన్నెల మొలిచేవరకు
నిర్విరామంగా యంత్రమై శ్రమిస్తూ కూడా...

ఉత్తమస్థానపు పీఠమెక్కించకున్నా ఉద్వేగం ప్రదర్శించవేం...
ఉద్యోగినివైనందుకు
ఉడుకుమోత్తనపు చూపులు ప్రసరిస్తున్ననూ...

మౌనమే ఆభరణమంటూ మిన్నకుంటావేం...
నిన్ను ఆవహించిన అచేతనమై అస్థిత్వాన్ని
ఆమాంతం మింగేస్తుంటే.....

మనసులో భావానికి వాహకం కాలేక
మూసుకుపోయిన పెదాలకు
పదాలునేర్పించు ఇకనైనా...
మౌనపుదుప్పటి కింద కుములుతున్న
మస్తిష్కభారాన్ని తగ్గించగా....

-స్వప్నకృష్ణ
9440536669

నిజాన్ని ప్రేమిస్తేనే "మనసు"

చిన్న జీవితంలో
గొప్ప సంపద "మనసు"

అనుభవించలేని ఈ ఆస్తి
మిగిల్చిన పేదరికంతో
మనిషి ఎంత గొప్పవాడైనా
ఎంతో చిన్నవాడే.

ఉందొ లేదో తెలియని జన్మకు ముందు
అన్ని తెలిసిన ఆశ
ఒంటరి కావడం అమాయకం..

పుట్టుకలో ప్రేమ
పెరుగుటలో ఆశ
రెండు కళ్ళుగా లోకంలో

మనసుకనిపించిన నిజాన్ని
ప్రేమిస్తేనే "మనసు".
మనిష బుగుపించిన లోకంలో
జీవిస్తేనే "జీవితం".

-చందలూరి నారాయణరావు
9704437247

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక, దర్పణం సాహిత్య వేదిక సంయుక్తంగా ప్రతిరోజూ ఒక అంశం ఇచ్చి కవిత్వ రచన చేయిస్తున్నాయి. కవిత్వాన్ని నిరంతరం సాధన చేయిస్తున్నాయి. కవులు రాసిన పద్యాలు, వచన కవితలు, గేయాలను విశ్లేషించి; మెరుగు పరచుకోవడానికి ప్రతిరోజూ సూచనలు, సలహాలు ఇవ్వడం జరుగుతోంది. ఈ దైనందిన కార్యక్రమంలో భాగంగా 'గుండె ప్రయాణం' అనే అంశంపై పలువురు కవులు తమ కవితలను పంచుకున్నారు. 'గుండె ప్రయాణం' అనే అంశంపై వచ్చిన కొన్ని కవితలను 'నేటి నిజం' పాఠకుల కోసం ప్రత్యేకంగా అందిస్తున్నాం.. - సంపాదకులు

అంశం వివరణ: ఇటీవల హైదరాబాదులో ఒక ఆసక్తికరమైన సంఘటన జరిగింది. బ్రెయిన్ డెడ్ అయిన రోగి నుండి గుండెను మరో రోగికి అమర్చేందుకు మెట్రో రైలులో తరలించారు. ఎల్.బి.నగర్ లోని కామినేని హాస్పిటల్ నుండి జూబ్లీహిల్స్ లోని అపోలో హాస్పిటల్ కు మెట్రో రైలులో ఆ గుండెను తరలించడం విశేషం. ఆ సంఘటన ఈ కవితాంశం.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సాహిత్య వేదిక & దర్పణం సాహిత్య వేదిక వాట్సాప్ సమూహం ఏకాంశ కవిత్వం నిర్వహణ:
డాక్టర్ రాయారావు సూర్యప్రకాశ్ రావు, 9441046839

గుండెలో గుండెలతో గుండె ప్రయాణం

గాంధీతో పుట్టినరోజు పంచుకుని
నెహ్రూ తర్వాత పదవిని పొందిన
ఉన్నత హృదయుడి పేర
వెలసిన ప్రాంతం నుండి
ఎత్తైన జూబ్లీ గుట్టల పైకి
గుండె ప్రయాణం.
ఆకాశమంత ఎత్తైన హృదయ
ఆకాశయానం
ఉప్పల్ స్టేడియం కోలాహలం గుర్తుచేసుకుంటూ
భూభౌతిక పరిశోధనా సంస్థ దగ్గర
వాతావరణ వివరాలు చూస్తూ
తార్నాకలో
ఉస్మానియా విద్యార్థుల స్వప్నాలను కంటూ
మెట్టుగూడను దాటి హృదయ ప్రయాణం
కవాతు మైదానంలో
సైనికుల బూట్ల చప్పుడుకూ
లబ్-డబ్ చప్పుడుకూ
అనునాదం ఉంటుందా అని ఆలోచిస్తూ
ప్రసిద్ధి చెందిన పారడైజ్ బిర్యానీ
ఘుమఘుమలను ఆస్వాదిస్తూ
పాత ఎయిర్ పోర్ట్
ఒకప్పటి వైభవాన్ని నెమరువేసుకుంటూ
బేగంపేట పబ్లిక్ స్కూల్
పాత విద్యార్థుల పేర్లు వింటూ
గుండె ప్రయాణం.
గుండెలో గుండెలతో
గుండె ప్రయాణం
మెట్రోకూ గుండె ఉందని నిరూపిస్తూ
వైద్యుల గుండెల సున్నితత్వాన్ని చూపిస్తూ
నగర వీధుల గుండా
గుండె ప్రయాణం.

- డా. రాయారావు సూర్యప్రకాశ్ రావు,
9441046839

విశాల హృదయాలు

ఏమి తెచ్చారనో
ఏమి మోసుకుపోతారనో
సరిహద్దు గీతలని
అహంతో రుధిర మయం చేస్తూ
భూమాత సహనం తోనే ఆటలాడుకుంటూ
కాలచక్ర గతిని మార్చుతూ
ప్రాణం విలువని శూన్యం చేసే
మూర్ఖులున్న ఈ కలియుగం లో...
ఒక ఊపిరితో జత వీడిన హృదయ సవ్వడులను..
మరో ఊపిరితో
శ్రుతి కల్పదానికి
దాతృత్వం చూపిస్తున్న
ఆ విశాల హృదయాలను వీక్షిస్తూ ఉంటే
నా నయనాలు ఆనంద బాష్పాలు ను కురిపిస్తూ.
భానుని కిరణాలకి లోకాన్ని వీక్షిస్తూ
తనని తాను మరిచిన చర్మచక్షువులు
మానవత్వ పరిమళ వర్షము లో తడిసి
తెలియని ఆనందము లో
మురిసి పోతున్నాయి..

-శ్రీదేవి సురేష్ కుసుమంచి,
70327 60484

ఆగని పయనం

ఎంతటి చిత్రం !
ఈ పరకాయ ప్రవేశం
ఆరెగూడెం నుంచి సాగిన పయనం
ఆగే గుండెలోకి దూరిన వైనం
రెక్కల కష్టం చేసి బ్రతుకు పట్టాలపై
పట్టీలు కొట్టిన ప్రాణం
చుక్ చుక్మని మెట్రో పట్టాలెక్కి
పరుగులు పెట్టిన గుండె ప్రయాణం
లబ్ డబ్మని కాలంతో వేగంగా
దూరాన్ని దగ్గర చేసి
కొడిగడుతున్న ప్రాణంలోకి
గుండెకాయ ప్రవేశం
వైద్యశాస్త్రానికే మకుటం
సృష్టికే ప్రతి సృష్టి చేసిన
వెలకట్టలేని వైద్యుల నైపుణ్యం
అద్భుతం
అవయవ దానం చేసిన
మరపురాని మానవత్వం
అమూల్యం
బాధ్యతాయుతమైన
అధికారుల అంకితభావం
అమోఘం
అన్నీ వెరసి
అచేతన దేహం వీడి
ఆగని గుండె చప్పుడు!
ఆగని గమ్యం చేరెనిప్పుడు!!.

-డా.రానవేయిన రమేష్,
9849294694

పరుగెలిత్తిన గుండె

అయినవారిని పోగొట్టుకుని
గుండె చెరువై
దుఃఖ సముద్రంలో ఈదులాడుతున్నా
ఒక కుటుంబం హృదయస్పందన
వేరొక ప్రాణికి నిండు జీవితం!!.
గుండె ప్రయాణం
దేశ చరిత్రలో ఒక అద్భుతఘట్టం
భాగ్యనగరానికి
పట్టిన భాగ్యం!!.
కామినేని నుండి
అపోలోకి
రెండు ఆసుపత్రుల
అనుసంధానం
మెట్రో హరిత చానల్
ద్వారా
ట్రాఫిక్ వలయాన్ని అధిగమించి
అద్భుత
లక్ష్యాన్ని చేరుకున్న
అపూర్వఘట్టం!!.
ఆధునిక వైద్య శాస్త్రం
అద్భుత ఆవిష్కరణ
గుండెకు గుండె అమర్చే అపరబ్రహ్మలు
మన వైద్యులు!!
ఒక కుటుంబం వదాన్యత
ఇంకొకరి జీవితంలో
వెలుగు దివ్వెలు
అవయవదానం
అద్భుతకార్యం
గుండెల్లో రైళ్లు పరుగెత్తటం విన్నాం
రైల్లో గుండె పరుగెత్తటం చూస్తున్నాం!!
ఇంతటి మహత్కార్యం చేసిన
ఆసుపత్రి సిబ్బంది
పరుగులు పెట్టించిన
మెట్రో సిబ్బంది
సహనం సాహసం
పరిమళించిన
మానవత్వం
కురిసిన అభినందనల
వర్షం!!

- పరిమి వెంకట సత్యమూర్తి,
9440720324

ప్రాణ దాత

బ్రెయిన్ డెడ్‌తో మరణమొందిన
రైతు బిడ్డ నర్సి రెడ్డి !
తాను పోయినా తన ఆనవాళ్లు
విడచి వెళ్లిన ధన్య జీవి !!.
చెదిరి పోయిన గూడులో
ఒదిగి వున్న గుండె పిట్ట
కొత్త గూటికి చేరే
మార్గమొకటి ఎంచి నారు
తలలు పండిన వైద్య బృందం.
అందుకొరకు అంబులెన్సు
దూసుకెళ్ళే మెట్రో రైలు
ఎంతగానో సాయం.
ఒక్క కడుపున పుట్టకున్న
ఒక్క గడపను పెరుగకున్న
ఒకరి నొకరు ఎరుగకున్న
అచేతనమైన ఆ అన్నదాత
మరొకరికి జీవ మిచ్చిన
ప్రాణ దాత !

- రామకృష్ణ చంద్రమౌళి,
9666656687.

హృదయ స్పందన

ఒక వ్యక్తి మరణం...!
మరో వ్యక్తికి జీవనం...!!
ఒక వ్యక్తి గుండె ఆగితే...
ఆ కుటుంబానికి తీరని లోటు...!
అదే గుండె ఇంకో వ్యక్తికి
జీవం పోస్తే...
ఆ కుటుంబానికి
లేదు... లోటు...!!.
ఆ మధ్య
ఒక తమిళ తమ్మి గుండె
రక్షక భటులు ఏర్పాటు చేసిన
గ్రీన్ కారిడారులో
అపత్కాల వాహనంలో
45 నిమిషములు
ప్రయాణించి ఒక ఆంధ్రుడికి
ప్రాణం పోసింది...!
ఒక తల్లి గుండె కోత...!
మరో తల్లికి గండె నిబ్బరం చేసింది...!!.
నిన్నటికి నిన్న
మోత్కూరు వాసి
అన్నదాత నరసింహారెడ్డి
నృసింహస్వామి అవతరామెత్తి
అవయవదానం చేసి
అన్నదాత అనే పదానికి సార్థకత చేకూర్చి
విగతజీవులకు జీవంపోసి
ప్రాణదాత అయినాడు...
మనసుల్ని కదిలించిన గుండె ప్రయాణం...!.
మనసున్న ప్రతి మనిషిని కదిలించింది...!
కంట తడి పెట్టించింది...!!
లబ్ డబ్ లబ్ డబ్ అని
మెట్రో రైలులో శబ్దం చేస్తూ
హృదయ స్పందన వినిపించింది...!!
అవయవ దానం చేయండి...!
మరణం తర్వాత కూడా
సజీవంగా ఉండండి.!!.



-పులేందర్ కస్తూరి,
9396814561

గుండె పయనం

మానవత్వమింకా అడుగంటలేదు..
దానగుణమింకా దయనీయ పరిస్థితిలో లేదు..
అవును..
ఒక అపురూపం
లబ్ డబ్ మంటూ..
మెట్రో ఒడిన సాగించిన పయనం..
కొనసాగించింది ఒక ప్రాణాన్ని నిండుగా..
అద్భుతమది..
ఆశ్చర్యమది..
గుప్పెడంత మనసు
ఒక గూటినొదిలి
మరో గూటికి చేరే వేళ..
ఉత్కంఠభరితమే అంతా..
ఆరిపోయే దీపాన్ని వెలిగించి
ఆనందపు పువ్వుల్ని పూయించిన
వైద్యబృందమంతా..
ఇరు కుటుంబ గుండెల్లో దేవుళ్లే.

- శ్రీలతరమేశ్ గోస్కుల,
7013943368

మానవత్వం మోసిన పల్లకి

పిండదశ మొదలు
మహాప్రస్థానం వరకు
జనన మరణాల మధ్య
నడక లయబద్ధమై
మనిషి నిదురించినా వీడని తోడై
నిర్విరామంగా, నింపాదిగా సాగే
హృదయ ప్రయాణం
వేగమేపుడూ కోరలేదు .
తోడు దొరికిన ప్రణయవేళనైనా
ఉబ్బితబ్బిబ్బయిన
ఆనంద ఘడియలైనా
ఆవేశకావేశాలు, ఆక్రందనలోనైనా
కాస్త ఉప్పోగిందేమో
ఎగిసిపడిందేమోగానీ
వడిగా ఎప్పుడూ ఉరకలేయలేదు.
అపస్మారకం లోకి జారుకున్న
తనతోడుతో బంధాన్ని
అకస్మాత్తుగా విడదీసి
స్పందనల మధ్య సంధి సమయాన్ని
క్షణాలనుండి నిముషాలకు మార్చి
అవతలి దరికి ఒక్కుడుటన
చేరమంటే లయను మరచి
మళ్ళీ లయను అందుకునే
వేగపు ప్రయాణానికి
ఎంత తల్లడిల్లిందో
ఆ మెత్తని హృదయం.
దారిపొడుగునా జయజయ ధ్వానాల
హోరిచ్చిన జోరో లేక
మానవత్వం మోసిన పల్లకీ
ప్రయాణం ఇచ్చిన హాయో
గమ్యం చేరాక చూసుకుంటే
మళ్ళీ మొదలైంది
ఆ లయబద్ధమైన హృదయం నడక
మనషిలోని మానవత్వం సాక్షిగా
మరో మనిషి తోడుగా.

- సౌదరి మోహన్ గౌడ్,
9440464503

కొత్త ఊపిరి

విధి ఆ

జనవరి 17

జ్ఞాపకాలు

జనవరి17, 2019న రవీంద్రభారతి కాన్ఫరెన్స్ హాలులో తేజ ఆర్ట్ క్రియేషన్స్ ఆధ్వర్యంలో కోరుప్రోలు మాధవరావు తెలుగు గజల్ సంపుటి "మాధవ మందారాలు-2" ఆవిష్కరణ సభలో డా॥పోరెడ్డి రంగయ్య, తుమ్మూరి రాంమోహనరావు, ఇరువింటి వెంకటేశ్వర శర్మ, జైస దేవదాసు, కోరుప్రోలు మాధవరావు, ఆవిష్కర్త మామిడి హరికృష్ణ, డా॥ సంగనభట్ల నర్సయ్య, ముకుంద సుబ్రహ్మణ్య శర్మ, తాళ్ళపల్లి మురళీధర్ గౌడ్, ఎస్వీ రఘువీర్ ప్రతాప్.

"మాధవ మందారాలు-2" రచయిత కోరుప్రోలు మాధవరావు దంపతులను సత్కరిస్తున్న నేటినిజం దినపత్రిక సంపాదకులు జైస దేవదాసు, రాష్ట్ర సాంస్కృతికశాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ తదితరులు.

జనవరి 18

జ్ఞాపకాలు

జనవరి 18, 2012న త్యాగరాయ గానసభలో 'నేటినిజం' దినపత్రిక సౌజన్యంతో నిర్వహించిన "రంజని-విశ్వనాథ పద్య కవిత" 'రంజని-కుందుర్తి అవార్డు కవిత'ల ప్రత్యేక సంచికను ఆవిష్కరించిన జ్ఞానపీఠ అవార్డు గ్రహీత డా॥సి. నారాయణరెడ్డి. వేదికపై యం.వి.రమణ, జైస దేవదాసు, డా॥నాళేశ్వరం శంకరం, రాపాక ఏకాంబరాచార్యులు, కళా వేంకటాదీక్షితులు, చీకోలు సుందరయ్య.

జనవరి 18, 2012న త్యాగరాయ గానసభలో 'నేటినిజం' దినపత్రిక సౌజన్యంతో నిర్వహించిన "రంజని-విశ్వనాథ పద్య కవిత" 'రంజని-కుందుర్తి అవార్డు కవిత'ల సభలో విజేతలతో వేదికపై ఎం.వెంకటరమణ, జైస దేవదాసు, డా॥ నాళేశ్వరం శంకరం, డా॥సి. నారాయణరెడ్డి, రాపాక ఏకాంబరాచార్యులు, చీకోలు సుందరయ్య, దీక్షితులు.

జనవరి 19

జ్ఞాపకాలు

జనవరి 19, 2014న త్యాగరాయ గానసభలో " స్నేహ పరిమళాలు" కథానికల సంపుటి ఆవిష్కరణలో ఎస్వీ రఘువీర్ ప్రతాప్, వి.పి.చందన్‌రావు, డా॥కళా దీక్షితులు, నేటినిజం దినపత్రిక సంపాదకులు జైస దేవదాసు, రచయిత్రి గరిశకుర్తి శ్యామల, ఆవిష్కర్త డా॥సినారె, డా॥ జె.చెన్నయ్య, డా॥ ముదిగంటి సుజాతారెడ్డి, రఘుశ్రీ, ముత్యం రెడ్డి, రత్నాకర శర్మ.

జనవరి 18

జ్ఞాపకాలు

జనవరి 18, 2018న బాసరలో డా॥ మూడ నాగభూషణం గుప్త నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర స్థాయి సాహితీ పురస్కార సభలో పురస్కార గ్రహీతలతో మూడ నాగభూషణం గుప్త దంపతులు, డా॥ఎన్.గోపి, జైస దేవదాసు, డా॥ అమృతలత, డా॥పోరెడ్డి రంగయ్య, తదితరులు.

వ్యాసపురి కన్యకా పరమేశ్వరి చారిటబుల్ ట్రస్టు బాసర 26వ వార్షికోత్సవంలో నేటినిజం దినపత్రిక సంపాదకులు జైస దేవదాసును సత్కరిస్తున్న ట్రస్టు చైర్మన్ మూడ నాగభూషణం గుప్త, డా॥ ఎన్.గోపి, డా॥ అమృతలత, డా॥ ఆదువాల సుజాత.

పాలరైతులకు అదనంగా మరో రూపాయి పెంపు

హైదరాబాద్, ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): పెరుగుతున్న నిర్వహణ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకుని తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమాభివృద్ధి సహకారం సమాఖ్య విజయ తెలంగాణ డెయిరీ రైతులకు చెల్లించే పాల సేకరణ ధరను ఒక రూపాయి చొప్పున పెంచాలని నిర్ణయించింది. ఇది ప్రభుత్వం ఇస్తున్న లీటర్ నాలుగు రూపాయల ప్రోత్సాహ కానికి అదనం. ఈ నిర్ణయం వల్ల సంవత్సరానికి లక్ష మందికి పైగా విజయా తెలంగాణ డెయిరీ పాడి రైతులు ప్రయోజనం పొందుతారని సంస్థ చైర్మన్ లోకా భూమారెడ్డి తెలిపారు.

విజయ తెలంగాణ డెయిరీ ద్వారా అదనంగా సంవత్సరానికి కనీసం 12 కోట్ల రూపాయల పాల బిల్లుల రూపంలో రైతులకు చెల్లిస్తామన్నారు. లీటర్‌కు 4 చొప్పున ప్రోత్సాహక బకాయిలు ఇటీవల పూర్తిగా చెల్లించిన నేపథ్యంలో ప్రస్తుతం పెంచుతున్న లీటర్‌కు ఒక రూపాయితో ఇతర ప్రైవేటు , కో ఆపరేటివ్ డెయిరీలతో పోలిస్తే విజయ తెలంగాణ డెయిరీ అందరి కంటే ఎక్కువగా పాల ధరను చెల్లిస్తుందని అన్నారు.

నిత్యస్మరణీయులు

-దోరవేటి
సెల్:9866251679

వర్ధమాన మహావీరుడు

ధరణి నహింస, సత్యము, నది అపరిగ్రహ, బ్రహ్మచర్య, మ
స్థిరమగు జీవితంబునను స్థేయము వీడి చరించుటొప్పుగన్
వరమగు నిట్టిరీతి వ్రతపంచకమున్ వహియించి జీవనా
ధ్వరమును నిర్వహించుటయె ధన్యమటంచును దెల్పినావయా!

సమ్యక్ దర్శనమును మరి
సమ్యక్ జ్ఞానమును గలిగి, శక్తిమయుండై
సమ్యక్ జీవన మందిన
సమ్యక్ పురుషుడె దైవసమడన్న జినా!

జీవుడు దుష్టచింతనము సేయక, లోపలి శక్తియుక్తులన్
పావనమైన కార్యముల వాడుచు భవ్య సుభావ్యకంబునన్
త్రోవను సాగిపోయినను దుస్తర మార్గిగ మారుకొంతడే
దేవుడు; పేడు పేరుగను దేవుడటంచును దెల్పినా విలన్.

ఇరువది నాలవ తీర్థం
కరుపై భువి జైనమతము ఘనతను నిలిపే
పరమాత్మ సద్గుణ వి
స్తరుడ మహావీర! నీకు శతవందనములే!

విప్ర ఫౌండేషన్ ప్రారంభించిన చినజీయర్ స్వామి

సమాజసేవలో పాల్గొనడంపై అభినందనలు

రంగారెడ్డి,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): విప్ర ఫౌండేషన్ వెబ్‌సైట్, లోగోను పరమహంస పరివ్రాజకాచార్య త్రిదండి శ్రీశ్రీశ్రీ చినజీయర్ స్వామి ఆవిష్కరించారు. శంషాబాద్ ముచ్చింతల్ చినజీయర్ స్వామి ఆశ్రమంలో తీర్థగోష్ఠి సందర్భంగా విప్ర ఫౌండేషన్ చైర్మన్ వల్లూరి పవన్ కుమార్ ఆధ్వర్యంలో విప్ర ఫౌండేషన్.కామ్ వెబ్ సైట్, లోగో ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా స్వామి వారు మాట్లాడుతూ.. సమాజ సేవలో భాగంగా ఫౌండేషన్‌ను స్థాపించి వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ ఆధ్యాత్మిక, ధార్మిక, సంప్రదాయ విషయాలను విస్తృత పరచడం కోసం 'విప్ర ఫౌండేషన్.కామ్' ప్రచార మాధ్యమం ద్వారా ప్రపంచానికి తెలియపరచడం జరుగుతుంది. దీనికి స్వామి వారి ఆశీర్వచనములు ఉంటాయన్నారు. విప్ర భవన నిర్మాణానికి సొంతంగా భూమిని సమకూర్చుకోవడం గొప్ప విషయమన్నారు. నిర్మాణం త్వరితగతిన పూర్తయి బ్రాహ్మణులందరికీ ఉపయోగంలోకి రావాలని సూచించారు. హిందూ మతం పరమ పవిత్రమైందన్నారు. ఈ ప్రపంచంలో గోవు, బ్రాహ్మణుడు హైందవ సాంప్రదాయనికీ మూలమన్నారు. వీటితో పాటు అన్ని వర్గాల సమాజ సేవా కార్యక్రమాలలో ఫౌండేషన్ ముందుండాలని కోరారు. వెబ్‌సైట్ రూపకల్పనలో యారిడి నిఖిల్ కృష్ణిని స్వామిజీ కొనియాడారు. విప్ర ఫౌండేషన్ చైర్మన్ వల్లూరి పవన్ కుమార్ మాట్లాడుతూ.. జీయర్ స్వామి ఆశీర్వచనములతో వారి చేతుల మేదుగా ఈ వెబ్‌సైట్, లోగో ప్రారంభించడం పూర్వజన్మ సుకృతమన్నారు. ఈ కార్యక్రమంలో ఋగ్వేద పండితులు వోలేటి వంశీ కృష్ణ, సంస్థ ప్రతినిదులు విన్నకోట రాజ్ కుమార్, మోత్కూరి సాయి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాలో పెద్ద ఎత్తున పూర్తి కావచ్చిన రైతువేదికలు

రైతులను సంఘటిత పరిచేందుకే అంటున్న మంత్రులు
వేదికల ద్వారా రైతులకు ఆధునిక వ్యవసాయంపై అవగాహన
విత్తనాలు, ఎరువుల, పంటలు, అమ్మకాలకు వేదిక చేయాలన్న సంకల్పం

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): తెలంగాణలో పెద్ద ఎత్తున రైతు వేదికల నిర్మాణం సాగుతోంది. అలాగే వాటి ప్రారంభోత్సవాలు కూడా సాగుతున్నాయి. రైతులను సంఘటిత పర్చేలా వీటిని నిర్మిస్తున్నామని సిఎం కెసిఆర్ ఇప్పటికే ప్రకటించారు. రైతులను ఒక చోటికి చేర్చి సంఘటితపరిచేందుకు, తద్వారా రైతువేదికలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తున్నది. ఈ వేదికల్లో నెలకు కనీసం ఇరవై రోజుల పాటు రైతులు సమావేశ మయ్యే విధంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రణాళికలను తయారుచేస్తున్నది. రైతు వేదికల కేంద్రంగానే వ్యవసాయ విస్తీర్ణాధికారులు ఇకమీదట తమ విధి నిర్వహణ చేపట్టనున్నారు. ప్రతి 5 వేల ఎకరాలకు ఒక క్లస్టర్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఒక్కో క్లస్టర్‌లో మూడు నుంచి ఐదు వరకు గ్రామాలున్నాయి. ఒక్కో క్లస్టర్‌కు ఒక వ్యవసాయ విస్తీర్ణాధికారిని ప్రభుత్వం నియమించింది. ప్రతి క్లస్టర్‌లో ఒక రైతు వేదికను నిర్మించాలని భావించి ఒక్కో వేదికకు 22 లక్షల రూపాయలను మంజూరు చేసింది. లక్షలు వెచ్చించింది వాటిని వృథాగా ఉంచేందుకు కాదని, వాటిని వందకు వంద శాతం సద్వినియోగం చేసుకునే విధంగా ప్రభుత్వం విధి విధానాలను రూపొందిస్తున్నది. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చాలని ప్రభుత్వం భావిస్తున్నది. వాటి నిర్మాణాలు జిల్లాల్లో జోరుగా పూర్తి కావస్తున్నాయి. పలుచోట్ల ఇప్పటికే మంత్రులు ప్రారంభిస్తున్నారు. జిల్లా మంత్రుల, ఎమ్మెల్యేలకు తోడు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి కూడా పలు జిల్లాల్లో పర్యటించి వాటిని ప్రారంభిస్తున్నారు. రైతు వేదికలను వేగంగా చేపట్టిన ప్రభుత్వం గత నెలరోజుల నుంచి వాటిని ప్రారంభించి అందుబాటులోకి తీసుకుని వస్తోంది. అయితే ఎలాంటి కార్యకలా పాలు చేపట్టకపోవడంతో వీటిని ఎలా సద్వినియోగం చేసుకుంటారన్న అనుమానాలు ఉన్నాయి. దీనికి సంబంధించి ప్రణాళిక అందాల్ఇస ఉంది.ఇందులో ఎలాంటి కార్యక్రమాలు చేపడుతారు.. అన్న అంశాలపై చర్చ సాగుతోంది. ఇవి కూడా రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన రైతు సమన్వయ సమితిల వలనే ఉత్సవ విగ్రహాలుగా మారుతాయనే విమర్శలు కూడా వచ్చాయి. వ్యవసాయంలో రోజురోజుకు పెరుగుతున్న సాంకేతిక విప్లవాన్ని రైతులకు ముందుకు తీసుకరావాలని, సరికొత్త వంగడాలు, శాస్త్రీయ పద్ధతిలో పంటల సాగు, పంట మార్పిడి విధానాలు, వివిధ ప్రాంతాల్లో పండిస్తున్న పంటలు, అధిక దిగుబడులు సాధించిన రైతుల విజయ గాథలు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖాధికారుల సలహాలు, సూచనలు, శిక్షణ తరగతులను రైతువేదికల కేంద్రంగా నిర్వహించి రైతులను బలోపేతం చేయాలని భావిస్తున్నట్లు మంత్రులు తమ పర్యటనల్లో వెల్లడిస్తున్నారు. ప్రతి రైతు వేదిక కేంద్రంగా వ్యవసాయ విస్తీర్ణా ధికారులు విధులు నిర్వహించనున్నారు. ఒక్కో క్లస్టర్ పరిధిలో 2 నుంచి 3 వేల మందికి పైగా రైతులు ఉండగా, వీరికి పంటలపై మరింత అవగాహన కల్పించను న్నారు. ప్రతి రైతు వేదికలో ఒక ప్రాజెక్టర్‌ను ఏర్పాటు చేయనున్నారు. దీని ద్వారా వివిధ రకాల పంటల సాగు, కొత్తగా మార్కెట్‌లోకి వస్తున్న నూతన వంగడాలు, పంటలకు వచ్చే తెగుళ్లు, నివారణ చర్యలు శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు, విజయగాథలు, వ్యవసాయానికి సంబంధిం చిన అన్ని విషయాలను వివరించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. పండించిన పంటను ఎక్కడ విక్రయించాలి, ఎంతకు విక్రయించాలి అనే అంశాలపై కూడా రైతులకు అవగాహన కల్పించను న్నారు. రోజుకు వంద నుంచి 200 మంది రైతులకు రైతువేదికలో సమావేశాలు నిర్వహించే విధంగా ప్రణా ళికలు రూపొందిస్తున్నారు. ఇవే విషయాలను జిల్లాకు వచ్చిన సందర్భంగా వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి రైతులకు వివరించడం గమనార్హం. వచ్చేనెల నుంచి రైతు వేదికల్లో కార్యకలాపాలు సాగే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నారు. మొత్తంగా అన్ని జిల్లాల్లో రైతువేదికలు పూర్తి కావచ్చాయి. దీనికి సంబంధించి సిఎం కెసిఆర్ మరోమారు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చే అవకాశం ఉంది.

వసంతపంచమికి బాసరలో ఏర్పాట్లు

అక్షరాభ్యాసాలకు తరలిరానున్న చిన్నారులు

బాసర,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ఈ నెల 16న వసంత పంచమిని పురస్కరించుకొని బాసర అమ్మవారి ఆలయంలో అఓక్షరాభ్యాసాలకు భక్తులు భారీగా తరలిరానున్నారు. ఏటా వసంతపంచమి రోజు చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించడం ఆనావాయితీ. ఈ ఏ యేడు కూడా భక్తుల రాక ఎక్కువగానే ఉంటుందని అధికారులు భభావిస్తున్నారు. ఏర్పాట్లపై ఆలయ ఈవో వినోద్‌రెడ్డి ఇప్పటికే అధికారులతో సమీక్షించారు.

ఉత్సవాల ఏర్పాట్లను భైంసా డీఎస్పీ నర్సింగ్‌రావు కూడా పరిశీలించారు. ముథోల్ సీఐ అజయ్‌బాబు, ఎస్ఐ ప్రేమ్‌దీప్‌తో కలిసి ఆలయంలోని క్యూలైన్, అక్షర శ్రీకార మండపాలను పరిశీలించారు. భద్రతా పరంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు డీఎస్పీ సూచించారు. ఏర్పాట్లపై ఆలయ ఈవో వినోద్‌రెడ్డితో కలిసి సమీక్ష జరిపారు. ఇదిలావుంటే బాసర సరస్వతీ ఆలయంలోని హుండీలను లెక్కించారు. నగదు రూ. 71,44, 822 రాగా, మిశ్రమ బంగారం 135.500 గ్రాములు, వెండి 3.150 కిలోలు, విదేశీ కరెన్సీ 17 డాలర్లు సమకూరినట్లు ఆలయ ఈవో వినోద్‌రెడ్డి తెలిపారు.

దుర్గమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి

జనగామ,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం కొడకండ్ల మండలం రేగుల గ్రామంలో జరుగుతున్న దుర్గమ్మ పర్వదిన ఉత్సవాలలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు. గ్రామంలోని దుర్గమ్మ గుడికి వెళ్ళి, కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ, గ్రామస్థులకు దుర్గమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. గ్రామం మొత్తం పండుగ చేసుకోవడం, చుట్టాలు పక్కాలతో సందడిగా ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దుర్గమ్మ ఆశీస్సులు ప్రజలందరి మీదా ఉండాలని కోరుకున్నానని తెలిపారు. రానున్న కాలంలో సిఎం కేసీఆర్ పరిపాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో జీవించాలని ఆకాంక్షించారు. మంత్రితోపాటు ఈ కార్యక్రమంలో కొడకండ్ల, గ్రామ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

మన ఆహారపు అలవాట్లను గుర్తు చేసిన కరోనా

పప్పు ధాన్యాల సాగును పెంచండి
రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి
పప్పుధాన్యాల దినోత్సవంలో మంత్రి నిరంజన్ రెడ్డి

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ప్రాచీన ఆహార అలవాట్లే మన ఆరోగ్యానికి అనుకూలమని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి అన్నారు. చిరుధాన్యాలు, పప్పుదినుసులే ఆరోగ్యానికి శ్రేయస్కరం అన్నారు. ప్రజల శ్రమకు తగిన ఆహారం భుజించడమే ఆరోగ్యానికి అనుకూలం అని తెలిపారు. రైతాంగం పప్పు దినుసులు, చిరుధాన్యాలు పండించాలని కోరారు. నగరంలోని నాపంల్లి ఫ్యాప్సీ భవన్‌లో ప్రపంచ పప్పుధాన్యాల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పప్పుధాన్యాల ఉత్పత్తి, వినియోగం, వ్యాపార అవకాశాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్‌రెడ్డి మాట్లాడుతూ.. సాగులో రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలని సూచించారు. కరోనా వైరస్ మూలంగా మనందరికి గ్రామీణ జీవనం, ఆహారపు అలవాట్లు గుర్తుకు వచ్చాయన్నారు. పిల్లల భవిష్యత్ కోసమైన మన మూలాలను విస్మరించకుండా ముందుకుసాగాలన్నారు. గ్రామాలు విధ్వంసమైతే ప్రపంచంలో ఏమీ మిగలదన్నారు. ప్రజలకు అవసరం లేని వ్యవసాయ ఉత్పత్తులను మనం సాగు చేయడం మానుకోవాలన్నారు. ప్రపంచ మార్కెటింగ్ డిమాండ్, అవసరాలకు అనుగుణంగా ముందుకు సాగాలన్నారు. వరి వంటి ఉత్పత్తులు తగ్గించాలన్నారు. కంది సాగును ఈ ఏడాది తెలంగాణలో ప్రోత్సహించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 10.80 లక్షల ఎకరాలలో రైతులు కంది సాగు చేశారన్నారు. మద్దతు ధర క్వింటాలుకు రూ.6 వేలు. కానీ మద్దతుధరను మించి రూ.7 వేల పైచిలుకు ధర మార్కెట్‌లో పలుకుతుందన్నారు. పప్పుదినుసుల స్వీకరణ లోపం మూలంగా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నట్లు తెలిపారు. పౌరుల జీవన విధానానికి అనుగుణంగా పప్పుధాన్యాల సాగును ప్రోత్సహించాలన్నారు. స్థానిక అవసరాల నిమిత్తం పౌరులను దృష్టిలో పెట్టుకుని పప్పుధాన్యాల సాగుకు సహకారం అందించాలన్నారు. యూఎన్ఓ సూచనలకు అనుగుణంగా మనం ముందుకు సాగాలన్నారు. సీఎం కేసీఆర్ దానిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతున్నారు.. ఆ దిశగా ప్రోత్సాహం అందిస్తున్నట్లు వెల్లడించారు.

జగన్‌తో రాజకీయ విభేదాలే కారణమా ?

షర్మిల తెలంగాణను వేదికగా చేసుకోవడంలో ఆంతర్యం
తెలంగాణను వ్యతిరేకించిన వైఎస్‌ను ఆదరిస్తారా?
షర్మిల వెనక కెసిఆర్ ఉన్నారనడానికి అర్థం ఉందా

హైదరాబాద్,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): ఎపిలో వైకాపా అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తోంది. వైకాపా కోసం కుటుంబ సభ్యులంతా పోరాడారు. అక్కడ జరిగిన ప్రచారంలో జయమ్మ, షర్మిల, భారతి కూడా పాల్గొన్నారు. ఎవరికి వారు జగన్ ను అధికారంలోకి తీసుకుని రావడంలో తమవంతు పాత్ర పోషించారు. అయితే ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత సిఎంగా జగన్ తన కుటుంబ సభ్యులను అధికార పరిధికి దూరం పెట్టారు. ఈ విషయంలో ఆయన గత సిఎం చంద్రబాబు, తెలంగాణ సిఎం కెసిఆర్‌లకు భిన్నంగా వ్యవహరించారు. ఈ విషయంలో ఆయన తన తండ్రి వైఎస్‌ను ఆదర్శంగా తీసుకున్నారనే చెప్పాలి. నిజానికి జగన్ తలచుకుంటే షర్మిలకు, భారతిలకు పదవులు ఇవ్వడం పెద్ద లెక్క కాదు. కానీ అలా చేయలేదు. కెసిఆర్ తన కుటుంబ సభ్యులకు, బంధువులు అందరికీ పదవుల కట్టబెట్టి కుటుంబ పాలనకు తెరతీసారు. చంద్రబాబు కూడా లోకేశ్‌ను తీసుకుని వచ్చారు. జగన్ అలా చేయకుండా షర్మిలను దూరం పెట్టబడం వల్ల ఆమె తెలంగాణ నుంచి నరుక్కుని రావాలని చూస్తున్నారా అన్న అనుమానాలు కూడా కొందరు వ్యక్తం చేస్తున్నారు. పదవులే కావాలంటే ఇవ్వడం జగన్‌కు పెద్ద సమస్య కాదని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. అంటే షర్మిల నాయకత్వం కోరుకుంటున్నదని దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు. తెలంగాణలో 2014 ఎన్నికల్లో తమకు ఆరుశాతం ఓట్లు మాత్రమే వచ్చాయని, వైఎస్ఆర్ పట్ల అభిమానం వున్నా విభజన తర్వాత అక్కడ పెద్ద ప్రభావం వుండే అవకాశం లేదని సజ్జల తన మీడియా సమావేశంలో వివరించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల మధ్య వివాదం వుంటే పాలించే రాష్ట్రానికి పూర్తి న్యాయం చేయడానికి కూడా ఇది ఇబ్బంది కలిగిస్తుందని జగన్ భావనగా సజ్జల చెప్పారు. అంటే తెలంగాణలో వేలుపెట్టకూడదని జగన్ నిర్ణయించుకున్నారని ఖచ్చితంగానే చెప్పారు. అయితే సడన్‌గా షర్మిల రాక వెనక ఆంతర్యం..అర్థం ఏమిటో మనం గమనించవచ్చు. ఆమె తనకు సత్తా ఉందని చాటాలని అనుకుంటుందా లేక తెలంగాణలో వేళ్లూనుకోవడం ద్వారా రాజకీయ జర్నీ ప్రారంభించాలను కుంటుందా అన్నది తెలియాలి. ఇక లోటస్ పాండ్ వద్ద జరిగిన ఆత్మీయ సమ్మేళనం విషయానికి వస్తే సంపన్నులు ఇలాంటి సమ్మేళనాలు పెట్టినప్పుడు చెప్పుకోదగ్గ జనసమీకరణ చేయడం పెద్ద సమస్య కాదు. అయితే చెప్పుకోదగిన నేతలు మాజీ ప్రజాప్రతినిధుల వంటివారు రాలేదనే చెప్పాలి. నల్గొండ జిల్లాకు సంబంధించిన వారితో జరిపిన తొలి సమావేశమని ఇతర చోట్ల నుంచి కూడా ఈ విధంగానే సమావేశమై క్షేత్రస్థాయి వాస్తవాలు తెలుసుకుంటానని చెప్పారు. అంటే ఒక్క సమవేశంతో ఎవరూ పెద్దగా హాజరు కాలేదు. సాధారణంగా తొలి సమావేశం అదుర్స్ అనేలా చేస్తారు. కేవలం మీడియా హైప్ కోసం తప్ప ఇక్కడ ఎలాంటి ఆర్భాటాలు కానరాలేదు. హైదరాబాదులో కన్నా జిల్లాలకు వెళ్లినపుడు హడావుడి చేయాలనుకుంటున్నట్లు కనిపించింది. ఇలా జరిగిన తరవాత కూడా ప్రజల్లో స్పందనను బట్టి నిర్ణయం తీసుకోవచ్చు. ఇకపోతే తెలంగాణలో కెసిఆర్ మీద ఎంత ద్వేషం, కోపం ఉన్నా షర్మిలను ఆదరిస్తారా అన్నది కూడా ముఖ్యమే. ఈలోగా కుటుంబంలో గాని ఇతరత్రా గాని సర్దుబాట్లు జరిగితే పార్టీ ప్రకటను షర్మిల వాయిదా వేసుకునే అవకా శం లేకపోలేదు. టిఆర్ఎస్‌పై అసంతృప్తి బలంగానే వున్నా షర్మిలను ఆదరించేంతగా మాత్రం ఉండకపోవచ్చు. మరోవైపు కాంగ్రెస్‌ను పునరుత్తేజపర్చడానికి తీవ్ర ప్రయత్నాలు జరుగుతున్నాయి. దుబ్బాక, జిహెచ్ఎంసి ఎన్నికలతో బిజెపి తెలంగాణ రాజకీయాలు తీవ్రం చేసింది. మజ్లిస్ దేశం లో ఇతర చోట్ల కూడా పోటీలు పెడుతున్నది. వామ పక్షాలు అడ్రస్ లేకుండా పోయాయి. మరో వైపు టిడిపి,టిజెఎస్ వంటి పార్టీలు తంటాలు పడుతున్నాయి. త్వరలో నాగార్జున సాగర్ ఉప ఎన్నిక, కొన్ని కార్పొరేషన్లు, ఎం ఎల్‌సి ఎన్నికలు రాబోతున్నాయి. వీటి ఫలి తాలపై తదుపరి పరిణామాలు ఆధారపడి వుంటా యి. ఇలాంటి సమయంలో షర్మిల వైఎస్ ఆర్‌టిపి పెడితే నాటకీయమైన మార్పు వచ్చే అవకాశం వుంటుందా అన్నదే అనుమానం. ఇకపోతే కెసిఆర్ నుంచి బిజెపి వరకూ రకరకాల శక్తులు తెరవెనక వున్నాయని వ్యూహాలు నడుస్తున్నాయి. వైఎస్‌కు అతి సన్నిహితుడైన కెవిపి రామచంద్రరావు పేరు కూడా బిజెపి నేతలు ప్రస్తావించారు. ముఖ్య మంత్రి జగన్ విషయంలోనే అనా సక్తంగా వున్న కెవిపి కాంగ్రెస్‌లో వుంటూ ఈ కొత్త పార్టీని ప్రోత్సహిస్తారా అన్న అను మానాలు కూడా ఉన్నాయి. ఇకపోతే షర్మిల పార్టీ ఏర్పా టుపై టిఆర్ఎస్ పెద్దగా స్పందిం చక పోవ డం, మాట్లాడేవారిని కూడా అప డం సందేహాలకు తావిస్తోంది. కెసిఆర్ ఇప్పుడు మరో పార్టీని ఏర్పాటు చేయిస్తారని 2అనుకోవడానికి లేదు. ఉన్న పార్టీలనే పెద్ద పాములాగా మింగేస్తున్న ఆయన షర్మిల వెనక ఉంటారన్న విమర్శల్లో అర్థం లేదు. పార్టీలు నడపడం సులభం కాదని ఇటీవలే వ్యాఖ్యానించిన కెసిఆర్ ఇతర పార్టీలను ప్రోత్సహించే ఎత్తుగడలు వేస్తారని అనుకోరాదు. కులమత ప్రాంతీయ కోణాలు బాగా పెరిగిపోయిన ఈ దశలో రాయలసీమ నుంచి రాజశేఖరరెడ్డి కుమార్తె వచ్చి తెలంగాణ కోసమే పనిచేస్తాననీ చెప్పడం భ్రమ తప్ప మరోటి కాదు. బహుశా అన్నతో పొసగక ఆమె తనకున్న అవకాశాలను తెలంగాణలో ప్రయోగించా లనుకుంటుందా అన్నదే కనిపిస్తోంది.

వైఎస్ అభిమానులకు తెలంగాణలో అండ అవసరమే: ధర్మాన

శ్రీకాకుళం,ఫిబ్రవరి10(ఆర్ఎన్ఎ): వైఎస్ షర్మిల పార్టీపై మంత్రి కృష్ణదాస్ స్పందించారు. తెలంగాణలో షర్మిల పార్టీ పూర్తిగా ఆమె వ్యక్తిగతం అని మంత్రి తెలిపారు. తెలంగాణలో సమర్థ నాయకత్వం అవసరం అని చెప్పారు. వైఎస్ అభిమానులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. షర్మిల రాజకీయ ప్రవేశాన్ని తప్పుపట్టడం లేదని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కాపాడేందుకు సీఎం ప్రయత్నిస్తున్నారని, ఇప్పటికే సీఎం జగన్ ప్రధాని మోదీకి లేఖ రాశారని మంత్రి కృష్ణదాస్ స్పష్టం చేశారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com

నాటి సభలు, సమావేశాలు... జనవరి 17 నుండి జనవరి 22వరకు

జనవరి 19

జ్ఞాపకాలు

జనవరి 19, 2015న త్యాగరాయ గానసభలో విశ్వసాహితీ ఆధ్వర్యంలో సంక్రాంతి విశిష్ట-సదస్సు సంక్రాంతి పురస్కారాలు సభలో శ్రీమతి ఆకెళ్ళ వెంకట సుబ్బలక్ష్మికి బాల సాహితీ రసజ్ఞ-బెంగళూరు అవార్డు, డా॥ జి. నీతకు, జయసూర్య జి.ఆంజనేయులకు జి.పద్మావతికు పురస్కారాలు అందజేస్తున్న సహకార సారథి ఎడిటర్ మి.వి.బ్రహ్మం, నేటినిజం దినపత్రిక సంపాదకులు జైస దేవదాసు, డా॥పోతుకూచి సాంబశివరావు.

జనవరి19, 2018న కళా వేంకట దీక్షితులు కళా వేదికలో 'పిల్ల జమిందార్' చిత్ర ప్రదర్శనలోడా॥ పద్దెపల్లి కృష్ణను సత్కరిస్తున్న డా॥ పాలకుర్తి మధుసూదనరావు, జైస దేవదాసు, డా॥ ఏనుగు నరసింహారెడ్డి. కళా జనార్దనమూర్తి, కృష్ణ.

జనవరి 19

జ్ఞాపకాలు

జనవరి19,2016న కళా లలిత వేదికలో డా॥ పులివర్తి కృష